
ఉప వేదాంగాలు

# విశ్వమీమాంస



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org | Mobile App: Free Gurukul | email: support@freegurukul.org

Facebook: www.facebook.com/freegurukul | Help Line / WhatsApp: 904 202 0123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

*Published by :*

**G. L. KANTAM,**

*Yellamanchili,* ( VISAKHA DISTRICT ).

★

*With the kind permission of the copy-right*

**SRI D. S. VISHWAMITRA,** B. A, LLB.,

SIRSI (*North Kanara Dt*)

★

ప్రతులు కావలసినవారు దిగువ అడ్రసుకు వ్రాయవలెను :-

1. గుంటూరు లక్ష్మీకాంతము, ఎలమంచిలి (విశాఖ జిల్లా)

2. G. K. MURTY,

*20 Prithivi Avenue, Teynampeta, Madras-18*

# మ న వి మా ట

'విశ్వమీమాంస' యను నీ గ్రంథరాజము జిజ్ఞాసువులకు విజ్ఞాన కోశ మనదగును. దీనిని రచించిన శ్రీ గణపతిముని చిన్ననాటనే శాస్త్రము లను మథించి, భిన్నభాష్యములచే దుర్గతి జెందియున్న శాస్త్రభావములను బున రుద్ధరింప సమకట్టి, వానికి మూలమైన వేదమును భాష్యసహితముగా పరిశో ధించెను. కాని, గూఢార్థదాయకములగు వేదములు తపస్సువలనగాని భేదింప నలవి కానివగుటచే లోకహితకార్యదృష్టితో తపస్సునే శరణము బొందెను. ఇంతలో హృదయమును భేదించు తపస్సాధనోపాయము వారికి భగవాన్ శ్రీ రమణమహర్షి యుపదేశమువలన ప్రాప్తించుటయు, రేణుకయను దేవతాను గ్రహము వలన వేదహృదయ పరిశోధనకు దివ్యప్రేరణలభించుటయుసంభవించి, యేతత్కృషి యందు జీవితాంతమువఱకు మగ్నులై, వేదశాస్త్రములందు పేర్కొనబడిన వేదాంతరహస్యములను, దేవతాతత్త్వములను బునరుద్ధరించు గ్రంథములను రచించిరి. అట్టి తెగకు జెందిన గ్రంథమిదియై,దీనియందు బోధిం పబడిన పెక్కు విషయములచే వేదాంతశాస్త్ర ముద్ధరింపబడినదయ్యెను.

ఈ గ్రంథమున కొకప్పుడు నా కోర్కెపై శ్రీ గణపతిమునులే స్వయ ముగా తాత్పర్యములను వ్రాయ నంగీకరించిరి. కాని వానిని వ్రాయుచున్న సమయమందే వారు నిర్యాణము జెందిరి, వ్రాయబడిన తాత్పర్యములైనను పిదప లభ్యముకాలేదు. పతత్కార్యము కష్టతరమైనదైనను, గ్రంథమందున్న ప్రీతికొలఁది వేనే తాత్పర్యములను పండితసహాయమునుబొంది రచింప సాహ సించితిని. నేనీ తాత్పర్యములందక్కడక్కడ శబ్దార్థములను వదలి భావార్థ ముల నిచ్చియుంటిని. పండితులందులకు మన్నించి, తదితరదోషములేమైన దోచినను క్షమింతురుగాక. చివరనీయబడిన అనుబంధములు గణపతిమునిచే రచింపబడిన కొన్ని వ్యాఖ్యాన గ్రంథములనుండి యేర్చి, వాని క్రియబడిన స్వేచ్ఛానువాదములైనందున నందలి దోషములు నావే యగును, గుణములు శ్రీ గణపతిమునివియగును.

నాకీగ్రంథము నిప్పుడచ్చొత్తించుటకు ధనసామర్థ్య[illegible] నేనొక ప్రేరణనుబొంది సాహసించితిని. ఆప్రేరణ మెట్లనిన, శివబహుళాష్టమినాటికి యఱువది సంవత్సరములు వయస్సున నిండి[illegible] నాకాయురారోగ్యములనిచ్చి నాకీ పవిత్రగ్రంథములను బ్రచురించు భాగ్యము ననుగ్రహించిన శ్రీ రమణగణపతుల నీ యాఱవపుష్పముచే నా పూర్తిదివసము నారాధించవలెనని తోచెను. ఆకోర్కెను దీ[illegible]టకు వారికృప స్రవించెను గాబోలు నాకన్నియు నమరినవి. కనుక నా దివ్యాంఘ్రుల నిది నాహృదయపుష్పముతో గూడి స్పృశించునుగాక.

దీనియందు ముద్రారాక్షసములను దూరమునుగావించి, సకాలమున కచ్చు పూర్తిచేసి యిచ్చిన శ్రీకృష్ణా ప్రింటింగుప్రెస్, కాకినాడవారికి నా ధన్యవాదములు.

దీనికి, దీనికి పూర్వము కాకినాడలో నేనచ్చొత్తించిన గ్రంథములకుగూడ తాత్పర్యములను సమకూర్చుటయందు తోడ్పడిన యలమంచిలి వాస్తవ్యులగు అన్నప్పశాస్త్రిగారికిని, వానిని ముద్రణసమయమందు [illegible]యపడిన కాకినాడ వాస్తవ్యులగు శ్రీ తులసి లక్ష్మీనారాయణశాస్త్రిగారికిని, శ్రీ సామవేదం శ్రీరామమూర్తిగారికిని నాకృతజ్ఞతాపూర్వకములగు నమస్కారములు.

ఈ కార్యమందు నిమగ్నుడనైయున్న సమయమందు నాకు కాకినాడలో నా మరదలైన సౌ॥ పార్వతి, యామె భర్తయైన చి. తాడేపల్లి సుబ్బారావు సేవలొనర్చిరి. కాకినాడలో ముద్రణమునకు నన్ను ప్రేరేపించినవారు నా జ్యేష్ఠ సోదరుని కుమారుడగు చి॥ బిడ్డు వెంకటసుబ్బారావు, అతని భార్యయగు విశాలాక్షి. వీరందరికి శ్రీ రమణగణపతు లాయురారోగ్యైశ్వర్యములనిచ్చి యనుగ్రహింతురుగాక.

యలమంచిలి<br>
వికారి సం॥<br>
పుష్యబహుళాష్టమి.<br>
21–1–1960

గుంటూరు లక్ష్మీకాంతము

# విషయసూచిక


| | పుట |
|---|---|
| **పరిచ్ఛేదము 1.** | |
| 1. పరధికరణము | 3 |
| 2. మాయ ,, | 13 |
| **పరిచ్ఛేదము 2.** | |
| 3. ద్వివిధాకాశాధికరణము | 17 |
| 4. మాతరిశ్వ ,, | 23 |
| 5. తేజోఽబన్న ,, | 31 |
| 6. బ్రహ్మాండ ,, | 37 |
| 7. సప్తలోక ,, | 39 |
| **పరిచ్ఛేదము 3.** | |
| 8. మధ్యమాధికరణము | 43 |
| 9. హిరణ్యగర్భ ,, | ,, |
| 10. సప్తాశ్వ ,, | 47 |
| 11. మిత్రావరుణ ,, | 49 |
| 12. అర్యమ ,, | 51 |
| 13. నాసత్య ,, | 53 |
| 14. కాల ,, | 55 |
| 15. వైశ్వానర ,, | 59 |
| 16. హిరణ్మయరూప ,, | 61 |
| 17. దేవతాత్రయ ,, | 67 |
| **పరిచ్ఛేదము 4.** | |
| 18. ఇతరదేవతాధికరణము | 71 |
| 19. మతాంతరేణమూర్తిత్రయ | ,, |
| 20. ఉభయలింగ ,, | 73 |
| 21. మతాంతరగౌణత్వాధికరణము | 75 |
| 22. తృతీయమతేమూర్తిత్రయి | ,, |
| 23. చతుర్వ్యూహ ,, | 79 |
| **పరిచ్ఛేదము 5.** | |
| 24. శ్రేష్ఠాధికరణము | 79 |
| 25. మనః ,, | 83 |
| 26. వాక్ ,, | 93 |
| 27. ప్రాణసంఖ్య ,, | 97 |
| 28. ప్రమాణ ,, | 101 |
| 29. పంచాహుతి ,, | 103 |
| **పరిచ్ఛేదము 6.** | |
| 30. ధర్మవృత్త్యధికరణము | 109 |
| 31. భక్తియోగ ,, | 111 |
| 32. అవతార ,, | 113 |
| 33. మంత్రయోగ ,, | 117 |
| 34. కర్మయోగ ,, | 119 |
| 35. జ్ఞానయోగ ,, | 123 |
| **పరిచ్ఛేదము 7.** | |
| 36. ఉద్గీథవిద్యాధికరణము | 127 |
| 37. సంవర్గ ,, | 135 |
| 38. జ్యోతిః ,, | 141 |
| 39. ధూమ ,, | 143 |
| 40. శాండిల్య ,, | 145 |
| 41. భృగు ,, | 147 |
| 42. ఉపకోసల ,, | 149 |

| | | పుట |
|---|---|---|
| 43. మధు విద్యాధికరణము | ,, | 151 |
| 44. దహర | ,, | 155 |
| 45. వైశ్వానరవిద్య | ,, | ,, |
| 46. ద్యుభ్వాద్యధికరణము | ,, | 159 |

## పరిచ్ఛేదము 8.

| | | |
|---|---|---|
| 47. దేవయానాధికరణము | | 161 |
| 48. పితృయాణ | ,, | 165 |
| 49. తృతీయస్థాన | ,, | 169 |
| 50. సంవద | ,, | 175 |

## అనుబంధములు

| | | |
|---|---|---|
| I | శబ్దప్రమాణ విచారము | 130 |
| II | సిద్ధాంతసార సూత్రము | 187 |
| III | దర్శనమాల | 189 |
| IV | గురుమంత్ర భాష్యము | 190 |

# శ్రీ గురు స్తుతిః

1. యో బభాషాఽక్షణస్నేవ మునిభ్యో బ్రహ్మ నిర్ద్వయమ్ ।
దక్షిణామూర్తయే తస్మై ప్రజ్ఞాన గురవే నమః ॥

2. స్థాపితం బ్రహ్మనిష్ఠేన యేనాద్వైతమతం భువి ।
తస్మై శంకర సంజ్ఞాయ విజ్ఞాన గురవే నమః ॥

3. అంశావతారః స్కన్దస్య విశ్వాచార్యో విదాం వరః ।
ప్రణమ్యతే మహాభాగో రమణో భగవానృషిః ॥

4. దక్షిణామూర్తి సారంభాం శంకరాచార్య మధ్యమామ్ ।
రమణాచార్య పర్యన్తాం వన్దే గురు పరంపరామ్ ॥

5. తిమిరాణి న కేవలం వచోభిః ।
కరుణాపాంగ విలోకితైశ్చ నృణామ్ ।
హృదయే ప్రసరన్తి మర్దయన్తమ్ ।
భగవన్తం రమణం గురుం నమామి ॥

# ప్రథమః పరిచ్ఛేదః

## 1. సదధికరణమ్

శ్లో॥ రమణస్య గురోః ప్రాప్య కటాక్షం జ్యోతిరద్భుతమ్ ।
కుర్మో విశ్వస్యమీమాంసాం యథాబుద్ధం యథాశ్రుతమ్ ॥ 1

శ్లో॥ పదార్థా న్కపిలః ప్రాహ వింశతిం చతురుత్తరామ్ ।
షడేవ కణభుజ్ఞానీ చతురో భగవాన్ శివః ॥ 2

శ్లో॥ విశ్వమేతత్పరేణైక మితి శ్రుత్యాత్ర [illegible]
విశ్వస్మిన్నితరే భావాః సతఏవ విభూతయః ॥ 3

శ్లో॥ కారణం పరమాత్మానం కార్యం విశ్వం ప్రకీర్తితమ్ ।
తతో విశ్వస్యచాద్వైతం మృత్తికా ఘటయో రివ ॥ 4

# ప్రథమ పరిచ్ఛేదము.

## 1. సదధికరణము

1. గురువైన శ్రీరమణుని యద్భుత కటాక్షజ్యోతి ప్రాప్తించుటవలన మాకెంతవఱకు (తపస్సునందు తత్త్వవిషయములు) అవగతమయ్యెనో, మేమెంతవఱకు (బాల్యాదపి తండ్రివలన, నాచార్యులవలన, సభలందు పండితులవలన) వినియుంటిమో, ఆ యావద్విజ్ఞానముచేతమ విశ్వముయొక్క యీ మీమాంసను మేము చేయుచున్నాము.

2. పదార్థతత్త్వము లిఱువది నాల్గని (యిఱువది యైదని పాఠాంతరము) కపిలుడు చెప్పెను; ఆఱని మౌనియైన కణభుక్కు (కణాదుడు) చెప్పెను; నాలుగని భగవాన్ఫణి (పతంజలి) చెప్పెను.

3. అట్లు వివిధములుగా దోచు విశ్వపదార్థమంతయు నొక్కటియై యున్న సద్వస్తువే యని యుపనిషత్తులు చెప్పెను. కనుక విశ్వమును గుఱించి చెప్పబడిన యితర తత్త్వములన్నియు సత్పదార్థముయొక్క విభూతులనదగును. (అనగా సద్రూపముయొక్క మహిమావిశేషములు. 'సన్' అను ధాతువు కేవలము 'ఉండుట'ను దెలియజేయును. ఇట్లున్నది, అట్లున్నది యనునవి 'యుండుట' యను ధాతువుయొక్క విశేషములు గనుక విశ్వమునుగుఱించి యున్నట్లు చెప్పబడిన తత్త్వవిశేషము లన్నింటియందును ధాతువై యున్నది సత్తత్త్వము. అట్టి సద్ధర్మముయొక్క మహిమావిశేషమైన విశ్వము క్రియావిశేషమగునని తాత్పర్యము)

4. ఆ క్రియావిభూతులకు ద్రవ్యోపాదానకారణభూతము సద్వస్తువే యనియు. దానియొక్క కార్యరూపమీ విశ్వమనియు, మృత్తికా

ద్రవ్యం కేవల మితస్య పరిత్యజ్య గుణాన్ధియా ।
ఏక స్మైవ తదాద్రవ్యే కిం విభాతి వినాదివమ్ ॥ 5

ఘటసామ్యమువలె రూపగుణభేదము తక్క వస్తుతత్త్వమునందు సత్తుతో విశ్వమెట్టి భేదము జెందలేదనియు పండితులు విశేషముగా కీర్తించిరి. (కుమ్మరివాని క్రియనుబొంది మృత్తిక ఘటరూపముగా వ్యాపించును. పిదప నగ్నియొక్క యుష్ణగుణమందు తప్తమై గుణ విపాకమును జెందుటచే దశాభేదమును బొందుచున్నది. ఈ రెండు కారణములవలన కల్పితమైన రూపగుణాదికములచే మృత్తిక వేఱువస్తువుగా మార్పుజెందిన భ్రాంతి కలుగుచున్నను, యదార్థమునకు వస్తుతత్త్వము భేదము జెందలేదని యీ సామెత నిరూపించును. అట్లే గుణరూపాదికముచే వ్యాపించిన విశ్వము తనకుపాదాన కారణమైన సద్వస్తువుతో వస్తుతత్త్వమందు భేదము జెందుటలేదనియు, విశ్వవస్తువునకు రెండవశ్లోకములో చెప్పబడిన తత్త్వభేదములన్నియు గుణరూపములను గల్పించు విభూతుల కన్వయించుననియు గ్రహించుకొనవలెను.

విశ్వమందు వస్తురూపములన్నియు సముద్రమందలలవలె వృత్తిగుణాత్మకములు. వికృతిరూపములైన తరంగములకు ప్రకృతివస్తుభూతమైయుండు సముద్రమువలె సద్వస్తువు వ్యాపకత్వదశనుబొంది యాకాశమయ్యెను. స్వరూపమనబడు సద్వస్తువునకు, రూపాత్మకమైన విశ్వమునకు నడుమనున్న యీ ఆకాశమరూపవస్తువై యున్నదని గ్రహించవలెను. అనగా, దానియందు గుణమున్నను అల్పములైన స్పందవృత్తులందువలెగాక, అంతటను నవ్యక్తమైన నొకే శబ్దముగా వ్యాపించి స్వరూపాత్మకమై యుండునని తెలియగవలెను. దాని విశేషమునుగుఱించి తరువాత శ్లోకము చూడుడు.)

5. గుణములను పరిత్యజించి, కేవల ద్రవ్యమునే బుద్ధిచే చూడుము. అప్పుడీ సమస్త వికారభూత ద్రవ్యమందాకాశముగాక వేఱేమి ప్రకాశించును? (ఆజ్ + కాశతే = అంతటను ప్రకాశించునది యని యాకాశమున కర్థము. మనము వికృతిగుణములను పరిశీలించు

శ్లో॥ శ్రుతిశ్చాహ సమస్తంచా వ్యోత ప్రోతం జగద్దివి ।
దివ స్తస్యాః సదద్వైతం ఉత్తరత్ర నిరూప్యతే ॥ 6

శ్లో॥ విజ్ఞానే భాతి యే భాన్తి భావాః శబ్దాదయో గుణాః ।
న కించి దనుభూయన్తే విజ్ఞానోప రమేతు తే ॥ 7

శ్లో॥ ఏవం స్వతః ప్రకాశత్వం గుణానాం నైవదృశ్యతే ।
సిద్ధిశ్చ పరతో వస్యా స్త్వసంబద్ధం కంచిద స్త్యతః ॥ 8

శ్లో॥ దృశ్యతే విషయాకారా ప్రత్యక్షే స్మరణేచ ధీః ।
ప్రజ్ఞా విషయతాదాత్మ్య మేవం సాక్షాత్ప్రదృశ్యతే ॥ 9

శ్లో॥ నాతే త్వసమష్టి విజ్ఞాన విభూతిర్గుణ సంచయః ।
విషయ వ్యష్టి విజ్ఞాన తాదాత్మ్యం నోపపద్యతే ॥ 10

నప్పుడు గుణానుభవము కలుగును. ఆ యనుభవము గుణములను పరిత్యజించినప్పుడు వాని మూలమందవ్యక్త గుణాత్మకమైన ఆకాశమందు నిలచును. 'ఆకాశశరీరం బ్రహ్మ' అను ప్రమాణమునుబట్టి యాకాశము బొందిన యనుభవము బ్రహ్మానుభవమగును.)

6. ఆకాశమందే యీ సమస్త జగత్తు పడుగుపేకవలె వ్యాపించి యున్నట్లు శ్రుతులును జెప్పుచున్నవి. అట్టి యాకాశమునకు సత్తుతో నద్వైతము ముందు నిరూపింపబడును.

7. విజ్ఞానము ప్రకాశించినప్పు డేయే శబ్దాదిగుణభావములు ప్రకాశించుచున్నవో ఆ శబ్దాదిగుణభావములు విజ్ఞానము (బుద్ధి వృత్తి) ఉపరమించినప్పుడు లేశమాత్రమైన ననుభవింపబడుటలేదు.

8. ఈవిధముగా గుణాదులకు స్వయంప్రకాశత్వము లేదని గోచరించుచున్నది. (కనుక) వీనికంతరమున నింకొక సంబంధము (అనగా-విజ్ఞానతేజస్సంబంధము) కొంచెమైనను లేనియెడల ఫలసిద్ధియు నుండజాలదు. (అనగా విజ్ఞానమున కవి యధీనములని భావము. మీమాంసక మతస్థులు తరచుగా వచించు 'బుద్ధిః కర్మానుసారిణీ' యను సూత్రమప్రమాణమనియు, సత్యవిరుద్ధమనియు దీనినిబట్టి తేటపడును.)

9. దృశ్యములను ప్రత్యక్షముగా జూచుటయందుగాని వానిని స్మరించుటయందుగాని బుద్ధి విషయాకారమగుచున్నది. బుద్ధి యీవిధముగా విషయతాదాత్మ్యమొందుట సాక్షాత్తుగా గోచరమగుచున్నది.

10. గుణ సంచయమంతయు సమష్టి విజ్ఞానముయొక్క (తాదాత్మ్య) విభూతి కానియెడల వ్యష్టివిజ్ఞానమునకు విషయతాదాత్మ్య మసంభవము. (అనగా విజ్ఞానమునకు తాదాత్మ్యము

శ్లో॥ యథాస్మదాది విజ్ఞానే ధ్యేయం బుద్ధిరితి ద్వయమ్ ।
పూర్ణే సమష్టి విజ్ఞానే వికృతిః ప్రకృతి స్తథా ॥ 11

శ్లో॥ పరిణామో యథా స్వప్నః సూక్ష్మస్య స్థూలరూపతః ।
జాగ్రత్ప్రపంచ స్త్వస్మాకం తథేశ్వర మహాచితః ॥ 12

శ్లో॥ వికృతిః సర్వభూతాని ప్రకృతిర్దేవతా పరా ।
[illegible] పాద స్త్రయో రాద్యా త్రిపాదీ ప్రకృతిర్భవేత్ ॥ 13

శ్లో॥ కబళీకృత్య సంకల్పా నేకాపిస్యా ద్యథా మతిః ।
కాలాది కబళీకృత్య దేవతాపి తథా పరా ॥ 14

రెండు విభూతి సమష్టియందుండబట్టి వ్యష్టియందు సంభవమగుచున్నదని భావము)

11. మనయొక్క విజ్ఞానమందు ధ్యేయము - ధీ (తెలియబడు విషయము, తెలివి) అను ద్వయమున్నట్లే పూర్ణమైన సమష్టివిజ్ఞానమందును నిట్టి ద్వయముండి వికృతి-ప్రకృతి యనబడుచున్నది.

12. సూక్ష్మమైన విజ్ఞానమెట్లు స్థూలరూపమై(అనగామనసై) మన స్వప్నమందు పరిణమించుచున్నదో (స్వప్నమందు పరిణమించు మనోస్మృతు లదివఱకు విజ్ఞానకోశమందు బీజరూపమున నున్నవి కావచ్చును లేదా యెప్పటికప్పుడు కల్పింపబడినవి కావచ్చును. కనుక కల్పితమైన విషయస్మృతులను అభిమానముచే ధరించుటేగాక కల్పించు సామర్థ్యము కూడ విజ్ఞానమున కున్నదని ఋజువగును), అట్లే యీశ్వర మహాచిత్తు పరిణమించి జాగ్రత్ప్రపంచ మగుచున్నది. (స్వప్నావస్థయందు పరిణామమెవరి స్మృతులు వారికే అగపడునట్లుండును. ప్రపంచమట్లుగాక యందరికి నగపడునట్టి యవస్థారూపముగా పరిణమించె ననుటకు జాగ్రత్ప్రపంచ మనబడెను. మనకు జాగ్రతయగునది యీశ్వరునకు స్వప్నతుల్యమనుటకు గాదు.)

13. పరిణమించిన భూతములన్నియు వికృతులే యగుచు వర దేవత ప్రకృతి యగుచున్నది. ఈ రెండింటిలో మొదటిది (అనగా వికారాంశ) సత్తులో నొక పాదమై (భాగమై) రెండవది మూడు పాదములుగా నున్నది.

14 ఒకేబుద్ధి వస్తువు తన యంశవలన వృత్తిరూపములుగా పరిణమించు సంకల్పములను తిరుగ కబళించుటకు వ్యష్టి యందెట్లు మిగిలియుండునో, అట్లే సమష్టియందు తన యంశవలన పరిణమించు సర్వ

శ్లో॥ భూతానామాత్మనః సర్గే సంహృతౌచ తథాత్మని ।
ప్రభవేద్దేవతా శ్రేష్ఠా సంకల్పానాం యథామతిః ॥ 15

శ్లో॥ సదాశ్రయం గుణఘనం భూతం నానావిధం విదుః ।
సత ఏవ వికారాంశం సలిలస్యేవ బుద్బుదమ్ ॥ 16

శ్లో॥ వ్యాపారో న పృథగ్వస్తు వస్తునశ్చలనంహి తత్ ।
సత్తాతః కా పరాజాతిః విశేషో గుణవైభవమ్ ॥ 17

శ్లో॥ వస్తుత్వం సమవాయస్య న సంబన్ధత్వ మాత్రతః ।
అభావస్యాతు భావత్వం కో నిరూపయితుం క్షమః ॥ 18

భూతములను కబళించుటకు ప్రకృతియనబడు పరదేవతయు మిక్కిలి వేఱుగా నున్నది.

15. వ్యష్టియందేవిధముగా నాత్మనుండి సంకల్పములను సృష్టించుటకు తిరుగ ఆత్మయందు లయమొనర్చుటకు గూడ బుద్ధి సమర్థమై యున్నదో, ఆ విధముగనే పరమాత్మ నుండి విశ్వసృష్టి గావించుటకు, దానిని తిరుగ పరమాత్మయందు లయమొనర్చుటకు గూడ శ్రేష్ఠమైన ఆ దేవత సమర్థురాలగుచున్నది.

16. సత్తునాశ్రయముగా గైకొని గుణములు ఘనీభవించి, నానావిధ భూతరూపములగుచున్నట్లు పండితులు చెప్పుదురు. నీటి యొక్క బుడగలవలె నుద్భవించు వికారాంశము వస్తుతః సత్తే యగును.

17. వ్యాపారమును బొందిన వస్తు వింకొకటి కాదు. ఆశ్రయ వస్తువునందే చలనభాగమై యున్నది. అందువలన నది సత్తుకంటె వేఱు జాతివస్తువెట్లగును ? అది సత్తుయొక్క గుణవైభవ విశేషము మాత్రమగును.

18. పై కారణముచే సత్తుతో విశ్వవస్తువు రెండు జాతుల కుండు సమవాయత్వముచే నున్నట్లు చెప్పరాదు; ఒకే జాతియందు రెండు రూపములుగా నుండు నేకవస్తు సంబంధముచే నున్నట్లు చెప్పవలెను. అభావమైన దానికొక భావత్వము నిరూపించుటకెవడు సమర్థుడు ? (అనగా నూహింపనలవిగాని సద్వస్తువు నొక జాతి వస్తువుగా నెట్లు భావించుట ? భావించలేము గావున సమవాయత్వ సిద్ధాంత మసంబద్ధమగును).

శ్లో॥ గుణాదే ర్ధర్మభూతత్వా దస్తునామ పదార్థతా ।
సత్త్వతి ద్వంద్వి వస్తుత్వం పార్థక్యేన న సిద్ధ్యతి ॥ 19

శ్లో॥ వస్తు శక్తిశ్చ విశ్వస్య నిమిత్తం ప్రకృతిశ్చ తత్ ।
జ్ఞానం ధర్మిచ ధర్మశ్చ భావత్వా త్సదుదీర్యతే ॥ 20

## 2 మాయాధికరణమ్

శ్లో॥ మాయాంబా ప్రకృతిః శక్తిః కాలోదిఙ్మహిమా మహః ।
ప్రాణాశ్చ ధర్మభూతాయాః సంవిదో వాసనాసంగ్రహాః ॥ 21

శ్లో॥ వైచిత్ర్యా దుచ్యతే మాయా విశ్వగర్భ తయాఽమ్బికా ।
విశ్వస్యోపాదాన తయా ప్రకృతిః పరికీర్తితా ॥ 22

శ్లో॥ శక్తిః సర్వసమర్థత్వాత్ కాలోఽస్య పచనాద్భవేత్ ।
దిక్సమస్తాశ్రయత్వేన మహిమా వ్యాపకతత్వః ॥ 23

19. గుణాదులకు ధర్మభూతత్వము వలన పదార్థత్వముండు గాక; అంత మాత్రముచే గుణాదులకు సత్తుతో వ్యతిరేకమగు వస్తుత్వము వేఱుగా సిద్ధించదు.

20. స్వరూపవస్తువుయొక్క శక్తికంటె విశ్వమునకు నిమిత్తమై ప్రకృతి యనబడిన శక్తి వేఱను జ్ఞానము ధర్మిధర్మభావత్వము వలన గలుగుచున్నను, అదియు సద్రూపమే యనబడుచున్నది. (అనగా విశ్వకారణత్వముచే ప్రకృతి యనబడు దేవతాశక్తి విశ్వమున శాశ్రియరూపిణియై యెల్లప్పుడును కేవల సద్రూపిణిగనే యున్నదని భావము)

## 2 మాయాధికరణము

21. మాయ, అంబ, ప్రకృతి, శక్తి, కాలము, దిక్కు, మహిమ, మనస్సు, ప్రాణము అనునవి ధర్మభూతమైన సంవిత్తుయొక్క (అనగా చిత్తుయొక్క) నామసంగ్రహము.

22. విచిత్రరూపములను గల్పించునదియై మాయ యనియు, విశ్వమునంతను గర్భమందు ధరించునట్టిదియై యంబికయనియు, విశ్వమునకు వస్తువు నుపాదానముగా నిచ్చునదియై ప్రకృతియనియు కీర్తింపబడుచున్నది.

23. మఱియు, సర్వసమర్థత్వమువల్ల 'శక్తి' నామము, పచన మొనర్చుటవలన 'కాల' నామము, సమస్తమున శాశ్రియమై యుండుటవలన 'దిక్' అనునామము, వ్యాపకత్వము గలదియైనందున 'మహిమ' యను పేరు కలిగెను.

శ్లో॥ స్వప్రకాశ తయాతేజః ప్రాణో విశ్వస్య చాలనాత్ ।
అనన్యాత్మరిప్రాణః సేయ మన్యాతు వ్యవహారతః ॥ 24

శ్లో॥ అన్తరం వస్తునో జ్ఞాత్ర తచ్ఛక్తం వ్యవహారతః ।
శాఖాః సమన్తతో జ్ఞానం సా శక్తిర్వ్యవహారతః ॥ 25

శ్లో॥ ప్రచక్షతే చిదాత్మత్వం జ్ఞాతుర్జ్ఞానస్య చోభయోః ।
మండలస్యచ రశ్మీనాం జ్యోతిరాకృతి తాం యథా ॥ 26

శ్లో॥ చిత ఏక పదార్థత్వా చ్చిచ్చితా న్నవిశిష్యతే ।
తస్మాద్గుణత్వం జ్ఞానస్య శంకరేణ నిరాకృతమ్ ॥ 27

శ్లో॥ జ్ఞాతుర్జ్ఞానం స్వరూపం స్యా న్నగుణో నాపిచ క్రియా ।
యదిస్వస్య స్వరూపేణ వైశిష్ట్య మనవస్థితిః॥ 28

శ్లో॥ నాచైవ శక్యతే కర్తుం విభాగః స్వస్వరూపయోః ।
నామరూపాత్మా తతోద్వైతం సచ్ఛక్త్యై ర్వ్యావహారికమ్ ॥ 29

శ్లో॥ విజ్ఞానస్య గుణత్వం యద్విజ్ఞాతు ర్ద్రవ్యతాచయా ।
ధర్మతాద్వదపి ధర్మితాద్వ ద్వ్యవహారేతు శక్తతః ॥ 30

24 స్వయముగా బ్రకాశించునదియై తేజస్సను నామము, విశ్వచాలన మొనర్చుటవలన పాణమను పేరు ప్రసిద్ధములు. ఇవి వేర్వే రుగా వ్యవహరింపబడుచున్నను బ్రహ్మకంటె వేఱుకావు.(ఇక్కడ(ప్రాణ మనినప్పుడు శ్రేష్ఠప్రాణమునకర్థము)

25. వస్త్వంతరమందుండు జ్ఞాతను శక్తుడని వ్యవహరించు చున్నారు. శాఖలవలె నన్నివైపుల బరగు నతని జ్ఞానమును శక్తియని వ్యవహరించుచున్నారు.

26. జ్ఞాతృ జ్ఞానములుభయులకు చిత్తే స్వరూపమైయున్నట్లు చెప్పబడును. ఎట్లనగా, మండలమునకు రశ్ములకు గూడ జ్యోతియే యాకృతి యగుచున్నట్లు.

27. చిత్తు ఏకపదార్థమగుటవలన చిత్తునుండి చిత్తు వేఱుచేయ బడజాలదు. అందువల్లనే జ్ఞానమును గుణముగా వచించుట శంకరాచా ర్యునిచే నిరాకరింపబడెను.

28. జ్ఞాతకు జ్ఞానము స్వరూపమగుటవల్ల నది గుణము కాజా లదు, క్రియయు కాజాలదు. స్వస్వరూపమగు జ్ఞాతకది విశేషమని చెప్పి నచో నెడతెరపిలేని ప్రశ్నలచే అనవస్థా దోషము సంభవించును.

29. వాక్కుచేతనే స్వరూపమునకు, జ్ఞానమునకు విభాగము శక్యమగును కాని యనుభవముచే కాజాలదు. అందువలన సచ్ఛక్తుల ద్వైతము వ్యావహారికము మాత్రమే.

30. విజ్ఞానమునకు గుణత్వము, విజ్ఞాతకు వస్తుత్వము అనునవి కూడ ధర్మత్వ-ధర్మిత్వ భావములచే చెప్పబడు లాక్షణిక వ్యావహారికమే.

శ్లో॥ అన్తరావర్త భూయస్త్వా దేకస్మి న్నోర్భధ సాగరే ।
బోద్ధారో బహవోఽభూవ న్వస్తు నైవతు భిద్యతే ॥ 31

# ద్వితీయః పరిచ్ఛేదః

## 3. ద్వివిధాకాశాధికరణమ్

శ్లో॥ ఆకాశం ద్వివిధం ప్రోక్తం పూర్వం శుద్ధముదీర్యతే ।
అవ్యక్తజః సమాఖ్యాతం ఆధారాధేయతా తయోః ॥ 1

శ్లో॥ ప్రోక్తం శుద్ధం యదాకాశం తచ్ఛక్తేర్నాతిరిచ్యతే ।
ఆకాశ బ్రహ్మణోస్తస్మాదభేద ఉపపద్యతే ॥ 2

31. ఒక్కటియై యున్న బోధ (జ్ఞాన) సాగరాంతరమందు గల్గు సుడుల బాహుళ్యముచే లెక్కలేని బోద్ధలు (జ్ఞాన సంపన్నులు) పుట్టినను స్వరూపవస్తువుతో విభేదము బొందజాలరు. (ఇక్కడ జ్ఞాన సంపన్నులనినప్పుడు జ్ఞానమునకు కర్తగా నహంకరించు ప్రతిజీవునకు నన్వయించును. కర్తృత్వముచే జీవలక్షణము వారు పొందినను జ్ఞానముచే స్వరూపవస్తువైన జ్ఞాతకభిన్నులని భావము.

---

# రెండవ పరిచ్ఛేదము

## 3. ద్వివిధాకాశాధికరణము

1. ఆకాశము రెండువిధములని చెప్పబడుచున్నది. మొదటిది శుద్ధాకాశమనియు, రెండవది రజోమయాకాశమనియు చెప్పబడును. ఆ రెండును ఆధారాధేయములుగా నున్నవి. (ఆకాశవాయువులను కొందఱు పంచమహాభూతములలోనివిగా చెప్పుదురు. కాని ఛాందోగ్యోపనిషత్తు ననుసరించి కవి వానిని భూతములుగా గైకొనక వాని తత్త్వముల నీయధికరణమందు చెప్పుచున్నారు.)

2. శుద్ధమని చెప్పబడు నాకాశమేదియో, అది శక్తికంటె నన్యముకాదు. అందువలన నది బ్రహ్మాకభిన్నమని ఋజువగుచున్నది. (అనగా బ్రహ్మాకది స్వరూపమేకాని రూపలక్షణము కాదని భావము. 'ఆకాశ శరీరం బ్రహ్మ' అను ప్రమాణవాక్యములో శరీరమనినప్పుడు మన శరీరమువలె నుపాధికాదనియు, వ్యాపకత్వధర్మమై శరీరమనబడినను బ్రహ్మాకభిన్నమగుటవలన స్వరూపమగుననియు నిర్ణయము.)

శ్లో॥ అన్యదర్థో యదాకాశం సమాఖ్యాతం తదాశ్రితమ్ ।
స సర్వభూత బీజానాం శక్తే ర్ఘద్గార ఇష్యతే ॥ 3

శ్లో॥ న సర్వభూత బీజాని వస్తూని స్యుః పృథక్ పృథక్ ।
సతి ప్రాగవిభక్తాని బహూవ్యరితి శుశ్రుమ ॥ 4

శ్లో॥ యథా స్యాత్స్మృతి బీజానాం ప్రజ్ఞాయా మవిశేషతః ।
తథా స్యాద్భూతబీజానాం అవిభక్త స్థితిః సతి ॥ 5

3. రజోమయమైన యితరాకాశమేదికలదో అది యాశ్రితము (అనగా మొదటిదాని నాశ్రయించి యుండు సహజలక్షణము లేదా విభూతి.) అది సర్వభూత బీజముల నిచ్చు శక్తిసంబంధమైన ఉద్గారమని చెప్పబడుచున్నది. (మనయందు క్రియావాసనలవలె భూతబీజములు కూడ క్రియాయుతములు, అనగా వృత్తిప్రాణయుతములు. అట్టి వృత్తి రూప ప్రాణములనిచ్చు మూలప్రాణము - లేదా శ్రేష్ఠప్రాణమిది యగును. ఇదియే వాయుస్వరూపము.)

4. సర్వభూతబీజములు పూర్వము (అనగా వాని పరిణామమునకు పూర్వము) స్వరూపవస్తువునకు వేర్వేఱుగా లేవనియు, స్వరూపముతో నవిభక్తములై యున్నవనియు వినుచున్నాము. (అనగా స్వరూపమందు లీనములై యున్నవని భావము. ఇది వ్యక్తప్రకాశముచే పరిణమించుటకు పూర్వస్థితి. అప్పుడు రూపములున్నను, అవ్యక్తములై యుండును. రూపములనే బొందనిస్థితి ౧వ శ్లోకములో చెప్పబడుచున్నది. అది సృష్టికి పూర్వస్థితి.)

5. మనయొక్క స్మృతిబీజముల కేవిధముగా ప్రజ్ఞ (బుద్ధి) యందవిశేషస్థితి (అనగా బుద్ధికి విశేషములై వేఱుగా బుద్ధియందు ప్రకాశించని-యనుభవింపబడని స్థితి) యొప్పుచున్నదో, ఆవిధముగానే భూత బీజములయొక్క యవిభక్త స్థితి యొప్పును.

(మనస్స్మృతులు ప్రాణమువల్లను, బుద్ధివల్లను గూడ నభిమానయుతములై యున్నవి. బుద్ధిగుహాయందవి లీనమైయున్న స్థితియందును వానిని ప్రాణ మభిమానముచే ధరించుచున్నది. వాని నెన్నింటి నెప్పుడు బుద్ధి యభిమానించుచున్నదో అప్పుడన్నింటినిమాత్రమే బుద్ధి వేఱుచేసి, ధరించి, ప్రకాశింపజేయుచున్నది. ప్రాణమే తన యభిమానమును వీడినప్పుడు వానిరూపములే నశించును. ఈ స్థితి తరువాత శ్లోకముచే చెప్పబడుచున్నది.)

శ్లో॥ నాణూని భూతబీజాని ప్రాక్సర్గాత్సతి సంస్థితా ।
చితిశక్త్యాత్మకాన్యేవ నిరాకారాణి సర్వదా ॥ 6

శ్లో॥ శుద్ధాకాశ ప్రకృతికం తదాకాశం రజోమయమ్ ।
స ఏవ ప్రథమః సర్గః పరమస్యాత్మనో మతః ॥ 7

శ్లో॥ నామధేయ మసామాన్యం ద్యోఃశుద్ధస్య విహాయసః ।
రజోమయస్యాన్తరిక్షం నామా సామాన్య మిష్యతే ॥ 8

శ్లో॥ అన్యాని గగన వ్యోమ పుష్కర ప్రభృతీని తు ।
సాధారణాన్యపి ప్రాయః ప్రయుజ్యన్తే ద్వితీయ ఖే ॥ 9

6. సృష్టికి పూర్వమైనదో నణురూపస్థితిని బొందని యీ భూతబీజములు స్వరూపమగు సత్తుతో సమ్యక్ స్థితిని బొందియున్నవి. (ఇదియే రజస్సనబడిన స్థితి) అప్పుడవి చిచ్ఛక్త్యాత్మకములై, యెల్లప్పుడు నిరాకారములై యున్నవి. (దీనినిబట్టి రజోమయాకాశము వ్యాఖ్యాన మయ్యెను.)

7. శుద్ధాకాశమందు స్వభావసిద్ధమై (ప్రకృతికమై) యున్న ఆరజోమయాకాశమును పరమాత్మయొక్క ప్రథమసృష్టిగా తలచుచున్నారు. (ప్రథమసృష్టివ్యాపారము వివర్తమును-అనగా పరమాత్మకు సగుణాత్మకమైనను రూపాంతరమును - గల్పించుటకని యెఱుంగవలెను. అట్టి రూపాంతరమున కిది యుపాధిలక్షణమగుటకే బ్రహ్మయొక్క వ్యాపకశక్తిచే వివర్తమైనది. ఈశ్రేష్ఠప్రాణోపాధి యాత్మలాభమును ప్రత్యేకముగా బొందినప్పుడు పుట్టుకలకు కారణమగు జననీజనక రూపత్వము వివర్తమైనట్లగును.)

8. శుద్ధాకాశమునకు ద్యులోక (స్వర్గ) మనియు. రజోమయాకాశమున కంతరిక్షమనియు నసామాన్య (అనగా శ్రేష్ఠమైన, అసాధారణమైన) నామములుంచబడెను.

9. రెండవయాకాశమునకు 'గగనము, వ్యోమము, పుష్కరము' మొదలగునవి సాధారణ నామ (త్రిక)ములు తరచుగా వాడుక యందున్నవి.

(ఈ శ్లోకములో "పశ్చిభృతీని" అనగా మొదలగు ననునర్థము వలన నంతరిక్షమునకు గల వేర్వేఱు నామములు చెప్పడిబనట్లు గావచ్చును, లేదా నామత్రికములు చెప్పబడినట్లు గావచ్చును. అంతరిక్షము గుణత్వమును బొంది సాధారణాకాశమై, పృథివ్యాపస్తేజములనెడి మూడు అణుమయభూతాకాశములగుట మున్ముందు చెప్పబడును. అ

## 4. మాతరిశ్వాధికరణమ్

శ్లో॥ ఆన్తరిక్షేతు విషయే విజ్ఞానం దీప్యదాత్మనః ।
ఏకాగ్రిత్వాత్ప్రవృద్ధోష్మ గభీర స్వరతాం గతమ్ ॥ 10

మూడే భూతములని కవి విశ్వాసమగుటచేత నిచ్చట వానికిగల వామ్రికముల కన్వయించుట సమంజసమగును.)

## 4. మాతరిశ్వాధికరణము

10. విషయలక్షణముగా వ్యాపించిన అంతరిక్షమందు విజ్ఞానము జ్వలించెను (అనగా లక్షణమును ప్రకాశింపజేయుటకు దానిని బొందిన ప్రజ్ఞానము విజ్ఞానలక్షణమై జ్వలించెనని భావము). ఆ విజ్ఞానమాత్మ యొక్క యేకాగ్రత్వమును బొందుటవలన నంతరిక్షమునుండి ప్రవృద్ధమైన ఊష్మముతోగూడి గంభీరమగుచున్న నొకానొక వ్యక్తాత్మ స్వరరూపమున నుత్పన్నమయ్యెను.

(ఇక్కడ ఆత్మయొక్క యేకాగ్రత్వమనినప్పుడాత్మ కొఱకు శక్తియొక్క యేకాగ్రత్వమని యన్వయించుకొనవలెను. వ్యాపకత్వము మహిమాలక్షణము గనుక శుద్ధాకాశమనబడిన శక్తి తన శుద్ధత్వదశనుండి మహిమచే వ్యాపించి విషయలక్షణమైన అంతరిక్షమందు విషయత్వ దశను బొందియున్నట్లు గ్రహించవలెను. ఈస్థితియందామె యచలమైన తన మూలస్వరూపమునుండి దూరమగుచున్నందున నామె యాత్మకొఱకేకాగ్రి యయ్యెనని భావము. ఏకాగ్రత్వమని నప్పుడు వ్యాప్తస్థితిని వీడినట్లెంచరాదు. ఆస్థితిని విడువకనే మూలమైన అచలస్థితిని బొందుట కంతరిక్షమందు సంకుచిత వ్యాపారమును గూడ నామె యేకాగ్రత్వముచే గల్పించెనని భావము. మఱియు, వ్యాప్త సంకుచితములు రెండు నేకకాలమందు ప్రవర్తించుట వలన గలుగు సంచలనమందేకాగ్రత్వమాచలన మందొక భాగమై, చలనమునకు జెందని తటస్థ వ్యాపారలక్షణమును సూచించును. ఈ లక్షణమచలము గాకున్నను అచలమును పరోక్షముగా వెల్లిగించు లక్షణము.

ఇట్టి వ్యాపారలక్షణముచే శక్తి చలాచలములకు నడుమ సంధిసంధానభాగము నంతరిక్షమందు గల్పించి, తద్ద్వారమున నామె శుద్ధత్వవిషయత్వ దశలకు నడుమ నొకానొక తేజస్త్వదశను గల్పించుకొనినదయ్యెను. అంతరిక్షమున కంతర్గుహవలెనున్న యీ తటస్థభాగముచే నామె యొకవంక యీవచ్ఛలన వ్యాపారమును విలోకించి శాసించునట్లు, నింకొకవంక వ్యాపారమునకు మూలకారణ స్వరూపమైన పరమాత్మను బ్రచురించునట్లును నున్నది. చిద్రూపిణియైన నామె ప్రచురణలక్షణమే తేజస్సు. ఆ తేజస్సుచే ప్రచురితమగు నాదాత్మయే సద్వస్తువైన పరమాత్మ యొక్క వివర్తరూపము. ఈ విధముగా క్రియారూపమగు నంతరిక్షమందు గల్పింపబడిన కర్తలక్షణమే 'అహమ్మహా'మ్మని భాసించు సగుణబ్రహ్మరూపమనియు, వ్యాపకత్వమున కతడే విభుడనియు గ్రహించవలెను. ఇట్టి యాత్మరూపముచే నంతరిక్ష గుహాయందు స్ఫురించు పరమాత్మ తత్స్ఫూర్తులచే స్ఫురన్నాత్మ రూపుడనియు, గుహావాసముచే గుహుడనియు, గుహాకాశరూపముచే దహరనామకుడనియు, 'అహమ్మహా'మ్మనునాదస్ఫూర్తులకు మూలమైన'అహం'స్వరూపుడనియు పిలువబడుచుండెను. అట్టి వివర్తరూపుడైన బ్రహ్మ 'అయితిని' అను నర్థముచే బ్రకాశించుటవలన హృదయరూపుడనియు పిలువబడుచున్నాడు. ఉపాధిలక్షణమైన రజోమయాకాశమునకు, శుద్ధశక్తికి నడుమ నభివ్యక్తమైన యీ పృథగాత్మరూప మాశక్తిచేతనే ధరింపబడుచున్నందున నతనికి పుత్రనామములు గూడ ప్రసిద్ధమే. రజోమయాకాశము నతడు శరీరముగాగొని దానితో ధమన వ్యాపారమును సల్పుటవలన మాతరిశ్వుడైనట్లు దిగువను వ్యాఖ్యానింపబడుచున్నాడు. ఆకాశశరీరియైన బ్రహ్మ యితడే యగును.)

శ్లో॥ ద్విధైవం ధర్మభూతస్య జ్ఞానస్యవికృతిం వినా ॥
శుద్ధత్వేచ స్వరత్వేచ విభిన్నేవ దశాఽభవత్ ॥ 11

శ్లో॥ "ఏతత్కర్మార ఇవ సమధమ ద్బ్రహ్మణస్పతిః" ।
ఇతి యద్భాషితం మన్త్రే స్వరస్య ధమనంతు తత్ ॥ 12

శ్లో॥ ఏష స్వరాత్మకః ప్రాణో మాతరిశ్వాభిధీయతే ।
ధమనాపర పర్యాయా చ్ఛ్వసనా ద్వ్యోమ మాతరి ॥ 13

శ్లో॥ స్వరావిర్భావదేశత్వా ద్వ్యోమ్న స్తన్మాతృతోచ్యతే ।
శాస్త్రే భాషాచమత్కారో విజ్ఞేయః సతు కేవలమ్ ॥ 14

శ్లో॥ శ్వసనాన్మాతరిశ్వేవ సరుద్రో రోదితీత్యతః ।
ఇన్ద్రశ్చ గీతో వేదేయం పరమైశ్వర్య యోగతః ॥ 15

11. ధర్మస్వరూపమైన జ్ఞానమీవిధముగా (లక్షణమందు) శుద్ధత్వ స్వరత్వములనెడి రెండు వికృతులుగాని దశలుగా విభిన్నమయ్యెను.

12. "దీనిని కర్మారివలె బ్రహ్మణస్పతి సమధమముగావించె" నను నర్థముగల మంత్రమందు స్వరధమనమునకు జెందిన విషయమే చెప్పబడెను. (కర్మారి=కంసాలి; ధమనము=తిత్తులతో గాలిని పూరించుచు నూదుట. అంతరిక్షమనెడి వాయు (ప్రాణ) లక్షణమగు వ్యాప్తి సంకోచములచే ధమనక్రియను బోలియున్నది. సమధమనమనగా పూరించుట, ఊదుట సమమై యుండును.)

13. అట్టి స్వరాత్మక ప్రాణమును మాతరిశ్వుడనిరి. తల్లి గర్భమందీ (యంతరిక్షమను) వ్యోమము (ప్రాణరూపము) ధమనమును బోలిన శ్వసనము సల్పుటవలన నట్లు పిలచిరి.

(మాతరి+శ్వ=తల్లియందు—అనగా గర్భమందు-శ్వసించువాడు)

14. ఆగర్భకోశము స్వరావిర్భావమునకు క్షేత్రమగుటవలన దానిని ధరించిన శక్తి (శుద్ధాకాశము) మాత యనబడెను. ఈ భాషా చమత్కారమందాకాశవిభాగము నిట్లే గ్రహించుకొనవలెను. (అనగా ద్వివిధాకాశములకు గల పరస్పరసంబంధమును)

15. అతడు (అనగా నాదాత్మకమైన ప్రాణరూపుడు) శ్వసనమువలన మాతరిశ్వుడనబడినట్లే స్వరమువలన రోదన మొనర్చుచున్నట్లెంచబడి రుద్రుడనియు, దివ్యమైన భేదనశక్తియగు విద్యుత్స్పందతో గూడినవాడై యింద్రుడనియు వేదమందు గానము చేయబడెను. (ఇందరును పుత్రసామ్యముననే పిలువబడుట గ్రహింపదగినది.)

శ్లో॥ క్షుధా చిదేవం స్త్రీనామా స్వరస్తు పురుషాహ్వయః ।
భణ్యాతే మన్త్రిభాషాయాం సైకా శక్తిస్తు వస్తుతః ॥ 16

శ్లో॥ అవ్యక్తా త్సర్వతోఽభిన్నో వ్యక్తః శబ్దస్తు ధాతికః ।
దివో వివర్తః పూర్వః స్యా ద్వ్యక్తః సంఘర్షజః పరః ॥ 17

శ్లో॥ ఏవం భేదే వ్యభేదోఽస్తి శబ్దయో రుభయోస్తయోః ।
పూర్వః సముద్రవద్బోధ్యః పరో బోధ్యస్తరంగవత్ ॥ 18

శ్లో॥ యాచ విద్యుదియం దృశ్యా స్పృశ్యోయశ్చైవ మారుతః ।
తావుభా వన్య సంయోగా చ్ఛక్తే రన్యా తరంగకా ॥ 19

శ్లో॥ వ్యక్త వర్ణమయః శబ్దో యద్యపి బ్రహ్మణ స్తతిః ॥
తథాపి తత్పదం శక్త్యా ప్రకృతా మాన్త్రవర్ణికమ్ ॥ 20

16. ఈవిధముగా శుద్ధమైన చిత్తు(అనగా శుద్ధాకాశము) స్త్రీ నామముతోడను, స్వరము పురుషనామముతోడను వేదమంత్ర భాషలో పేర్కొనబడెను. కాని రెండును వస్తుతః ఒకేశక్తి యగుచున్నవి.

17. అవ్యక్త శబ్దమైనచో వ్యక్తశబ్దముకంటె భిన్నము. వ్యక్తమైనది భౌతికము. ద్యులోకమునుండి వివర్తమైనది (అనగా బ్రహ్మకు రూపాంతరమైనది) మొదటిది, సంఘర్షణవలన బుట్టినది రెండవది. (సంఘర్షణము రెండింటి తాకుడును సూచించును, అనగా నొకదాని వలన నింకొకదానికి గల్గు అవరోధమును దొలగించుట)

18. అవ్యక్తము, వ్యక్తము అనుశబ్దముల ప్రయోగమం దీవిధముగా రెండింటికి భేదమున్నను (శబ్దతత్వముచే) నభేదమొప్పును. అవ్యక్త స్వరము సముద్రమువంటిది, వ్యక్తశబ్దము తరంగమువంటిది యని తెలియవలెను.

(అనగా ఆశ్రయముగా నన్నిదిక్కులను వ్యాపించినదొకటి, చలన స్పందమగు నంశమాత్రమైన దింకొకటి. ఈరెండవది సంఘర్షణవలన జనించునది. మొదటిది మథనముచే వివర్తమై నిష్క్రమించునది.)

19. మనకంటి కగపడు విద్యుత్తేజము, మన స్పర్శచే తెలియబడు వాయురూపము (అను భౌతికశక్తిరూపములు రెండును) నింకొక శక్తియొక్క (పరిణామశక్తియొక్క) సంయోగవశమున నన్యరూపములైన తరంగములు.

20. ఆలోచించగా వర్ణమయమైన వ్యక్త (ప్రణవ) శబ్దమే బ్రహ్మణస్పతి యగును. అట్లయినను, అతని పదము (వ్యక్తప్రణవస్థితిః యంత్రిణియని శ్లేషార్థము) భక్తికొలది మంత్రవర్ణములచే బొందబడునదియే.

# 5. తేజోఽబన్నాధికరణమ్

శ్లో॥ అఖండ స్వర రూపస్య ప్రాణస్య ధమనాత్మనః ।
అంబరా దఖిలం వ్యక్త మసతః సదజాయత ॥ 21

# 5. తేజోఽబన్నాధికరణము

21. అఖండ స్వరరూపునియొక్క ప్రాణపునర్ధమన క్రియవలన నంతరిక్షమునుండి యీయఖిల భూతము నసత్తునుండి పుట్టిన సత్తై వ్యక్తమయ్యెను.

(అఖండ స్వరరూపుడే విశ్వాధ్యక్షరూపుడు. ఇతని కుపాధియైన యంతరిక్షము ధమనవ్యాపారమును సల్పు ప్రాణరూపమైనను, శక్తి గర్భమందా వ్యాపారముచే నఖండ స్వరానుభవమే వ్యాపింప జేయుచున్నందున నది శ్రేష్ఠ ప్రాణరూపమగును. తల్లి గర్భమందు పిండరూపము ప్రత్యేకముగా చలించుచున్నను, నాత్మను విస్మరించి చలనమందు కర్తృత్వమును వహించి చంచలము జెందనంతకాలము తల్లి గర్భమునుండి యాపిండమెట్లు వ్యక్త విభాగమును బొందుటలేదో, అట్లే మాతరిశ్వుడు తన తొలి ధమనవ్యాపారముచే శక్తికంటె భేద వ్యక్తము జెందనివాడై, యవ్యక్త స్వరూపుడుగా నెంచబడుచున్నాడు. అతని వ్యాపార మాత్మగతమైన అభిమానముగలదియై తపస్సగుచున్నది. అహంకారవశమున నీశ్రేష్ఠప్రాణము చంచలమగుటయే పునర్ధమనక్రియ. ఉపాధిగతమైన నభిమానముచే తొలి ధమనవృత్తియే కర్తవలె నహంకరించి, యితరములైన చంచలవృత్తులకు కారణమగును. అదియే మన స్సనబడు భూతాకాశము. విశ్వమందు వివిధములగు వికృతిరూపములకు కారణద్రవ్యమగు చున్నందున నీభూతాకాశ మఖిల భూతమనబడెను. అంతరిక్షాకాశములోని యొకభాగముమాత్రమే భూతాకాశమయ్యెను. దీని వ్యక్తత్వమునుగురించి యొక వేదమంత్రము "అసతః సదజాయత" అని లాక్షణిక భాషచే జెప్పెను. విశ్వసృష్టికి ప్రమాణమగు నీమాంత్ర వర్ణికము విశ్వమును సత్తనుచున్నది, దానికి కారణమైన మనస్సును అసత్తనుచున్నది. ఉన్నది లేనిదానినుండి పుట్టెననుట యీమంత్ర వర్ణ

శ్లో॥ సర్వకారణభావత్వా త్తథా బ్రహ్మ సదీరితమ్ ।
వికారభూత భావత్వా త్తథా విశ్వం సదుచ్యతే ॥ 22

శ్లో॥ అవ్యక్తత్వేన విశ్వస్మా దాత్మనశ్చ జడత్వతః ।
విభక్తమివ మధ్యస్థం దృష్ట్వా మసదివాంబరమ్ ॥ 23

శ్లో॥ కాలత్రయస్య హ్యవ్యక్త బీజరాశే ర్విహాయసః ।
తస్యాపత్వం లక్షణయా వ్యాఖ్యేయం మాన్త్రవర్ణికమ్ ॥ 24

మందసందర్భముగా దోచి భాష్యకర్తల కలవిగాని దయ్యెను. దీనిని బాధతొలగునట్లు కవి ముస్ముందు వ్యాఖ్యానించును.)

22. సర్వకారణ భావత్వముచే (అనగా ప్రకృతి భావమైన తపస్సుచే) బ్రహ్మయెట్లు సృష్టమయ్యెనో, వికారభూత భావత్వముచే (అనగా వికృతిభావమైన మనస్సుచే) విశ్వమట్లే సృష్టమయ్యెను.

23. ఆత్మయందవ్యక్తముగానున్న విశ్వసంకల్పమే జడరూపముగా వ్యక్తమైన యీవిశ్వము. అట్టి జడవిశ్వమునకు నాత్మకు మధ్యస్థముగానున్న విశ్వసంకల్పమైన మనస్సు మనదృష్టి కాకాశమువలె శూన్యమైయున్నది.

(అనేక సంకల్పముల సముదాయమును మనస్సని యుపనిషత్తుల యందు వ్యవహరింపబడెను. ఎన్ని జడరూపములు విశ్వమందుండునో అన్నికారణ సంకల్ప రూపములయొక్క సముదాయమైన మనస్సే విశ్వసంకల్పము. అట్టిమనస్సు రూప కారణమగుచున్నను, స్వయముగా రూపములేనిదై యసత్తనబడెను. ఈవిధముగా ముఖ్యార్థమునకు భంగమువచ్చిన కారణముగా మాంత్రవర్ణికమును కవి లక్షణార్థముచే సమర్థించెను.)

24. భూతత్రయముగా పరిణమించిన విశ్వము యొక్క యవ్యక్త బీజరాశులచే (ద్వితీయ ధమనక్రియా ఫలముగావిభక్తమైన అణురాశులచే) అంతరిక్షము నిండియున్నది. దృష్టికది శూన్యగోచరమై యుండుటయే మాంత్రవర్ణిక మందసత్తుగా వచింపబడినదై లక్షణా వృత్తిచే వ్యాఖ్యానమయ్యెను.

శ్లో॥ అంబరే భవతా నిత్యం శక్తిపాకేన భూయసా ।
తేజోఽబన్నాని జాయన్తే త్రీణి వ్యక్తానితుక్రమాత్ ॥ 25

శ్లో॥ తేజః సలిల భూమీనాం వ్యక్తత్వా ద్భూతతేష్యతే ।
శుద్ధాకాశస్య వాయోశ్చ భూత సంజ్ఞౌపచారికీ ॥ 26

శ్లో॥ వ్యక్తాః పృథక్ ప్రభాష్యన్తే తేజః సలిల భూమయః ।
అవ్యక్తా అంబరాభిఖ్యాః తస్మాన్న పృథగంబరమ్ ॥ 27

శ్లో॥ త్రివృత్కరణ సిద్ధాన్తః సమ్మతః శ్రుతి సూత్రయోః ।
పంచీకరణ సిద్ధాన్తో నవ్యానా మేవ ధీమతామ్ ॥ 28

శ్లో॥ తేజసో రోహితం రూపం అపాం శుక్ల ముదీరితమ్ ।
కృష్ణమన్నస్య రూపన్తు త్రివృత్సు త్రిక సంకరః ॥ 29

25. అట్టి యణుమయాత్మకమైన భూతాకాశమందు నిత్యము గల్గు (సూక్ష్మ) శక్తిపాకముయొక్క క్రమాధికముచే త్రివిధములుగా వ్యక్తములై పుట్టిన భూతములే తేజోఽబన్నములు. (అనగా తైజసాణుమయ భూతము, అబణుమయ భూతము, అన్నమయాణు భూతము. పృథివ్యాపస్తేజోభూతత్రయ మిదియే. వీనికూటములే గోళాకృతులు).

26. వ్యక్తత్వమును బట్టి తేజోఽబన్నముల మూడింటికి మాత్రమే భూతత్వము వచించుట ఛాందోగ్యశ్రుతి కిష్టము. శుద్ధాకాశమునకు, వాయులక్షణమునకు భూత నామములిడుట ఔపచారికమగును. (అనగా దోషమగును.)

27. వ్యక్తములైన తేజోఽబన్నములు వేర్వేఱుగా పిలువబడుచున్నను, అవ్యక్త స్థితియందవి యాకాశ నామము గలిగియున్నవి. అందువలన వ్యక్త స్థితియందును నవి యాకాశమునకు వేఱుకాజాలవు.

28. త్రివృత్కరణ సిద్ధాంతము శ్రుతులకు, బ్రహ్మసూత్రములకుగూడ సమ్మతమే. పంచీకరణ సిద్ధాంతము నవీనపండితులకు మాత్రమే సమ్మతము.

29. తైజసాణుమయ భూతమునకు రక్తవర్ణము, అబణుమయ భూతమునకు శుక్లవర్ణము, అన్నమయాణు భూతమునకు కృష్ణవర్ణము చెప్పబడును. కాని యీమూడు వృత్తిరూపములందు త్రిక సాంకర్యమున్నది. (అనగా నవి కేవలములుకావు, ఒక్కొక్క భూతమందు మిగిలిన అణువుల సాంకర్యమున్నను, ప్రధానముగా నేయణువులుండునో వానినిబట్టి యాభూతమున కాపేరు వాడుకయయ్యెనని భావము).

శ్లో॥ రక్త శుక్లాసితా యోక్తా ప్రకృతిః శిరసి శ్రుతేః ।
సామీషాం త్రివృతాం యోని స్తేజోఽబన్నాత్మికామతా ॥ 30

## 6. బ్రహ్మాండాధికరణమ్

శ్లో॥ భూతరూపతయా శాంశః పాకాత్పరిణతో యథా ।
త్రివృన్తి సమపద్యన్త తథా భూతాని పాకతః ॥ 31

ఏతాన్యాద్యానిరూపాణి భూతానాం త్రివృతాం విదుః ।
ప్రత్యండం భాసమానాని మండలాని వివస్వతామ్ ॥ 32

శ్లో॥ అవన్తరాణి రూపాణి మండలాని భువాం విదుః ।
అన్తే సిద్ధాని రూపాణి మండలాన్యమృత త్విషామ్ ॥ 33

30. ఏప్రకృతి యుపనిషత్తులందు రక్త-శుక్ల-అసిత వర్ణములు గలదిగా చెప్పబడెనో, ఆప్రకృతియే తేజోఽబన్న సిద్ధాంతులచే త్రివృత్తులకు యోనిగా చెప్పబడుచున్నది.

## 6. బ్రహ్మాండాధికరణము

31. రజోమయాకాశమునుండి భూతరూపమైన ఆకాశాంశ (అనగా సంకల్పభూతము) యెట్లు పాకమువలన పరిణమించెనో, అట్లే యీ భూతాకాశమునుండి పాకమువలన తేజోఽబన్నములనెడి త్రివృత్తులు పరిణమించెను. (ఇవియే ప్రాణ, మనో, బుద్ధి వృతులు. వీనికి మూలమైన ఆకాశాంశను ప్రత్యండమందురు).

32. ఈమూడు అణుభూతరూపములలో మొదట ఘనీభవించినది సూర్య (వివస్వత) మండలములై ప్రత్యండమందు భాసించుచున్నది. (ఒక్కొక్క సూర్యమండలము ప్రత్యండమున కంకితముకాగా తరువాత ఘనీభవించిన మండలము లొక్కొక్క సూర్యమండలమున కంకితమగును.)

33. తరువాత ఘనీభవించిన భూతము భూమండలములైనట్లును, అంత్యమందు సిద్ధమైనది అమృతకిరణములు గల చంద్రమండలములైనట్లును పండితులు చెప్పుచున్నారు. (సూర్య మండలములు తైజసాణు భూతసంబంధములు; భూమండలములు అన్నమాణు-దీనినే పార్థివాణువనియు పిలుతురు-భూతసంబంధములు; చంద్రమండలము లాపోఽణుభూత సంబంధములగుచు మండలసృష్టి వ్యాపారఫలముగా నంత్యమందు సిద్ధమైనవి).

శ్లో॥ కుటుంబభూతానాం తస్యారస్య గ్రహానేవ భువో విదుః ।
ఇయంచ పృథివీ యోని రస్మాకం కల్పన గ్రహాః ॥ 34

శ్లో॥ ప్రత్యండమపి భాసన్తే యథా భువనబాంధవాః ।
తన్నిఘ్నాస్తాన్పరీవృత్య భాసన్తే భూమయస్తథా ॥ 35

శ్లో॥ ఏతం చన్ద్రమసం ప్రాహు ర్భూమ్యాయత్త ముపగ్రహమ్ ।
చన్ద్రాః పరోక్షా అన్యేపి గ్రహానిఘ్నా ఉపగ్రహాః ॥ 36

శ్లో॥ గ్రహారాజైర్గ్రహైరేవం తథా పూర్ణ ముపగ్రహైః ।
ఏకాంశే నాపి గగనం నైవాసన్న మపూర్యత ॥ 37

శ్లో॥ వినాశశ్చ పురాణానాం నవానామపి సంభవః ।
అండానా మత్రగగనే స్యాతాం పర్యాయతః కిల ॥ 38

## 7. సప్తలోకాధికరణమ్

శ్లో॥ పరమాత్మా సత్యలోకః శుద్ధాకాశస్తపో జగత్ ।
అన్తరిక్షం జనోలోకో మహోలోకో దివాకరః ॥ 39

శ్లో॥ భోగస్థానం పుణ్యవతాం స్వర్లోక స్తుహిన ద్యుతిః ।
వ్యక్త వాయు తరంగాణాం భువర్లోకో గతి స్థలీ ॥ 40

34. సూర్యునియొక్క కుటుంబ భూతములుగా గ్రహములు పుట్టినట్లు పండితులు చెప్పుదురు. అట్టిగ్రహములలో నొకటియైన యీ భూమి మనపుట్టుకలకు యోనియగుచున్నది.

35. ప్రత్యండాకాశమున కంకితమై సూర్యులు భాసించునట్లే, ప్రతి సూర్యున కంకితమై భూములు భాసించుచున్నవి.

36. మనకగపడు చంద్రుడు మనభూమి కాయత్తమైన ఉప గ్రహము. ఇతర గ్రహముల కాయత్తములైన ఉపగ్రహచంద్రులు మనకు పరోక్షమందున్నారు (మనకగపడకున్నను గలరని భావము.)

37. ఈవిధముగా గ్రహరాజులతోడను, గ్రహములతోడను, నుప గ్రహములతోడను నిండినదంతయు నాకాశము:లోని యొక అంశ మాత్రమే. యావదాకాశమిట్లు విసృష్టిచే బూరింపబడలేదు.

38. పురాతనములైన అండములకు నాశనము, క్రొత్తవి సంభ వించుట కుత్పత్తి యీ గగనమందగుచునే యున్నవి. ఆ కార్యమున కంత మెక్కడ కలదు ?

# 7. సప్తలోకాధికరణము

39. పరమాత్మను సత్యలోకమనియు, శుద్ధాకాశమును తపో లోకమనియు, అంతరిక్షాకాశమును జనోలోకమనియు, సూర్యుని మహో లోకమనియు,

40. పుణ్యవంతులకు భోగస్థానమైన చంద్రుని స్వర్లోకమనియు, వ్యక్త వాయుతరంగముల గతికి స్థలమైనదానిని భువర్లోకమనియు,

శ్లో॥ భూలోకో గీయతే భూమి రేషు లోకేషు సప్తసు ।
భూరాదయో వ్యాహృతయః సప్తస్యురితి శుశ్రుమ ॥ 41

శ్లో॥ ఉభయోరాత్మశక్త్యోః స్యాల్లోకాఖ్యా త్వౌపచారికీ ।
పంచస్త్వన్యేషు లోకేషు సన్తి పంచవిధాః ప్రజాః ॥ 42

శ్లో॥ కీర్త్యన్తే మరుతః ప్రాజ్ఞైః జనోలోక నివాసినః ।
నామాన్తరైస్తే ప్రమథా రుద్రాః సిద్ధా గణా అపి ॥ 43

శ్లో॥ ఆదిత్యా సాధ్యనామానో మహోలోకప్రజాః స్మృతాః ।
గన్ధర్వాః పితరశ్చేతి స్వర్లోకే ద్వివిధాః ప్రజాః ॥ 44

శ్లో॥ భువర్లోకే పిశాచాః స్యుః భూలోకేతు నరాః స్మృతాః ।
స్వర్లోకాదిజుషో దేవా వసవశ్చేతి కీర్తితాః ॥ 45

41. భూమిని భూలోకమనియు గానము చేయుచున్నారు. ఈ యేడు లోకములలో భూమి మొదలగునవి వ్యాహృతముచే తిరుగ సప్తసప్తములగుచున్నట్లు వినుచున్నాము.

42. ఆత్మకు, శక్తికి-యీ ఉభయులకు-లోకనామమౌపచారికము, మిగిలిన పంచలోకములందును పంచవిధ ప్రజలున్నారు.

43. పూర్వఋషులు జనోలోకనివాసులను మరుత్తులుగా కీర్తించిరి. నామాంతరములచే వారే ప్రమథగణములనియు, రుద్రగణములనియు, సిద్ధగణములనియు కీర్తింపబడిరి.

44. మహోలోకప్రజలాదిత్యులనియు, సాధ్యగణములనియు ద్వివిధములుగాను, స్వర్లోకప్రజలు గంధర్వ, పితృగణములను ద్వివిధ నామములతోడను స్మరింపబడుచున్నారు.

45. భువర్లోకవాసులు పిశాచగణములుగను, భూలోకవాసులు నరులుగను స్మరింపబడుచున్నారు. స్వర్లోకమును మొదట బొందిన గంధర్వులను దేవతలనియు, మొదటబొందిన పితృగణములను వసువు లనియు కీర్తించుచున్నారు.

# తృతీయః పరిచ్ఛేదః

## 8. మధ్యమాధికరణమ్

శ్లో॥ యాంతరిక్షేఽగ్నినిష్పన్నా పరమస్యపుమాకృతిః ।
ప్రథమాం తాం ప్రభాషన్తే మధ్యమాందేవతాం విదః । 1

శ్లో॥ మహేశ్వరం విదుశ్శైవాస్తం మహేంద్రన్తు వైదికాః ।
తత్రాప మన్త్రాత్ప్రోక్తం నియం స్యాదాధిదైవికమ్ ॥ 2

శ్లో॥ మహేశ్వర్యథవేన్ద్రాణీ తత్పత్నీ వనితాకృతిః ।
సూక్ష్మతేజోంశతః పూర్వః శక్తేరన్యా రసాంశతః ॥ 3

## 9. హిరణ్యగర్భాధికరణము

శ్లో॥ సకలం మండలం భానోః ప్రవివేశపరః పునః ।
తదస్య కరణం జజ్ఞే నిఖిలాండానుభూతయే ॥ 4

# తృతీయ పరిచ్ఛేదము.

## 8. మధ్యమాధికరణము

1. అంతరిక్షమందు పరమాత్మనుండి యభినిష్పన్నమైన పురుషాకృతిని (అనగా స్వరరూపమును) మొదట పుట్టినదిగాను, మధ్యమలోకదేవతగాను పండితులు చెప్పుచున్నారు. (ఆకృతిశబ్దము స్త్రీలింగమగుటవలన దేవతయనబడినను, స్వరము పుంలింగమగుటను బట్టి పురుషాకృతి యనబడెను.)

2. మొదటపుట్టిన స్వరమును పుంలింగముచే శైవులు మహేశ్వరుడనియు, వైదికులు మహేంద్రుడనియు పిలుచుచున్నారు. ఇతరులు కేవలమధిదైవికనామము తోడనే (అనగా మధ్యమలోకము వధిష్ఠించిన మధ్యముడనియు, దేవతాపరమైనచో మధ్యమయనియు) పిలుచుచున్నారు.

(అంతరిక్షము మధ్యమలోకమైనచో, దానికి హృదయమగు శుద్ధాకాశముత్తమ లోకమగుచు దానివలన బ్రహ్మ యుత్తముడగును).

3. స్వరము యొక్క ఆకృతిని వనితయనియు, నతనియొక్క పత్నియనియు దలచి యామెను శైవులు మహేశ్వరి యనియు, వైదికులింద్రాణి యనియు పిలచిరి. శక్తియొక్క సూక్ష్మతేజోంశ వలన శైవులు, రసాంశవలన వైదికులు వనితాకృతిని కల్పించిరి.

## 9. హిరణ్యగర్భాధికరణము

4. సకలసూర్యుల మండలమును (అనగా నంతరిక్షమనెడి మధ్యమలోకముయొక్క యంశయేది యణుతరీయమయ్యెనో, అయణు

శ్లో॥ రోమకూపే రోమకూపే యథా నృణాం త్వగింద్రియమ్ ।
హృదయం లోకనాథస్య మండలే మండలే తథా ॥ 5

శ్లో॥ ద్వైత దృష్ట్యాతు జీవానాం భేదా హృదయభేదతః ।
ఐక్యానుభూతేర్నాధ్యత్ర భేదో మండల భేదతః ॥ 6

శ్లో॥ ఏకత్వానుభవాదేవ మధ్యమాన్మండలాంతరః ।
హిరణ్యగర్భ ద్వంద్వాత్తు విభక్తోపి నభిద్యతే ॥ 7

త్రియభూతములో ప్రథమమున వ్యక్తమైన తైజసాణుమయ భూతా కాశమండలమును) పరమపురుషుడు మఱల బ్రవేశించెను. దానినుపకర ణముగా గొని నిఖిలాండానుభూతికొఱకట్లు ప్రవేశించెను.

(తనయొక్క కర్త్రనుభవము నండములందు బ్రసరింప జేయుట కని భావింపవచ్చును. లేదా అండముల యనుభవము బొందుటకనియు భావించవచ్చును. ఈయుపకరణము మనత్వగింద్రియముతో పోల్చబడు చున్నది. తరువాత శ్లోకము చూడుడు.)

5. ప్రతిరోమకూపమందు స్పర్శజ్ఞానము నిచ్చు నరులత్వగిం ద్రియము వలె ప్రతిమండలమందు వ్యాపించు నుపకరణభూతాకాశ మును లోకనాథుని హృదయము ప్రవేశించెను.

(అనగా నాదాత్మయైన సోపాధికబ్రహ్మ స్వరూపము)

6 ద్వైతదృష్టిచే హృదయము మండల మండలమందును వేర్వేఱుగా నున్నట్లు తోచుటవల్లనే జీవభేదము తోచుచున్నది. సూర్య మండలములు వేర్వేఱుగా నున్నను, వానియందు స్పర్శానుభూతినిచ్చు నుపకరణైకత్వమువలన నధ్యక్షభేదము లేదని ఋజువగుచున్నది. (తైజ సాణుభూత మన్నిమండలములయొక్క అనుభూతి నిచ్చు నుపకరణము కదా.)

7. అంతరిక్షాధ్యక్షుడైన మధ్యముడు,సూర్యమండలాంతర్వర్తి యగు హిరణ్యగర్భుడు నుపాధిరూపములచే నిఱువురుగా విభక్తులగు చున్నను, నేకత్వానుభవమువల్ల వారి కభేదమొప్పుచున్నది.

(అంతరిక్షమొకరికి, దాని యంశయైన తైజసాణు భూతాకాశ మింకొకరికి నుపాధియై మనయందు శ్రోత్రప్రాణము, మూలాధార తైజసాణువులవలె పృథగాత్మానుభవమును ప్రత్యక్ష పరోక్షముఱుగా నిచ్చుచున్నను. అనుభవమాత్మ సంబంధమే.)

శ్లో॥ మండలాంతర సామాన్యం సూర్యనామ ప్రకీర్తితమ్ ।
హిరణ్యగర్భ నామస్యా దన్తరస్యైవ కేవలమ్ ॥ 8

శ్లో॥ యత్సూర్య ఆత్మా జగతస్త స్థుషశ్చేతి దర్శనమ్ ।
ద్విధాపి తత్సమన్వేతి బాహ్యాభ్యన్తర వైభవాత్ ॥ 9

శ్లో॥ మండలస్యాంతరం కేచి ద్విష్ణు నామ్నా ప్రచక్షతే ।
ఉత్తమాఖ్యయా కేచిదుద్గీథాఖ్యయా పరే ॥ 10

## 10. సప్తాశ్వాధికరణమ్

శ్లో॥ యే భాస్కరస్య సప్తాశ్వాః పురాణేషు ప్రకీర్తితాః ।
సప్తభ్యఃకిరణేభ్యస్తే భిద్యన్తే నైవ తత్త్వతః॥ 11

శ్లో॥ తురంగః సప్తనామైకః శుక్లో రశ్మి రుదాహృతః ।
సప్తానామపి రశ్మీనాం సమష్టిర్హి సితోఘ్నృణిః॥ 12

8. మండలాంతరుని సామాన్యముగా మండలనామముచే సూర్యుడని కీర్తించుచున్నారు. కాని హిరణ్యగర్భుడను పేరుచే నతడు కేవలము మండలాంతరుడే.

9. "సూర్య ఆత్మా జగతస్తస్థుషశ్చ......" అను మంత్రి దర్శనను బాహ్యాంతర వైభవములవల్ల రెండు విధములుగా మండలాంతరుని చెప్పుచున్నను, అతడు హిరణ్యగర్భుడని సమన్వయమైనది.

10. సూర్యమండలాంతరుని కొందరు విష్ణువనియు (ఉపేంద్రుడు), కొందరుత్తముడనియు, మఱికొందరుద్గీథుడనియు పిలిచిరి. (ఆత్మరూపము నుత్తముడనియు, దానిని స్ఫురింపజేయుట కుపాధియైన శ్రేష్ఠప్రాణరూపమును మధ్యముడనియు నెఱుగవలెను.)

## 10. సప్తాశ్వాధికరణము

11. సూర్యునియొక్క సప్తాశ్వములని వేదపురాణములందు కీర్తింపబడుచున్నవో, అవి యతని సప్తకిరణములకంటె తత్త్వముచే వేఱుకావు.

12. "సప్త" యను పేరుగలదొకే తురగమగుచు, శుక్లరశ్మి నుదాహరించుచున్నది. రశ్మిలేడింటికి మొత్తముగా ఘృణియు (నంతర్వృత్తివాహాతేజమై మూల గతమగునది) తెల్లనిదే. (ఇదియే సప్తయను నశ్వము గావచ్చును. "ఏకో అశ్వోవహతి సప్తనామా" అను తైత్తిరీయ శ్రుతివాక్యమును బట్టి సప్తయను పదమొక తురగనామము. ఇది యేడుధాతువులనిచ్చు రశ్మిలను పొందియుండును.)

శ్లో॥ మిత్రః సర్వాణిభూతాని సహాలోకేన పశ్యతి ।
యత్ర నిద్రాన్తి భూతాని వరుణ స్తత్ర పశ్యతి ॥ 18

శ్లో॥ అఖండం వారుణం జ్ఞానం విభక్తం మైత్ర ముచ్యతే ।
అన్యాదృశం నాన్ధకారో తమస్తు వరుణాత్మకమ్ ॥ 19

## 12. అర్యమాధికరణమ్

శ్లో॥ చాంద్రం మండల మావిష్టః సౌరం స్యాద్రశ్మిభిరర్యమా ।
ప్రాణినాం స్వప్నజం జ్ఞాన మర్యమ్ణా తదు దృశ్యతే ॥ 20

(మొదటిది వస్తువిషయ భేదజ్ఞానము కొఱకు, రెండవది భేద విషయ విస్మృతికొఱకు ననుగ్రహించుచును.)

18. తనతోగూడి క్రీడించు సర్వభూతములను మిత్రుడు చూచును. (ఇది విషయజ్ఞానమగుచున్నను, అహంకృతి లేనిది); ఆభూతములెక్కడ నివసించునో అక్కడ వరుణుడు చూచును. (అనగా నితని తమోలక్షణము విషయవిస్మృతి గలిగించుటకే గాని ఆత్మవిస్మృతి గలిగించుటకు గాదు. విషయవిస్మృతి బొందిన పిదప వరుణునివలె జూచువారికాత్మదృష్టిచే సమాధి కలుగును. అట్లు చూడనివారికి సుషుప్తి కల్గును. కనుక వరుణుడిచ్చునది విశ్రాంత స్థితియై సంసారులందు సుషుప్తి,సాధకులందు సమాధి సుఖరూపముల నిచ్చుచున్నదని గ్రహింపదగును. ఇట్లు విషయజ్ఞానముచే నొకరు, విషయ విస్మృతిచే నొకరు బుద్ధి ననుగ్రహించుచున్నారు.

19. వరుణుని జ్ఞానమఖండమనియు, మిత్రుని జ్ఞానము ఖండీభూతమనియు చెప్పబడును. అంధకారసాదృశముగాని తమస్సు వరుణుని రూపము. (మూలజ్ఞానమును మేఘమువలె తమస్సు గప్పవచ్చును, లేదాచీకటిరాత్రివలె మూలవస్తువును, విషయమునుగూడ గప్పవచ్చును. వరుణాత్మక తమస్సు అట్లుకాదు. విషయమును గప్పి, మూలజ్ఞానమును నిరభ్రతర మొనర్చును.)

## 12. అర్యమాధికరణము

20. చంద్రమండలమును బొందిన సూర్యరశ్మి 'అర్యమ' యనబడును. ప్రాణులయొక్క స్వప్నజనిత జ్ఞానమర్యముని యనుగ్రహము బొందినట్టిదే.

శ్లో॥ యత్స్వప్న శ్చంద్రికాభావే యజ్ఞాద్ధీ ర్నిశాగమే ।
దవిష్ట చంద్రికాపుష్ప సద్భావాదేవ తద్ద్వయమ్ ॥ 21

## 13. నాసత్యాధికరణము

శ్లో॥ తుహినాతపసంయోగేన శీతోష్ణా భవతో గుణౌ ।
నాసత్యౌ పరికీర్త్యేతే దేవౌ జగతి తౌ ప్రభూ ॥ 22

(చంద్రునినుండి ప్రతిఫలించు సూర్యరశ్మియని పై వాక్యమున కర్థము గ్రై కొనవలెను. అనగా చంద్రకాంతి ననుగ్రహించునది యని భావము. అధ్యాత్మమందు మనస్సు ననుగ్రహించు బుద్ధిరశ్మి యర్యము డగును. సూర్యుడు మాటుపడిన రాత్రిభాగమందు భూమిననుగ్రహించి సూర్యునివలె విషయములను ప్రకాశింపజేయువాడు చంద్రుడైనను, చంద్రునివలన చీకటి దూరమగుటలేదు. చీకటియొక్క అభావము మాత్రమగుచున్నట్లే, మనస్సుచే నిద్రయను తమస్సు తొలగకున్నను అభావమై (అప్రకాశమై) యున్నది. అప్పుడు మనకుగల్గు విషయజ్ఞానము స్వప్నజ్ఞానమగును).

21. చీకటియను బాహ్యతమస్సు నభావ మొనర్చు చంద్రకాంతివలెనే యాంతర్య తమస్సనెడి నిద్ర నభావమొనర్చి, విషయజ్ఞానమునిచ్చు మనస్సు స్వప్నస్థితియందు మనలననుగ్రహించుచుండును. అట్టి యభావమొనర్చు ప్రతిఫలకాంతియగు చంద్రికను, నిశనుగూడ దూరమొనర్చు పగలు (సూర్యకాంతి) వలెనే జాగ్రత్స్థితిని బొందిన బుద్ధి మనయందభావమును గల్పించు మనస్సును, తమస్సునుగూడ దూరమొనర్చి యనుగ్రహించుచున్నది. ఈరెండును సద్భావమువల్లనే (అనగా బుద్ధిగా ప్రకాశించు నాత్మయొక్క అనుగ్రహామువల్లనే) సంభవించుచున్నవి. (ఇవి యర్యమ మిత్రలక్షణములు).

## 13. నాసత్యాధికరణము

22. మంచుటెండల రెండింటి సంయోగమువలన శీతోష్ణగుణములు సంభవించుచున్నవి. ఆయుభయులు (అనగాతుహినాతపములు) జగత్తునందు 'నాసత్య' దేవులుగా కీర్తింపబడుచున్నారు. (నాసత్యదేవులనగా అశ్వినీదేవతలు. వీరుజంటగా నుందురు గనుక పరస్పరస్వభావులు).

శ్లో॥ శీతస్యోష్ణం భేషజం స్యాచ్ఛీత ముష్ణస్య భేషజమ్ ।
కథితా దేవభిషజా తస్మాదేతౌ విచక్షణైః ॥ ౨౩

శ్లో॥ తుహినాతప హేతుత్వా చ్చన్ద్రసూర్యౌ పరేవిదుః ।
నాసత్యౌ తత్త్వతః కేచి ద్రజనీ దివసౌ విదుః ॥ 24

## 14. కాలాధికరణమ్

శ్లో॥ విజ్ఞానమేవ కాలాఖ్యం వస్తుతో యది చిన్త్యతే ।
భూతం భవద్భావిచైతత్ సర్గ స్త్రేధా వ్యభజ్యత ॥ 25

శ్లో॥ అహస్తేజ స్తమోరాత్రి ర్వ్యక్త స్తత్ర కాలతా ।
మాసాదేః కాలనామత్వ మపి భాక్తం విచిన్త్యతామ్ ॥ 26

శ్లో॥ యచ్చ దివ్యం యుగం ప్రోక్తం యచ్చోక్తం మానవం యుగమ్ ।
ద్వాదశాబ్ది సహస్రాత్మ తత్తన్మానవశా ద్బుధైః ॥ 27

23. శీతమునకుష్ణము భేషజము, ఉష్ణమునకు శీతలము భేషజము. ఆలక్షణమువలన పండితులు వారిని (అనగా నాసత్యదేవులను) దేవవైద్యులనిరి.

24. తుహినాతపములకు కారకులగు చంద్రసూర్యులను కొందఱు నాసత్యులనుచున్నారు. మఱికొందఱు తత్త్వమునెంచి రాత్రింబవళ్ళను నాసత్యులనుచున్నారు.

# 14. కాలాధికరణము

25. వస్తుత్వమునుబట్టి యోచించినచో విజ్ఞానమే సృష్టియందు త్రివిధములుగా విభాగమగుచు, భూతభవిష్యద్వర్తమానములనెడి 'కాల' నామము గలదియయ్యెను

26. ఈ లోకమందు తేజస్సును పగలనియు, తమస్సును రాత్రియనియు చేయు (దిన) విభాగము కాలము ననుసరించియే. (అనగా దినమను నొక ప్రమాణముగా కాలమును విభజించి పిలచిరని భావము.) మాసములు మొదలగు కాలనామ విభాగములనుగూడ నిట్లే యోచింపుడు (అనగా పగలు రాత్రి కలిపిన దినమానముతోడనే)

27. ఈ మానము చొప్పుననే పండ్రెండు వేల సంవత్సరముల కాలరూపము నొక మానవయుగమనిరి. ఏవిధముగా దినప్రమాణముచే మానవయుగము చెప్పబడెనో, ఆ విధముగా మానవయుగమొక దినమను ప్రమాణముచే దివ్యయుగమును పండితులు చెప్పిరి. (తమస్తేజములకు వశమైన మానవులు రాత్రింబవళ్ళచే తమకాల విభాగమును చేసికొనినను, తమ స్తేజముల కావలనున్న బ్రహ్మకును కాలవిభాగము నావిధమున జేయుట పండితులయొక్క సాహసమని కవి ధ్వనింప చేయుచున్నట్లు గ్రహించవలెను.)

శ్లో॥ విభాగస్తు చతుర్ధాస్య నైవకాల విశేషతః ।
శక్త్యశక్తి కృతః పూర్వో ధర్మాధర్మకృతః పరః ॥ 2౮

శ్లో॥ భూతపాకో వియత్యాసీ ద్బ్రహ్మదృష్ట్యోష్మణో యథా ।
పాక మండేషు పక్వానాం తథా సప్తాహ యోష్మణః ॥ 29

శ్లో॥ ఏవ సప్తాహయ స్యోష్మా బ్రహ్మశక్త్యనిలోష్మణః ।
నాన్యోయన్మాతరిశ్వైవ పశుపుచ్ఛం వినా రవిః ॥ 30

శ్లో॥ సోఽయం భూత భవద్భావి రూపో భువనపాచకః ।
కాలః శక్తేర్దశాభేద స్త్వష్టా శాస్త్రే ప్రగీయితే ॥ 31

28. ఆ మానవయుగమును నాల్గుగా విభజించుట మాత్రము (సత్య-త్రేతా - ద్వాపర-కలి యను నాల్గుగా విభజించుట) కాల మాన విశేషముగా కాలేదు. మొదట చెప్పబడిన దివ్యయుగ మానవ యుగవ్యత్యాసములు శక్తిని-అశక్తిని అనుసరించియు, తరువాత చెప్ప బడిన చతుర్యుగ భాగవ్యత్యాసములు ధర్మాధర్మముల ప్రభావము ననుసరించియు చేయబడెను. (కావుననే యివిధర్మయుగములగుచు మానవయుగములవలె నొకే ప్రమాణముగలవిగా లేకున్నవి. కాలయుగ మందు తేజస్సును పచనమొనర్చు శక్తియొక్క దశాభేదముచే దినములు మాసములు మొదలగు కాలరూపమగును.)

29. బ్రహ్మయొక్క దృష్టి సంబంధమైన ఊష్మము వాయు లక్షణాకాశమందు బ్రవేశించి యణుమయ భూతాకాశముల నెట్లు పాకముచేసెనో, అట్లే సూర్యమండలములందది ప్రవేశించి సప్త తురగ ములను (రశ్ములను) పాక మొనర్చుట చూచుచుంటిమి. (ఈరశ్ములు సప్త విభూతులగుచు సప్తధాతువులను గల్పించునట్టివని యెఱుగవలెను.)

30. బ్రహ్మశక్తిచే వాయులక్షణమందు బ్రవేశించిన ఊష్మ మేవిధముగా పక్షపుచ్ఛములు (రెక్కలు, తోక) గల్గిన ఆ సప్తహాయము లందు బ్రవేశించిన ఊష్మముకంటె వేఱు కాదో, ఆవిధముగానే మాతరి శ్వుడు పక్షపుచ్ఛములుగల రవికంటె వేఱుకాడు.

31. భూతభవిష్యద్వర్తమాన రూపమగుచు భువనపాచకమైన ఆ యీ కాలము శక్తియొక్క దశాభేదమగుచున్నది. (అనగా పక్షపుచ్ఛ ములుగల విభూతులచే మాతరిశ్వుడు దశాభేదమునుబొంది రవియగుట పాచకశక్తి విశేషము). అట్టికాలరూపమే శాస్త్రములందు 'త్వష్ట' యని కీర్తింపబడుచున్నది.

# 15. వైశ్వానరాధికరణమ్

శ్లో॥ నరాణా మిహ విశ్వేషాం భాసాంగుష్ఠ ప్రమాణకః ।
హృదయాన్తర వర్త్యాత్మా వైశ్వానర ఉదాహృతః ॥ ౩౨

శ్లో॥ స్థానం వైశ్వానరస్యాహుః కేచిన్నయన మండలమ్ ।
మనః కేచి జ్జాగరితే స్వప్నేచైతే ప్రకీర్తితే ॥ ౩౩

శ్లో॥ వస్తుతో హృదయం స్థానం తతస్తేజోఽస్య నిర్గతమ్ ।
స్థానాంతరగతం పశ్యే త్స్వప్నా న్జాగ్రతి చాఖిలమ్ ॥ ౩౪

శ్లో॥ యథా వ్యోమ్నః పరం తేజః సూర్యమండల మాశ్రితమ్ ।
తథైవ సూర్యాదపి తద్విశాం హృదయ మండలమ్ ॥ ౩౫

శ్లో॥ సూత్రాత్మా మధ్యమః ప్రోక్తో మహానాత్మార్క బింబగః ।
జీవాత్మా హృదయస్థానః శుద్ధాత్మా పరమః స్మృతః ॥

# 15. వైశ్వానరాధికరణము

౩౨. ఈలోకములో నరులయొక్క హృదయములందన్తర్వర్తియైయుండు నాత్మను వైశ్వానరుడనుచున్నారు. అతని నంగుష్ఠ పరిమాణ భాసమానునిగా నుదాహరించుచున్నారు.

౩౩. కొందఱు నయనమండలము వైశ్వానరుని స్థానమందురు, మఱికొందఱు మనస్సందురు. అతని జాగరిత స్వప్నావస్థలందీ రెండును స్థానములుగాను కీర్తింపబడుచున్నవి.

౩౪. వస్తుతః వైశ్వానరుని స్థానము హృదయమగును. అతని నుండి నిర్గమించు తేజస్సు వ్యాపించి, స్థానాంతరము బొందుచు, స్వప్న జాగరిత స్థానములను, తద్ద్వారమున నఖిలవిశ్వమును గూడ బొందుచున్నది.

౩౫. ఆకాశమందున్న పరాత్తేజ మేవిధముగా (స్వస్థానమును వీడకనే) సూర్యమండలము నావేశించుచున్నదో, ఆవిధముగానే యది సూర్యమండలమునుండి మనుజుల హృదయమండలము నావేశించు చున్నది. (మూడింటియందు నాకాశమే దానికుపాధి).

౩౬. అంతరిక్షాకాశమును బొందిన మధ్యముని సూత్రాత్మ యందురు, అర్కబింబగతమైన వానిని మహస్సుతో-అనగా తేజస్సుతో-గూడిన తైజసాత్మ యందురు, హృదయము స్థానముగా గొనినవానిని జీవాత్మయందురు. ఈమూడుస్థానములకు పరమమైయున్న శుద్ధాకాశరూపుని శుద్ధాత్మయని స్మరింతురు.

(ప్రాణతేజములు రెండును నవ్యక్తములైయున్నట్టి దంతరిక్షము. దాని తేజశ్శాఖ సూర్యునియందు తైజసాత్మకాగా, ప్రాణశాఖ మానవుని హృదయమందు జీవాత్మయగును).

శ్లో॥ దేహాభిమానీ సర్వోఽపిజీవః పృథగివ స్థితః ।
ఆత్మానుభూతిమాన్సర్వః సతో జీవో నభిద్యతే ॥ 37

శ్లో॥ అన్తరం భగవద్బుద్ధ్యా మన్వానోఽభిన్న మాత్మనః।
య ఉపాస్తే నరస్తస్మిన్ భగవాన్ [illegible] ॥ 38

శ్లో॥ అన్తరే భగవద్బుద్ధిః సత్యరూపా న సంశయః ।
విభిన్నం మన్యతే యస్తు మాత్మానస్తత్ర న ద్రష్టృతా ॥ 39

శ్లో॥ ఆత్మానమేవ మన్వానా అన్తరం య ఉపాసతే ।
ఇహైవాత్మాను భూతిః స్యాత్తేషా మితి విదో విదుః ॥ 40

## 16. హిరణ్మయరూపాధికరణమ్

శ్లో॥ హిరణ్మయం యదనఘం వపుర్మహాత ఆత్మనః ।
తన్మధ్యమస్య విజ్ఞేయం మండలే ప్రతిబింబితమ్ ॥ 41

37. జీవుడు సర్వుడయ్యు, దేహాభిమానియై సర్వరూపునకంటె వేఱైనవానివలెనున్నాడు. ఆత్మానుభూతిని బొందిన జీవుడు (తిరుగ) సర్వుడై సర్వరూపునితో భేదములేక యున్నాడు. (అనగా నితని యభిమానము దేహగతముగాక ఆత్మగతమగును).

38. ఆత్మయే భగవంతుడను బుద్ధితో నెవడాంతర్యామిన చింతించుచు నతని నుపాసించునో, వానియంతరమందా భగవంతుడు ప్రసన్నుడగును.

39. అంతర్యామం దుపాసింపబడు భగవద్బుద్ధి సత్య స్వరూపమగుటలో సంశయములేదు. ఆభగవంతు నెవడాత్మకు భిన్నుడని భావించుచున్నాడో, వానియందా బుద్ధి యసత్యరూపమగును.

40. ఆత్మయే తానను బుద్ధితోనాంతర్యామిన నుపాసించు వారికిహమందే యాత్మానుభూతియగు ననునది పండితులెఱిగినదే. (తానాత్మకంటె వేఱని యాత్మను భగవంతునిగా నుపాసించువారి కంతరమున భగవంతుడు ప్రసన్నుడైనను, జీవాత్మ పరమాత్మాభేదమునకు వేఱుకృషి మిగిలియుండునని భావము).

## 16. హిరణ్మయరూపాధికరణము

41. ఎవడు హిరణ్మయుడనియు, పాప (దుఃఖ) రహితమైన తేజస్సే శరీరముగాగల వాడనియు కీర్తింపబడునో, అతడు సూర్యమండలమందు ప్రతిబింబించిన మధ్యమునియొక్క తేజస్స్వరూపుడని తెలియబడుచున్నాడు. (తైజసాణుమయ భూతాకాశము నంతను బొందిన హిరణ్యగర్భుడే ప్రతిసూర్యబింబముచేతను హిరణ్మయుడనబడుచున్నాడు).

శ్లో॥ సూర్యరూపతయేన్ద్రస్య స్తోత్రం తదుపపద్యతే ।
శివాయ విష్ణురూపాయే త్యాది సంగచ్ఛతే తతః ॥ 42

శ్లో॥ తద్విశాం నయనస్థానే పునశ్చ ప్రతిబింబితమ్ ।
తద్భిన్నమన్యవద్భాతి హృదయాన్తర వర్తినః ॥ 43

శ్లో॥ యద్రూపం ప్రథమం దీప్తే మండలే ప్రతిబింబితమ్ ।
తదేవ మండలద్వారా నయనే ప్రతిబింబితమ్ ॥ 44

శ్లో॥ ఇంద్రమేకే పరే సూర్యం తమాహుర్నయనాశ్రయమ్ ।
ఉభయోరపి సంబంధ స్తస్య తుల్యోహి దృశ్యతే ॥ 45

శ్లో॥ పార్థివేషు శరీరేషు నరాణాం ప్రతిబింబనాత్ ।
పార్థివ జ్యోతిషో వామ్నా తమగ్ని మపరే విదుః ॥ 46

42. సూర్యరూపముగా (అనగా బింబాకృతిగా) ప్రతిబింబించినవాడే యితడని యింద్రస్తోత్రమందుపపాదింపబడెను. 'శివాయ విష్ణురూపాయ...' అను మంత్రమీవిషయము నింకను ధృవపఱచుచున్నది. (బింబరూపుడు హిరణ్మయుడు, బింబాంతరమున హృదయ రూపుడు హిరణ్యగర్భుడు).

43. ఆవిధముగానే నరులయొక్క (విశాం) నయనస్థాన మందారూపము మఱల ప్రతిబింబించుచున్నది. దానికంటె నన్యునివలె హృదయాంతర్వర్తి ప్రకాశించుచున్నాడు.

(ఒకటి దృష్టిస్పర్శచే విషయములను గ్రహించు బింబమనెడి సూక్ష్మోపాధిరూపము. ఇంకొకటి నిరుపాధికము. మొదటిదాత్మయొక్క స్పర్శానుభవరూపము, రెండవది దర్శనానుభవము నిచ్చురూపము).

44. తొలుత సూర్యమండలమందు ప్రతిబింబించిన హిరణ్మయ రూపమేదియో, అదియే సూర్యమండలము ద్వారా నయనమందు ప్రతిబింబించుచున్నది.

45. నయనము నాశ్రయించిన ఆహిరణ్మయరూపుని (అక్షిపురుషుని) కొందఱింద్రుడనుచున్నారు, మఱికొందఱు సూర్యుడనుచున్నారు. ఆయిరువురకును గల నయనాశ్రయ సంబంధమువలన వారు తుల్యులని గోచరమగుచున్నది. (విశ్వాధ్యక్షసోపాధికరూపము సూర్యుని యందు నరుల నయనస్థానమందును గూడ గలదు)

46. పార్థివములైన నరశరీరములందు ప్రతిబింబించుటవలన ఆ యగ్నిరూపుని పార్థివ జ్యోతిర్నామముచే కొందఱు పిలుచుచున్నారు. (సోపాధికరూపమే ప్రతిబింబమనియు,ప్రతిమయనియు పిలువబడును. ఇది నరుల నేత్రస్థానమందు సాక్షియైనట్లే రవిబింబమందును సాక్షియే.)

శ్లో॥ అన్తర స్త్వణిమాపూర్ణో హృదయే యః సమీరితః।
నయనే బింబితా సేయం హిరణ్మయ పుమాకృతిః॥ 47

శ్లో॥ ఛాయామాత్రం ప్రభాషన్తే కేచిదేతంతు చాక్షుషమ్ ।
పృథగన్తః కరణినం పరే ప్రాజ్ఞాః ప్రచక్షతే ॥ 48

శ్లో॥ పృథగన్తః కరణినం వాసిష్ఠో నానుమన్యతే ।
నిషేధా [illegible]స్థ రస్యాస్య సర్వథా శ్రుతిమూర్ధని ॥ 49

శ్లో॥ ఛాయామాత్రం పామరాణాం తదన్య ప్రతిబింబవత్ ।
అన్తర్ద్విదళ చక్రస్థ మైశమన్యత్తు నేత్రగమ్ ॥ 50

శ్లో॥ దృష్టాత్మనాన్తు సిద్ధానాం ప్రతిబింబః స ఐశ్వరః ।
పశ్యత్యఖిల మావిష్టో హృదయాన్తర తేజసా ॥ 51

శ్లో॥ దివ్యం చక్షుస్త దేవాహు రుత్తమం రూపమైశ్వరమ్ ।
స ధన్యః పురుషోలోకే యస్తదావిశ్య పశ్యతి ॥ 52

47. అంతర్యామున హృదయమందేది యల్పరూపమై (అంగుష్ఠ మాత్రమై) యున్నట్లు పూర్వము చెప్పబడెనో, అదియే నయనమందు బింబించి హిరణ్మయపురుషాకృతి యయ్యెను.

48. నయనమందు బింబించిన పురుషాకృతిని కొందఱు ఛాయామాత్రమనుచున్నారు (అనగా నసత్యము, ననిత్యముఅని), మఱికొందఱు పండితులు ప్రత్యేకమైన అంతఃకరణము కలదనుచున్నారు. (చిత్తగుహాయందు బింబించిన ఆత్మకు చిత్తాకాశ మంతఃకరణమగుచున్నట్లే నయనమండలాకాశ మక్షిపురుషునిదృష్టి వ్యాపారమున కంతఃకరణమగునని వీరి భావము)

49. ఇంకొక యంతఃకరణము నిట్లు చెప్పుట వాసిష్ఠునకు సమ్మతము కాదు. ఇంకొక జ్ఞాతను చెప్పుట సర్వోపనిషత్తులందు నిషేధింపబడెను.

50. అన్యమైన యీ నయన ప్రతిబింబము పామరులకు మాత్రమే ఛాయామాత్రముగా నున్నది. ఇతరులకది యాజ్ఞాచక్రమును బొందిన యీశ్వరసంబంధమగు అంతర్నేత్రముగా నున్నది.

51. ఆత్మను దర్శించిన సిద్ధుల కీప్రతిబింబ మీశ్వరసంబంధమైన హృదయాంతర తేజస్సుచే పొందబడి యఖిలమును జూచునట్టిదిగా నున్నది. (ఇదియే సాక్షిత్వము)

52. ఉత్తమమైన ఆ యీశ్వరరూపమునే దివ్యచక్షువందురు. దానియం దీశ్వరతేజస్సుయొక్క యావిష్కరణము నెవడుగాంచునో వాడే యీ లోకమందు ధన్యుడు.

# 17. దేవతాత్రయాధికరణమ్

శ్లో॥ చిద్విభూతి స్త్రిధా ప్రోక్తా సతపవం పరాత్మనః ।
ఇన్ద్రి సూర్యాగ్ని రూపేణ శిష్టస్తు గుణవైభవమ్ ॥ 53

శ్లో॥ విద్యుద్భ్రాశ్యా రవేర్బింబం పార్థివోగ్నిశ్చ తత్త్వతః ।
భౌతికాన్యేవ వస్తూని దేవతాఖ్యా స్త్రయోన్తరాః ॥ 54

శ్లో॥ వైశ్వానరస్య ప్రతిమా పార్థివోగ్ని రుదీరితః ।
మండలాన్తర్గత స్యాహః మండలం ప్రతిమాం బుధాః ॥ 55

శ్లో॥ దృశ్యోఽయం వైద్యుతో వహ్నిః స్పృశ్యోఽయంచ సమీరణః ।
ప్రాణస్య మహతః ప్రాజ్ఞైః ప్రతిమే సమాజే ఉభే ॥ 56

# 17. దేవతాత్రయాధికరణము

53. సత్తైన పరమాత్మయొక్క చిద్విభూతి త్రివిధములై, గుణ వైభవములం దొకదానికంటె నింకొకటి తగ్గుచు, నింద్ర సూర్యాగ్ని రూపములుగా నున్నట్లు చెప్పబడుచున్నది.

54. వైద్యుతాగ్ని రూపముగా నగపడు రవిబింబము తత్త్వముచే పార్థివాగ్ని రూపమగును. వస్తువులన్నియు భౌతికములే కదా! (బింబము వస్తుసంబంధము గనుక భౌతికము—అనగా పార్థివాగ్ని సంబంధము) కనుక వస్తువు యొక్క అంతర్వైభవములే దేవతాత్రయమని పిలువబడుచున్నవి. (ఇంద్ర సూర్యాగ్నులనెడి త్రయము)

55. వైశ్వానరుని ప్రతిమగా పార్థివాగ్ని చెప్పబడుచున్నది. (వైశ్వానరుడనగా నరుల హృదయములందున్న చిత్తేజోరూపమని పూర్వము చెప్పబడెను. దానికి ప్రతిమ—అనగా భౌతికతేజోరూపము—పార్థివాగ్నియని భావము.) మండలాంతర్గతునకు మండలమే ప్రతిమయని—పార్థివాగ్ని రూపమని—చెప్పబడును.

56. మన కంటికగపడు నీ వైద్యుతాగ్ని రూపము, మనస్స్పర్శకు దెలియబడు వాయురూపము యీ రెండింటిని శ్రేష్ఠ ప్రాణముయొక్క సహజప్రతిమలని పండితులనుచున్నారు. (అంతరిక్షాకాశమం దేయగ్నితేజము విశ్వమునకంతకు ప్రాణమగుచున్నదో అది ప్రణవమును నుపాధిగా గొనిన శ్రేష్ఠప్రాణము. దాని భూతకాశ వాయుతత్వములు పఞ్చీకృతద్వయము గావున వానియొక్క స్థూలరూపములుగా మనకింద్రియ గోచరమగు మెఱుపుగాలులు శ్రేష్ఠప్రాణమునకు సహజప్రతిమ లనబడుచున్నవి.)

శ్లో॥ అండపిండోపాధికత్వా త్ప్రణవోపాధి కత్వతః ।
పూజనీయా చిద్విభూతి స్త్రివిధా పరమాత్మనః ॥ 57

శ్లో॥ విదుర్మహాన్త మాత్మాన మండోపాధిక మీశ్వరమ్ ।
అగ్నిం వైశ్వానర మిమం పిండోపాధిం ప్రచక్షతే ॥ 58

శ్లో॥ భణన్తి ప్రణవోపాధి మిన్ద్రం విశ్వోత్తరం బుధాః ।
వదన్తి పరమాత్మానం తమేవ నిరుపాధికమ్ ॥ 59

శ్లో॥ కేచిద్భంగ్యన్తరేణాహుః త్రీనేతానేవ పూరుషాన్ ।
హృత్సూర్యగగనస్థానాన్విధి విష్ణు మహేశ్వరాన్ ॥ 60

57. అండోపాధిని, పిండోపాధిని, ప్రణవోపాధిని బొందుట వలన పరమాత్మయొక్క చిద్విభూతి మూడు విధములుగా పూజనీయ మగుచున్నది. (ఇంద్ర-సూర్య-అగ్ని సోపాధిక దైవముల ద్వారా త్రివిధములుగా పూజింపబడుచున్నదని శ్లేషార్థము.)

58. మహాస్సనబడు ప్రణవము నుపాధిగాగొనిన వాడీశ్వరుడు. అతడే యండోపాధికముచే నగ్నియై, పిండోపాధికముచే వైశ్వానరు డనబడుచున్నాడు. (మొదటిది వైద్యుతాగ్ని లేదా ఐంద్రాగ్ని. రెండవది సౌరాగ్ని, మూడవది వైశ్వానరాగ్ని లేదా పార్థివాగ్ని. ఈమూడును నిరుపాధిక నామములై బ్రహ్మకు నామత్రయము.)

59. ప్రణవము నుపాధిగా గొనిన వాని నింద్రుడనియు పండితులు పిలుచుచున్నారు. నిరుపాధికమైనవానినే విశ్వాతీతమగు పరమాత్మయని చెప్పుదురు.

60. పైని చెప్పబడిన సోపాధికపురుషులను ముగ్గురను కొందఱింకొక భంగిమముగా చెప్పుచున్నారు. హృదయము (పిండ), సూర్యుడు (అండ), గగనము (బ్రహ్మాండ) స్థానములుగా గల వారిని బ్రహ్మ-విష్ణు-మహేశ్వరులనిరి

(గగనమందు ప్రణవముపాధి, సూర్యునియందు మహస్సుపాధి, హృదయమందు ప్రాణముపాధి.)

# చతుర్థః పరిచ్ఛేదః

## 18. ఇతరదేవతాధికరణమ్

శ్లో॥ భౌతికానాన్తు వస్తూనాం దేవతాత్వం యదుచ్యతే ।
కర్మణాంవా గుణానాంవా తత్పరం పరయా భవేత్ ॥ 1

## 19. మతాంతరేణమూర్తిత్రయాధికరణమ్

శ్లో॥ సూర్యం పృథ్వీం శశాంకంచ ప్రాహుర్మూర్తిత్రయం పరే।
సూర్యాత్పృథ్వీ తతశ్చన్ద్రో ఇతి సర్గక్రమో మతః ॥ 2

శ్లో॥ విశ్వరూపో రవి ర్విష్ణుః సత్వోద్రిక్త ఉదాహృతః ।
రజోధిక స్త్వయం లోకో నాభిజన్మా ప్రకీర్త్యతే ॥ 3

శ్లో॥ ప్రేతలోకః శశాంకస్తు తామసో భూతనాయకః ।
ఉదాహరన్తి యం జాతం బ్రహ్మణో ఫాలదేశతః ॥ 4

శ్లో॥ ఏతన్మూర్తిత్రయం జ్ఞేయం బ్రహ్మ విష్ణు హరాహ్వయమ్ ।
మహాత్యోఽమూర్తయోలోకాఃపిండాహ్యల్పాహిమూర్తయః।

# నాల్గవ పరిచ్ఛేదము.

## 18. ఇతరదేవతాధికరణము

1. భౌతికములైన వస్తువులకు జెప్పబడు దేవతాత్వమేది కలదో, అది కర్మల ననుసరించియో గుణముల ననుసరించియో పరం పరానుగతముగా చెప్పబడునది మాత్రమే. (అనగా దీనికి వేదప్రమాణము లేదని భావము,)

## 19. మతాంతరేణమూర్తిత్రయాధికరణము

2. సూర్యుడు, భూమి, చంద్రుడు దేవతామూర్తి త్రయమని పరంపరాచారమును బట్టి కొందఱు చెప్పుచున్నారు. వారి మతము చొప్పున సూర్యునినుండి భూమి, భూమినుండి చంద్రుడు పుట్టినట్లు సృష్టియొక్క క్రమము చెప్పబడుచున్నది.

3. విశ్వరూపుడగు విష్ణుసంబంధమైన సత్వగుణమువలన సంభ వించిన సృష్టికి రవిమండల ముదాహరణ మనియు, విష్ణువుయొక్క నాభినుండి జనించిన బ్రహ్మసంబధమైన రజోగుణముచే సంభవించిన సృష్టికి భూమండలముదాహరణ మనియు చెప్పవడుచున్నది.

4. బ్రహ్మయొక్క ఫాలభాగమునుండి జనించిన భూతనాయ కుడగు రుద్రసంబంధమైన తమోగుణమువలన సంభవించిన సృష్టికి ప్రేతలోకమనబడు చంద్రుడుదాహరణ మనియు చెప్పబడును.

5. బ్రహ్మ విష్ణు రుద్రులనబడు మూర్తిత్రయమీ మతాంతర ముచే నెట్లు తెలియబడుచున్నదనగా, విశాలములైన లోకములవలన నాకారమూర్తులగుచు, పిండరూపములం దల్పమూర్తులగుచున్నారు.

శ్లో॥ మూర్తిత్రయాన్తరా జ్ఞేయాః ప్రసిద్ధాః పురుషాస్త్రియః ।
వ్యాహృతి త్రితయం త్వేషాం మతే భూచన్ద్రభానుషు ॥ 6

## 20. ఉభయలింగాధికరణమ్

శ్లో॥ భోక్తృత్వమపి భోగ్యత్వం లోకానాం సంప్రదృశ్యతే ।
భునక్తి సూర్యః పృథివీం భుజ్యతే శీతరశ్మినా ॥ 7

శ్లో॥ భునక్తి పృథివీ చన్ద్రం తస్మాదుభయ లింగతా ।
త్రయాణామపి లోకానాం తద్రహస్యం విదో విదుః ॥ 8

శ్లో॥ అసౌ విభాకరశ్చండీ పృథివీ కమలామతా ।
సోమః సరస్వతీదేవీ భోగ్యత్వే వ్యవహారతః ॥ 9

శ్లో॥ తన్త్రై సహోదరద్వంద్వ త్రితయం యదుదీరితమ్ ।
ఏకైక స్యోభయాత్మత్వం తత్ర జ్ఞేయం మనీషిభిః ॥ 10

శ్లో॥ స్త్రీరూపతా యథా పుంసాం స్త్రీణాం పుంరూపతా తథా ।
తన్త్రోదితా సమన్వేతి లింగ ద్వితయ సంగతేః ॥ 11

6. వ్యాహృతిచే త్రితయమైన భూచంద్ర భాను లందంతర్యా ర్తులై యీ ముగ్గురు ప్రసిద్ధపురుషులు వేరొక మూర్తిత్రియముగ నున్నట్లీ మతమునుండి తెలియుచున్నది.

## 20. ఉభయలింగాధికరణము

7. లోకములకు భోగ్యత్వము, భోక్తృత్వము కూడ ప్రదర్శి తమగుచున్నది. సూర్యుడు భూమిని భుజించుచున్నాడు, తాను చంద్రునిచే భుజింపబడుచున్నాడు.

8. భూమి చంద్రుని భుజించుచున్నది. ఆకారణమువలన పండితులుభయలింగముల తోడను (భోక్తృత్వ భోగ్యత్వ లింగముల రెండింటి తోడను) లోకత్రియ రహస్యము నెఱిగించుచున్నారు.

9. ఇట్లే భోగ్యత్వ వ్యవహారముచే సూర్యుని చండియనియు, భూమిని లక్ష్మియనియు, చంద్రుని సరస్వతియనియు భావించుట కలదు.

10. తంత్రశాస్త్ర మందీముల్లోకములకు గల సహోదర ద్వంద్వమేది చెప్పబడునో, అది వానిలో నొక్కొక్క లోకమునకునున్న యుభయ ఆత్మత్వమని (భోగ్య భోక్తృ రూపము లన్యోన్యములని) విద్వాంసు లెఱుగుచున్నారు.

11. పురుషులకు స్త్రీలెట్లు భోగ్యలింగములో, స్త్రీలకు పురుషులును నట్లేయను విషయము తంత్రశాస్త్రమందు చెప్పబడిన లింగ ద్వితయసంగతివలన సమన్వయమగుచున్నది.

శ్లో॥ ఏవం త్రయాణాం ద్వైవిధ్యా ల్లోకానాం షట్స్వరూపతా ।
తత్ప్రోదితా సమన్వేతి లింగద్వితయ సంగతేః ॥ 12

శ్లో॥ భోక్తా సూర్యోహరిర్నామ భునక్తి పృథివీం రమామ్ ।
భోక్తా సోమో హరోనామ భుంక్తే చండీమివాత్మికామ్ ॥ 13

శ్లో॥ అయం లోకో విధిర్నామ భోక్తా భుంక్తే సరస్వతీమ్ ।
ధాత్రీం పీయూష సరసాం చన్ద్రమండల రూపిణీమ్ ॥ 14

## 21. మతాంతరగౌణత్వాధికరణమ్

శ్లో॥ త్రయాణా మిహ గోళానాం భూభాను తుహినత్విషామ్ ।
గుణతః స్యాదుభయథా త్రిమూర్తిత్వ ప్రకల్పనమ్ ॥ 15

శ్లో॥ నిత్యం చలన శీలాస్తే యద్యపి ప్రాణినస్త్రయః ।
పృథగన్తః కరణినో నవేత్యత్రతు సంశయః ॥ 16

## 22. తృతీయమతేమూర్తిత్రయాధికరణమ్

శ్లో॥ ఉద్గీథః పురుషో భానౌ ప్రథమః పురుషః శ్రుతౌ ।
శశాంకే ప్రథమః ప్రేతో మహాన్త స్తేతు వస్తుతః ॥ 17

12. ఇట్టి ద్వైవిధ్యముచేతనే ముల్లోకముల నాలు స్వరూప ములుగా (బ్రహ్మ విష్ణు రుద్రులు, వారి భార్యలు) చెప్పినట్లును తంత్ర శాస్త్రోదిత లింగద్వితయములవల్ల సమన్వయమగును.

13. లక్ష్మీనామముగల భూమిని భుజించు సూర్యునకు విష్ణు నామము, చండీయాత్మికమగు సూర్యుని భుజించు చంద్రునకు శివ నామము.

14. రసముల కలయికచే సరస్వతీ నామముగల్గిన చంద్రమండల పీయూషరూపిణిని భోక్తవలె భుజించుచున్న యీ భూమికి బ్రహ్మ నామము ప్రసిద్ధములయ్యెను. (ఈ లింగకల్పన మంతయు కర్మననుసరించి చేసినట్లు స్పష్టము.)

## 21. మతాంతరగౌణత్వాధికరణము

15. ఇక్కడ గుణముల ననుసరించి సూర్యభూచంద్రు లనెడి మూడు గోళముల కుభయపక్ష త్రిమూర్తిత్వము (అనగా భోక్తృ భోగ్యపక్షముల రెండింటియందు) కల్పింపబడు చున్నది.

16. ఆ మూడుగోళములు నిత్యచలన గుణముచే ప్రాణవంతములై యున్నను ప్రత్యేకమైన అంతఃకరణములు గలవి యగునా కాదా యను సంశయమును బొందించుచున్నవి. (కనుక గుణమునుబట్టి భోక్తృత్వలింగ మీ మూడింటికి సంశయాస్పదమని భావము).

## 22. తృతీయమతముచేమూర్తిత్రయాధికరణము

17. సూర్యునియందుద్గీథ పురుషుడు, భూమియందు తొలుత బుట్టిన పురుషుడు, చంద్రుని బొందిన తొలిప్రేత-యీ ముగ్గురు వస్తుభావములచే శ్రేష్ఠులగుచున్నారు. (అనగా మూర్తిత్రయము)

శ్లో॥ తేషామపి త్రిమూర్తిత్వ కల్పనాదృశ్యతే క్వచిత్ ।
విదుషాం కల్పనేతేషాం నైకస్యోభయ లింగతా ॥ 18

శ్లో॥ న భిదా విష్ణు విషయే పక్షయోరాదిమాన్త్యయోః ।
తృతీయే నియతైకత్ర బ్రహ్మ సంజ్ఞా శరీరిణి ॥

శ్లో॥ యథోద్దిష్టో భవత్యాత్మా సూర్యమండలవాసినామ్ ।
పితామహస్తథాత్మాస్యా ద్వ్యోమ మండలవాసినామ్ ॥ 20

శ్లో॥ తస్మాన్నకాచన భిదా పక్షయోరాది మాన్త్యయోః ।
ఉక్తి భంగీ భిదైవైకా విషయేపి ప్రజాపతేః ॥ 21

శ్లో॥ ఆద్యేవ పక్షే తృతీయస్య పక్షస్యతు మహేశ్వరః ।
మహేశ్వరాస్త్రయ స్తృతీయేతు రుద్రేశ్వర సదాశివాః ॥ 22

శ్లో॥ నాయకః పితృలోకస్య నామతో రుద్ర ఉచ్యతే ।
ఈశ్వరో వ్యోమలోకస్య పరమాత్మా సదాశివః ॥ 23

18. ఈవిధముగా గోచరించుచున్న నోకావోక త్రిమూర్తిత్వ కల్పనముభయలింగముల కొఱకు నిదివఱకు చెప్పబడిన పండిత కల్పనముతో నేకీభవించుటలేదు,

19. ఆదిమాన్త్య మతపక్షములందు విష్ణు విషయములో భేదములేదు. ఎందువల్లననగా మొదటిపక్షములో నియమింపబడిన భోగ్యలింగమే మూడవపక్షములో బ్రహ్మ సంజ్ఞయగు నుద్గీథ మనబడు శరీరిణి (అశరీరిణి యనియు పదచ్ఛేదము చేయవచ్చును).

20. సూర్యమండలవాసి కేవిధముగా నుద్గీథము ఆత్మయగుచున్నదో ఆవిధముగానే భూమండలవాసికిని బ్రహ్మ ఆత్మయగుచున్నాడు.

21. అందువలన తొలి తుది పక్షములం దించుకైనను భేదము లేదు. ప్రజాపతియైన బ్రహ్మవిషయమందును మాటచమత్కార మొకటియే వ్యత్యాసము. (భూమండలవాసి తొలిమతములో ప్రజాపతి యనబడినవాడే తుదిమతములో తొలి పురుషుడనబడెను.)

22. తొలిమతముయొక్క హారుడే తృతీయ మతముయొక్క యముడు (ప్రథమప్రేత). సదాశివ–యీశ్వర–రుద్ర నామకులైన ముగ్గురు హారులలో రుద్రుడనబడు మూడవ హారుడేయముడగును.

23. పితృలోక నాయకుని రుద్రనామముతోడను, వ్యోమలోక నాయకుని యీశ్వర నామముతోడను, పరమాత్మను సదాశివ నామముతోడను పిలుచుచున్నారు. (వీరే హారత్రయము)

## 23. చతుర్వ్యూహాధికరణమ్

శ్లో॥ సదాశివం కేపి నామ్నా వాసుదేవం ప్రచక్షతే ।
సంకర్షణంచ ప్రద్యుమ్నం పురుషౌ మధ్యమోత్తమౌ । 24

శ్లో॥ పార్థివస్యానిరుద్ధాఖ్యా మతే తేషాం విపశ్చితామ్ ।
ఆద్యపక్ష ఇవాత్రాపి నోల్లేఖః పితృభూపతేః ॥ 25

# పంచమః పరిచ్ఛేదః

## 24. శ్రేష్ఠాధికరణమ్

శ్లో॥ శ్రేష్ఠం ప్రాణ మవిజ్ఞాయ జ్ఞాయతేనైవ కించన ।
ఆత్మనశ్చ శరీరస్య స మధ్యస్థో విరాజతే ॥ 1

# 23. చతుర్వ్యూహాధికరణము

24. కొందఱు సదాశివుడైన పరమాత్మ స్వరూపుని వాసుదేవుడనుచు, మధ్యమపురుషుని సంకర్షణుడనియు, ఉత్తమపురుషుని ప్రద్యుమ్నుడనియు పిలుచుచున్నారు.

25. ఈ విద్వాంసుల మతము చొప్పున పృథ్వీసంబంధముచే ననిరుద్ధుడైన వాడు మొదటి మతమందు చెప్పబడిన పృథ్వీసంబంధ పితామహుడు (బ్రహ్మ) మాత్రము కాడు.

---

# అయిదవ పరిచ్ఛేదము.

---

# 24. శ్రేష్ఠాధికరణము

1. శ్రేష్ఠప్రాణము నెఱుగనివారికాత్మ కొంచెమైనను తెలియబడదు. ఆ శ్రేష్ఠప్రాణమాత్మకును శరీరమునకును నడుమ విరాజిల్లుచుండును.

(విశ్వావ్యక్తమున కుపాధియైన అంతరిక్షము వాయువనబడు శ్రేష్ఠప్రాణద్రవ్యమని పూర్వము చెప్పబడెను. దానియంశయే మానవులందును నాత్మకుపాధియై, యహంకారవశమున జీవరూప మగుచున్నందున శరీరమునకు నాత్మకు నడుమను విరాజిల్లుచున్నట్లు చెప్పబడెను. ఇది శరీరమంతటను అణుత్రయముద్వారా వ్యాపించి, శరీరమునకు నాత్మకు గ్రంథియగుచున్నది.)

శ్లో॥ శరీరమాత్మనః శ్రేష్ఠః శరీరస్యతు సోఽన్తరః ।
అతిలంఘ్యత మాత్మానం ప్రదర్శయితుం క్షమః ॥ 2

శ్లో॥ జీవస్యోపాధి రధ్యాత్మం ప్రాణోఽయం సర్వభూతభృత్ ।
భాగే భూతరసే పాకా దణిష్ఠేహా మణుర్మితః ॥ 3

శ్లో॥ ఈశ్వరే ధర్మభూతోయం శరీరే ధర్మితా మితః ।
అహమిత్యభిమానేన యద్భాత్యత్ర విభిన్నవత్ ॥ 4

శ్లో॥ మాత్మస్థూలేఽస్య శాఖేద్వే విద్యుచ్ఛక్తి సమీరవత్ ।
తత్రాద్యా జ్ఞానశక్తిః స్యా త్క్రియాశక్తి రనన్తరా ॥ 5

2. శ్రేష్ఠప్రాణమాత్మకు శరీరమగుచు, మనశరీరముల కంత శ్శరీరమైయున్నది. అట్టిదాని నతిక్రమించి యాత్మను దర్శించుట యెవరికి శక్యమగును? (అనగా శ్రేష్ఠప్రాణము నెఱుగకుండ నాత్మ నెఱుగజాలమని భావము).

3. బ్రహ్మాండమందు సర్వభూతములను భరించుచున్న శ్రేష్ఠ ప్రాణమధ్యాత్మమందు (అనగా వ్యష్టియందు, జీవున కుపాధియగు చున్నది.) మనశరీరములో భూతరసమందు పాకముచే పరిమితమగు చున్న మిగులసూక్ష్మమైన అప్ అణుభాగమెక్కడ (చిత్తమెక్కడ) ఉండునో అక్కడ దాని (గుహ) యందు శ్రేష్ఠప్రాణము జీవునకుపాధి యగుచున్నది.

('అహమ్మహ' మ్మని యాత్మను ప్రచురించు చైతన్యలక్షణమంత రిక్షమందు పూర్వము చెప్పబడెను. దీనినే యాత్మాభిమాన లక్షణమం దురు. విశ్వమునధిష్ఠించిన యీశ్వరునియందీలక్షణ మాత్మపరమై యుండ, జీవునియందుపాధిపరమైయున్నది. దానివలన నుపాధిధర్మమై యున్న శ్రేష్ఠప్రాణ మాత్మవలె ధర్మిత్వ మొందుచున్నది).

4. ఈశ్వరునియందు ధర్మమైయున్న ఆశ్రేష్ఠప్రాణము మన యందహంకరించుచు ధర్మిగా (కర్తగా) వర్తించుచున్నది. 'అహమ్మహ' మ్మను నభిమాన మెక్కడ భాసించుచున్నదో, అక్కడనే శ్రేష్ఠప్రాణ మునకీ విభేదము సంభవించుచున్నది. (అనగా చిత్తగుహాయందని భావము).

5. ఆశ్రేష్ఠ ప్రాణమునకు విద్యుచ్ఛక్తి సమీరములవలె సూత్మ స్థానములైన రెండుశాఖలు మనయందున్నవి. వానిలో మొదటిది జ్ఞానశక్తి, రెండవది క్రియాశక్తి యగుచున్నవి. (ఈరెండును శ్రేష్ఠ

శ్లో॥ జ్ఞానేంద్రియాణి ప్రథమా విభూతి ర్మనసా సహ ।
కర్మేంద్రియాణి ద్వపరా విభూతిః సహసా సహ॥ 6

శ్లో॥ శ్వాస మాత్రంతు యః ప్రాణం వేద దేహస్య ధారకమ్ ।
స్థూలశాఖైక దేశం న వేదకృత్స్నం సహామరః ॥ 7

శ్లో॥ సర్వప్రాణాత్మకః శ్రేష్ఠః ప్రాణ ఏవం ప్రదర్శితః ।
తమిమం తత్త్వతో జ్ఞాత్వా సర్వం జ్ఞాస్యతి తత్త్వతః ॥ 8

## 25. మనోధికరణమ్

శ్లో॥ హృదయా దాశిరో నాడీ సుషుమ్నానామ నామతః ।
జ్ఞానతేజో వహాస్త్యస్తి ప్రాణస్యకిల దీప్యతః ॥ 9

ప్రాణమునుండి వెడలిన ఆత్మశక్తి యొక్క శాఖలేయైనను వీనియందు శ్రేష్ఠప్రాణము కర్తృత్వమును వహించుట విలక్షణము).

6. మనస్సుతోగూడిన జ్ఞానేంద్రియముల విభూతి మొదటిదైన జ్ఞానశక్తియగును, ప్రాణముతోగూడిన కర్మేంద్రియముల విభూతి రెండవదియైన క్రియాశక్తియగును. (ఈరెండును వృత్తిసంబంధములని యెఱుగవలెను).

7. దేహధారకమగు శ్రేష్ఠప్రాణము, శ్వాసమాత్రమగు స్థూలప్రాణము అనురెండు నొక్కటేయని యెవడనుకొనునో, వాడు పామరుడు, పూర్తిగా తెలిసినవాడుకాడు.

8. ఈవిధముగా శ్రేష్ఠప్రాణము సర్వప్రాణాత్మకమని ప్రదర్శింపబడెను. (అనగా వృత్తిరూపములైన ప్రాణము, అపానము, వ్యానము, ఉదానము, సమానములనెడి పంచవిధప్రాణ (వాయు) ముల కాత్మవంటిది. కనుకనే శరీరము నాశ్రయించియున్న యీ వృత్తిరూపములు శ్రేష్ఠప్రాణము శరీరమున ప్రవేశించినప్పు డాత్మ లాభమును బొందుచు, నది శరీరమును వీడినంతనే చైతన్యమును గోల్పోవుచున్నవి.) అట్టి దీని తత్త్వమునెఱిగినవాడు సర్వము నెఱిగినవాడగును.

## 25. మనోధికరణము

9. హృదయమునుండి శిరస్సువఱకు వ్యాపించిన 'సుషుమ్న' యను ప్రసిద్ధనామముగల నాడి శ్రేష్ఠప్రాణముయొక్క జ్ఞానతేజమును వహించుచు ప్రకాశించుచున్నది.

శ్లో॥ అన్నసారమయం సూక్ష్మం శీర్షే కిమపి విద్యతే ।
ప్రాణతేజ స్తు బావిశ్య మనోభవతి నామతః ॥ 10

శ్లో॥ ప్రభా జలజమిత్రస్య యథా ప్రాప్యేన్దు మండలమ్ ।
శీర్ష స్థానంప్రపద్యైవం శీతాస్యా త్ప్రాణ దీధితిః ॥ 11

(హృదయమనగా చిత్తగుహాయందు శ్రేష్ఠప్రాణమునకాత్మచైత న్యమునిచ్చు నాయతనము. దీనికే దహరాకాశమనియు, చిదాకాశ మనియు, పరమాకాశమనియు వివిధనామములున్నవి. ఇది యిచ్చు చిత్తేజము శ్రేష్ఠప్రాణయుతమై పురోభాగమందున్న సుషుమ్నద్వారా శిరస్సునందు ఆజ్ఞాచక్రమును బొంది, యందుండి సహస్రారమును, పిమ్మట శరీరమును బొందుచున్నది. హృదయమునుండి సహస్రారము వఱకు నిది కేవల చిల్లక్షణమై బుద్ధియనియు, జ్ఞానతేజమనియు వ్యవహ రింపబడుచున్నది. ఆత్మస్మృతి రూపమిదియే యగును. దీనిని వహించు సుషుమ్నానాడీభాగము నమృతనాడి యందురు.)

10. అన్న సారమయమైన (అనగా పార్థివతత్త్వ సారముగల) సూక్ష్మ భూతమొకటి (దీనినే యన్నమయాణు భూతాకాశమందురు) శిర స్సునందున్నది. దానిని శ్రేష్ఠప్రాణ తేజమావేశించి మనస్సను పేరుగల దగు చున్నది. (ఇది శరీరగత ప్రాణమనబడు భూతాకాశము యొక్క వృత్త్యంశ)

11. కమలబాంధవుడైన సూర్యుని ప్రభ చంద్రునిబొంది యెట్లు శీతలమగుచున్నదో, అట్లే శ్రేష్ఠ ప్రాణముయొక్క తేజము శీర్ష స్థాన మును బొంది శీతలమగుచున్నది.

(పృథ్వియొక్క సారభూతమైన చంద్రునివలె ధరయను నామాం తరముగల మెదడును బొందిన అన్నసారమయాణు భూతమున్నది. మెదడునందు సహస్రార కమలమువలె శ్రేష్ఠప్రాణ తేజము వ్యాపించి సూర్యుని ప్రభను బోలియుండును. ఆప్రభ ప్రభుత్వతాపము గలదియై శరీరగత తమస్సులను నశింపజేయుచు ననుభవములను నాడులద్వారా శిరస్సునుండి శాసించునట్లుండును. కాని యది యన్నసార భూతమును బొందినప్పుడు చంద్రుని బొందిన సూర్యప్రభవలె శీతలమగుట వలన

శ్లో॥ శరీరం సకలం యాతి మనసః సైవ దీధితిః ।
సుఖ దుఃఖాత్మికాః సర్వాః జ్ఞాయన్తే వేదనాస్తయా ॥ 12

తాపము లేనిదగుచున్నను, తమస్సులను నశింపజేయు సామర్థ్యమందు క్షీణతబొందుట గమనింపవలసిన విషయము. కావుననే, యన్నసార ఘాతమును బొంది జ్ఞానేంద్రియ వ్యాపారమును సల్పు మనస్సనెడికాంతి సుఖదుఃఖాత్మికమని తరువాత శ్లోకముచే చెప్పబడుచున్నది.)

12. మనస్సుయొక్క ఆ కాంతి శరీరమునంతను పిదపబొంది ద్వంద్వములగు సుఖదుఃఖాత్మిక వేదనలకు కారణమగుచున్నట్లు తెలియ బడుచున్నది.

(మనస్సుకాంతి యన్నసార ఘాతమునుండి ప్రతిఫలించినది. కావున చిజ్జడాత్మక మనబడును. ఈ యన్నసార ఘాతము జడశరీరము యొక్క సూక్ష్మద్రవ్యస్థితి యైనందున దీనినుండి ప్రతిఫలించిన మనస్సునే శరీరమునుండి ప్రతిఫలించునట్లుగా వచింతురు. సహస్రారగతమైన ఈ శీతలరశ్మినే సహస్రార చంద్రకళయని పిలుతురు. శిరస్సునందీ చంద్రకళ భౌతికమైయున్నను, హృదయమందు దీనితత్త్వము నిత్యపూర్ణచంద్ర కళాత్మకమై యున్నట్లు పూర్వము చెప్పబడెను. కనుకనే మనస్సు యొక్క జనితస్థలము తత్త్వముచే హృదయమందే యని భగవాన్ శ్రీరమణమహర్షి యొక్క సిద్ధాంతము. ధాత్వర్థముచే మనస్సే యభి మాన మగుచున్నది. కనుక, మూలమందు చిత్తైయున్న ధర్మమే శ్రేష్ఠ ప్రాణమందాత్మ ప్రచురాభిమానముచే తపశ్శక్తియగుచు, శిరస్సునందు వృత్తితాదాత్మ్యముచే మనస్సగుచున్నదని యెఱుగవలెను. అట్టి యీ మనస్సే కర్మవృత్తివాసనల యందభిమానము కల్పించుచు వానిచే జీవు నకు బంధమును గూర్చుచున్నది గావున మనస్సును తపస్సుగా మార్చు టయే సర్వకర్మబంధ నివారణమున కుపాయమని చెప్పబడును. 'మన యేవ మనుష్యాణాం కారణం బంధమోక్షయో' అను వాక్యార్థము నా విధముగా గ్రహించవలెను.

శ్లో॥ విషయాణా మనుభవాః సంకల్పాశ్చ పృథగ్విధాః ।
సంభవన్తి మనస్యేవ విమర్శః సంభవే స్మృతా ॥ 13

శ్లో॥ నిర్గతా దీధితిః ప్రాణా దప్రాప్తా మస్తక స్థలమ్ ।
మధ్యే నాడీగతా సూత్మ్రా మతి రిత్యభిధీయతే ॥ 14

శ్లో॥ స్థానం ప్రాణస్య హృదయం తచ్చిత్త మితిచోచ్యతే ।
ద్వాభ్యాం పదాభ్యామేతాభ్యాం మనశ్చ క్వచిదీర్యతే ॥ 15

శ్లో॥ మూలవృత్తి రహంకారః ప్రాణస్య పరికీర్త్యతే ।
అప్రాప్తాయాంచ మూర్ధానం ప్రాణభా యాం న విద్యతే ॥ 16

13. వేఱ్వేఱు విషయానుభవములు, సంకల్పములు కూడ మనస్సునందే పుట్టుచున్నవి. వివేచనము మాత్రము బుద్ధియందు సంభవించుచున్నది.

14. శ్రేష్ఠప్రాణమునుండి నిర్గమించిన జ్ఞానతేజము శిరస్సును బొందక, మధ్యస్థమైయున్న సూక్ష్మనాడియందు మాత్రమున్నప్పుడది బుద్ధియను పేరుతో పిలువబడుచున్నది.

15. శ్రేష్ఠప్రాణముయొక్క స్థానము హృదయము (అనగా పిండ హృదయముకాదు. రెండు స్తనములకు నడుమ రొమ్మునకు కుడివైపున రెండువ్రేళ్ళ దూరమున నుండు దహరమను పేరుగల సూక్ష్మహృదయమిది. 'అహమ్మహ' మ్మను నాదజ్ఞాన స్ఫూర్తులకిది ఆయతనమగుచు బ్రహ్మకు స్వరూపముగా నెంచబడుచున్నందున నిది యాత్మయొక్క చిత్తపోరూప మనదగును.) కొందఱు పండితులీ హృదయమునే చిత్తమనుచున్నారు. ఇట్లే విచక్షణ మెఱుగని మఱి కొందఱీ హృదయ చిత్తములను రెండింటిని మనస్సను పదముచే వ్యవహరించుచున్నారు.

(హృదయము వేఱు, చిత్తమువేఱు, మనస్సువేఱు అని యెఱుగవలెను. కవులయొక్క పదధోరణివలన నర్థవ్యత్యాసములు శూన్యమైన విషయమున కిది యుదాహరణము).

16. శ్రేష్ఠప్రాణముయొక్క మూలవృత్తి (అనగా ప్రథమవృత్తి) నహంకారమందురు. అది శిరస్సును బొందని శ్రేష్ఠప్రాణతేజమందు తెలియబడుచున్నది. (అనగా నమృతనాడియందు స్ఫురణరూపమున అని భావము).

శ్లో॥ ప్రజ్ఞాగతే త్వహంకారే జీవో జ్ఞానమయో భవేత్ ।
క్రియామయః శ్వాసగతే దేహమానీ మనోగతే ॥ 17

శ్లో॥ అన్నసారమయత్వేన మనః స్థానస్య తత్త్వతః ।
మనోగతే త్వహంకారే జీవో న్నమయవద్భవేత్ ॥ 18

శ్లో॥ య ఏవం మనసస్తత్త్వం చిత్తాహంకారయోరపి ।
ప్రజ్ఞాయాశ్చ విజానాతి సోన్తఃకరణ తత్త్వవిత్ ॥ 19

శ్లో॥ ప్రాణోఽధిదైవతం శక్రో విజ్ఞానం పునరుత్తమః ।
మనోఽధిదైవతం సోమో హృదయం కముదీర్యతే ॥ 20

17. ఆ యహంకారము కేవల బుద్ధిగతమైనప్పుడు జీవుడు విజ్ఞానమయు డగుచున్నాడు, శ్వాసరూప ప్రాణగతమైనప్పుడు క్రియామయుడగు చున్నాడు, మనోగతమైనప్పుడు దేహాభిమాని యగుచున్నాడు. (జీవు 'డహం' స్ఫూర్తిరూపుడు 'అహం' వృత్తిరూపుడు, 'అహం' భావరూపుడు అని విజ్ఞానమయ, ప్రాణమయ, మనోమయ కోశములందు క్రమముగా వ్యవహరింపబడు చున్నాడు. తత్త్వమువలన నతడానంద స్వరూపుడే.)

18. వస్తుతత్త్వముచే మనస్సుయొక్క స్థాన మన్నసారము యగును. అందువలన అహంకారము మనోగతమైనచో జీవుడన్నమయు డగుచున్నాడు. (అన్నమయకోశ మిదియే)

19. ఎవడీ విధముగా మనస్సు, బుద్ధి, చిత్తాహంకారము లనెడి నాల్గు తత్త్వములను దెలియుచున్నాడో, వాడే యంతఃకరణతత్త్వము నెఱిగినవాడగును.

(అంతఃకరణ మనునది యొక్కటియే కాని నాల్గుకావు. ఈనాలు దాని వ్యవహార విభూతులు.)

20. అధిదైవత తత్త్వముచే ప్రాణరూప మింద్రుడనియు, కేవల బుద్ధిరూపు డుత్తముడనియు, శుద్ధమనస్సు సోముడనియు, హృదయ రూపుడు బ్రహ్మయనియు చెప్పబడును.

(హృదయరూపము నిరుపాధికము, శ్రేష్ఠప్రాణ రూపము సోపాధికము. అహంస్ఫూర్తులనిచ్చు బుద్ధిశాఖ సూర్యునియందువలె నుత్తముని రూపమును వహించుచున్నది. దేహాభిమానమును వీడిన శుద్ధమనస్సు బుద్ధిప్రాణ వృత్తుల కలయికయై (అనగా జ్ఞాన క్రియాశాఖల కలయికయై) సోముడగుచున్నాడు.అనగా మృతస్వభావముగల దేహమునందు,

శ్లో॥ స్థూలాత్క్రియావతః ప్రాణ శాఖా భేదాన్మనః పరమ్ ।
సూక్ష్మః ప్రజ్ఞామయః ప్రాణ శాఖా భేద స్తతః పరః ॥ 21

## 26. వాగధికరణమ్

శ్లో॥ అణుతేజోమయం కించి న్మూలాధారే విరాజతే ।
ఊర్మిః శబ్దమయీ తస్య గాయత్రీవాగుదాహృతా ॥ 22

సంకల్పవృత్తులందుగూడ నభిమాన రాహిత్యముచే నమృత స్వరూప మును బొందిన మనస్తేజమని భావము.)

21. క్రియను బొంది క్రియావంతమైనప్రాణశాఖ (అనగా శ్వాస రూపమైన ప్రాణము) స్థూల భేదమువలన మనోగతమగుచున్నది. బుద్ధిని బొంది బుద్ధిమయమైనప్పుడా ప్రాణశాఖ సూక్ష్మభేదమువలన మనస్సు కంటె వేఱుగానున్నది (ఇదియే చిత్తము)

## 26. వాగధికరణము

22. తైజసాణుమయమైన యేకానేకశక్తి మూలాధార మందు విరాజిల్లుచున్నది. దానియొక్క తరంగము శబ్దమయమై గాయత్రీవాక్కు నుదాహరించుచున్నది.

(గాయత్రీ వాక్కనగా సూర్యునియందుండు నుద్గీథపురుషుని వాక్కు. ఇదియే ప్రణవము. అణుత్రయముచే నిర్మింపబడిన శరీరమందవ్యా ణుభాగమైన చిత్తమందు శ్రేష్ఠప్రాణ మావేశించునని పూర్వాధికరణ ములో చెప్పబడినను, చిత్తమాణుభూతముకంటెను సూక్ష్మమై దాని నంతరమున శిఖచే బొందియున్న తైజసాణుభూతముతోడనే శ్రేష్ఠ ప్రాణ ప్రథమసంపర్కమును మనశరీరమందూహింపదగును. తైజసాణు భూతమే సుషుమ్నయందు వ్యాపించి శ్రేష్ఠప్రాణ తేజమును వహించు చున్నది. ఈసుషుమ్న మనశరీరమునకు పశ్చాత్పురో భాగములందు వ్యాపించి, పురోభాగమందు సూక్ష్మమై కేవలముగను, పశ్చాద్భాగమంది డాపింగళనాడులతో గూడుటవల్ల స్థూలముగనునున్నది. అందువల్ల శ్రేష్ఠ ప్రాణశక్తి శాఖలు రెండింటిలో జ్ఞానశాఖను వహించు సుషుమ్న పురో భాగమందును, క్రియాశాఖను (దీనినే శబ్దయుత ప్రాణశాఖయందురు) వహించునది పశ్చాద్భాగమందును నున్నట్లూహించవలెను. మొదటి శాఖ పూర్వాధికరణములో చెప్పబడెను గనుక రెండవది యీఅధికరణ మందు ప్రసంగింపబడుచున్నది)

శ్లో॥ యావద్ధృదయ మాధారా చ్ఛబ్దరూపైవ కేవలమ్ ।
ప్రజ్ఞయానుగృహీతా సా తతో వాక్యమయీ భవేత్ ॥ 23

శ్లో॥ ఆధారస్థా పరావాక్స్యా త్పశ్యన్తీ ప్రజ్ఞయాన్వితా ।
ఉచ్చారితా వైఖరీ స్యా న్మధ్యమాకాశ చారిణీ ॥ 24

శ్లో॥ బ్రహ్మాండే యావదస్తీహ హృది తావచ్చ విద్యతే ।
వ్యష్టేరమభవో యావాం స్తతో మనసి సాధికమ్ ॥ 25

23. ఆధారచక్రమునుండి హృదయము వఱకు కేవల శబ్ద రూపమైయున్న ఆశక్తి తరంగము హృదయమందు (అనగా హృదయగత చిత్తమందు) బుద్ధిచే ననుగ్రహింపబడి పిమ్మట వాక్యమయి యగుచున్నది.

(శ్రేష్ఠప్రాణతేజము తైజసాణుఘాతమును బొంది సూక్ష్మమైన బుద్ధిశాఖ, స్థూలమైన ప్రాణశాఖ యైనట్లు చెప్పబడెను. ఈరెంటిను చిత్తమను నప్యాణు వృత్తిఘాతమును బొంది యక్కడ మఱల కలియుచున్నవి. సకలవృత్తుల కాస్పదమగు చిత్తము మూలవృత్తియైనను, నితరవృత్తులు నిరోధింపబడినప్పుడు నిస్తరంగ సముద్రమువలె నుండును. అట్టి యీచిత్తమన్ని వృత్తుల నెఱుగునదియై, నిశ్చలత్వముచే నవ్యక్త శబ్దరూపము నెఱిగించుచున్నది. దీనిని బొందిన కేవల శబ్దరూప తరంగము వాక్యమయ మగుచున్నట్లు చెప్పబడెను. అనగా స్పందగుణ ప్రవృద్ధిచే వికృతి వాక్యమయ మగుచున్నను, స్వయముగా ప్రకృతి వాక్యరూపమున నున్నదని భావము. ప్రకృతిరూపమైన ఆవాక్కే పశ్యంతీ వాక్కనబడును. దిగువశ్లోకము చూడుడు).

24. ఆధారచక్రమందు స్థితమైనప్పు డది పరావాక్కగుచు, ప్రజ్ఞతోగూడినప్పుడు పశ్యంతీ వాక్కగుచు, భూతాకాశ సంచారిణియై (శ్వాసవాయు రూపమున కన్వయించుకొనుట సమంజసము-అనగా నిడాపింగళములచే బొందబడి లోవెలి సంచారమొనర్చునది) మధ్యమా వాక్కగుచు, నుచ్చరింపబడినప్పుడు (కంఠమును బొంది) వైఖరీ వాక్కగుచున్నది. (అనగా మనస్సుతో గూడి యింద్రియగతమైనది)

25. బ్రహ్మాండ మందంతటను నుండు వైభవమును గలుపగా నెంత యుండునో, అంతవైభవము హృదయమందున్నది- (బ్రహ్మాండములకాశ్రయమైన స్వరూపము హృదయము గనుక), కాని, వ్యష్టి

శ్లో॥ స్వాధీనే హృదయే వాణీ సర్వ మర్థంచ పశ్యతి ।
మనసా రంజితా స్వాహా వ్యష్టే రనుభవం మితమ్ ॥ 26

శ్లో॥ అలోకితాత్మనాం వాణీ మనసా రంజితా భవేత్ ।
సాక్షాత్కృత స్వరూపాణాం శుద్ధప్రజ్ఞమయీ భవేత్ ॥ 27

శ్లో॥ అవరాచ పరాచైవం ద్విధా వాణీ ప్రదర్శితా ।
సామాన్యాదుభయత్రాపి దైవతం బ్రహ్మణస్పతిః ॥ 28

## 27. ప్రాణసంఖ్యాధికరణమ్

శ్లో॥ ప్రాణాస్త్రయః పంచ సప్త చాష్టావేకాదశేతిచ ।
సమాఖ్యాతా విపశ్చిద్భిః ఏక ఏవచ తత్త్వతః । ౨౯

శ్లో॥ మనః ప్రాణశ్చ వాక్చేతి ప్రాణత్రయముదాహృతమ్ ।
సహితం శ్రోత్ర చక్షుర్భ్యాం ఇదం స్యాత్ప్రాణపంచకమ్ ॥ 30

యనుభవించు వైభవము మాత్రము మనస్సునందున్న వైభవమునకు మించి యుండజాలదు.

(ఇక్కడ వ్యష్టి యనినప్పుడు దేహాభిమానియై, మనస్సునకు వశ మైన వాడని భావము.)

26. హృదయమందు స్వాధీనమైన వాణి సమస్త వాక్యార్థములను జూచును, మనస్సుచే రంజింపబడు వాణి వ్యష్టియొక్క మితానుభవమునే చెప్పగల్గుచున్నది.

27. ఆత్మదర్శనము బొందనివారి వాణి మనస్సుచే రంజింపబడును, ఆత్మయను స్వరూప సాక్షాత్కారము బొందినవారి వాణి శుద్ధబుద్ధి మయమైయుండును.

28. వాణి యుత్కృష్టమనియు, అనుత్కృష్టమనియు రెండు విధములుగా చెప్పబడుచున్నది. రెండుపక్షములందును నీవాణికి సామాన్యముగా బ్రహ్మణస్పతియే దైవము. (అనగా సూక్ష్మమూర్తైన వాక్కులకధి దైవతము బ్రహ్మణస్పతి యొక్కడేయని)

## 27. ప్రాణసంఖ్యాధికరణము

29. ప్రాణములు మూడనియు, అయిదనియు, పదనియు, ఎనిమిదనియు, పదునొక్కటియనియు పండితులచే వివిధములుగా చెప్పబడెను. తత్త్వమువలన నొక్కటియే ప్రాణమున్నది.

30. మనస్సు,ప్రాణము, వాక్కు అని ప్రాణత్రయమునుదాహరింతురు. శ్రోత్ర చక్షురింద్రియములతో గలిపి ప్రాణపంచక మనిరి.

శ్లో॥ తద్యుక్తం రసనా త్వగ్భ్యాం ప్రాణ సప్తక మీర్యతే ।
ఘ్రాణం ప్రచక్షతే ప్రాణః శ్రేష్ఠస్థానేఽత్ర కేచన ॥ 31

శ్లో॥ పాణేంద్రియేణ సంయుక్తం ప్రోక్తం సప్తక మష్టకమ్ ।
అత్రప్రకరణే ప్రాణా ఉదితా గ్రహ సంజ్ఞయా ॥ 32

శ్లో॥ జ్ఞానేంద్రియాణి పంచాపి పంచ కర్మేంద్రియాణిచ ।
ఆత్మాత్వేకాదశస్తేషాం ప్రాణా ఏకాదశ స్మృతాః ॥ 33

శ్లో॥ కేచిదాత్మ పదేనాత్ర మనోవాచ్యం ప్రచక్షతే ।
విజ్ఞాన మపరే ప్రాహుః శ్రేష్ఠం త్వేకాదశాత్పరమ్ । 34

శ్లో॥ శ్రేష్ఠ ఏకోభవే త్ప్రాణ స్తస్యైవాన్యే విభూతయః ।
ఇతి తత్త్వదృశః ప్రాజ్ఞాః ప్రవదన్తి సమాసతః ॥ 35

శ్లో॥ అనుక్తానాం ప్రకరణే శ్రేష్ఠ ఏవోపసంఖ్యాతిః ।
తత్ర తత్ర ప్రకల్ప్యః స్యాత్తస్యహ్యన్యే విభూతయః ॥ 36

శ్లో॥ ఉపదేశం విభూతీనాం వినా శ్రేష్ఠం కరోతిచేత్ ।
తత్ర విచిన్తయే ఘ్రాణం శ్రేష్ఠ స్థానీయ మిన్ద్రియమ్ ॥ 37

31. అట్లే రసనేంద్రియ, త్వగింద్రియ వృత్తులను గూడగా ప్రాణము లేడనిరి. ఘ్రాణేంద్రియ ప్రాణవృత్తికి మాత్రమిచ్చుట కొందఱు శ్రేష్ఠస్థానమిచ్చిరి. (అనగా దానిని వృత్తిప్రాణమునక శ్రేష్ఠప్రాణముగా భావించిరి.)

32. పై నివచించిన సప్తకమునకు పాణీంద్రియ (హాస్తముల యొక్క) వృత్తిని జేర్చి ప్రాణాష్టకమును జెప్పిరి. ఈప్రకారముగానే వృత్తియందు వృత్తిగ్రహణముకూడ ప్రాణలక్షణముగాచెప్పిరి(తరువాత శ్లోకము చూడుడు).

33. పంచజ్ఞానేంద్రియ వృత్తులు, పంచకర్మేంద్రియ వృత్తులు, వానినెఱుగు ఆత్మ, యీపదునొక్కటి నేకాదశ ప్రాణములని స్మరించు చున్నారు.

34. ఇక్కడ వచింపబడిన 'ఆత్మ' పదమునకు కొందఱు మన స్సనియు, మఱికొందఱు బుద్ధియనియు నర్థముజెప్పిరి. అట్టి యీ పదకొండు ప్రాణముల కావలనే శ్రేష్ఠప్రాణమున్నది.

35. తత్త్వదృష్టిచే సమగ్రముగా యోచించిన పండితులు శ్రేష్ఠమైన దొక్కటియే ప్రాణమనియు, మిగిలినవి దానివిభూతులనియు చెప్పిరి.

36. పైవిభాగములో శ్రేష్ఠప్రాణ మునెందుకొఱకు చెప్పలేదో అందుకొఱకే యది వారిచే చెప్పబడినదాని కుపసంహారమగుచున్నది. వివిధములుగా నచ్చటచ్చట కల్పింపబడినవన్నియు దానివిభూతులేకదా.

37. శ్రేష్ఠ ప్రాణమును విడిచి విభూతులను మాత్రముపదేశిం చుపక్షమున ఘ్రాణము శ్రేష్ఠప్రాణ స్థానమని చింతింపవలెను.

శ్లో॥ ప్రాణా ఏకాదశ వ్యష్ట్యా రుద్రా ఏకాదశోదితాః ।
ప్రాణానాం సమవాయస్తు శ్రేష్ఠో రుద్రోఽభిసంస్థితా ॥ 38

శ్లో॥ వాగిష్టే జపతాం నిత్యం ప్రాణో వై యుంజతాం సతామ్ ।
మన ఈష్టే వృత్తవతా మీష్టే భక్తిమతాం త్రయమ్ ॥ 39

## 28. ప్రమాణాధికరణమ్

శ్లో॥ ప్రమాణం దృశ్యతే లోకే ధీన్ద్రియం వాగితి ద్విధా ।
పరైవ వాక్ప్రమాణం స్యా న్నాపరా సూక్తిరేవ సా ॥ 40

శ్లో॥ వేదాః సర్వేపరావాణీ శుద్ధజ్ఞానమయాహి తే ।
అన్తరస్యాత్మనః పాఠా త్తే స్యుః శబ్దమయం మహః ॥ 41

శ్లో॥ శక్తిసమష్టే ర్వ్యష్టేస్తు వ్యుత్పత్తి ర్వేద దర్శనే ।
నిత్యత్వంచా ప్యనిత్యత్వం వేదానాం భాగశో భవేత్ ॥ 42

38. ఏకాదశప్రాణములే వ్యష్టిగా నేకాదశరుద్రు లనబడును. ప్రాణములయొక్క సమష్టిరూపమైన శ్రేష్ఠప్రాణము మరుత్వితయగు రుద్రుడగును. (మరుత్తు లేకాదశరుద్రులు కాకున్నను 'మరుత్విత' శబ్దముచే రుద్రులకు మూలమైన రుద్రుడని ధ్వనించును).

39. నిత్యము వాక్కునందు బ్రీతినుంచి జపించువారికి ప్రాణముతో సాయుజ్యము, ఆలోచనమందు (భావమందు) బ్రీతినుంచి జపించువారికి బుద్ధితో సాయుజ్యము ప్రాప్తించును. అక్షర స్తోత్రములందు బ్రీతిగలవారికి భక్తుల సాయుజ్యము ప్రాప్తించును. ఇది ప్రాణవ్యాపారముచే బొందదగు త్రివిధములగు ఫలము.

## 28. ప్రమాణాధికరణము

40. బుద్ధీంద్రియ వాగింద్రియముల రెండింటివలన లోకమందు సత్యప్రమాణము రెండువిధము లగుచున్నది. ఇందు శ్రేష్ఠమైన వాక్కే ప్రమాణముగలది యగును. శ్రేష్ఠముకాని యావాక్కు ప్రమాణము కానేరదు.

41. వేద దర్శనములన్నియు శ్రేష్ఠవాగ్రూపములు, శుద్ధజ్ఞానమయములు. అంతరాత్మకవి సాక్షాత్తుగా శబ్దమయ తేజస్వరూపములై దర్శింపబడినవే

42. వేదదర్శనములు సమష్టియైన పరాశక్తి యొక్క, వ్యష్టి శక్తియొక్క కలయికచే సంభవించిన వగుటచే నిత్యానిత్యత్వ భాగములు రెండును వేదములకు గల్గుచున్నవి. (వీనినే అపౌరుషేయ పౌరుషేయములని గాని, ప్రత్యక్షానుమాన ప్రమాణములని గాని యెరింగుదురు)

శ్లో॥ ప్రత్యక్ష మనుమానం చేత్యుభయం ద్వివిధం పునః ।
సాక్షాత్ప్రమాణం ప్రత్యక్ష మనుమానస్తు లింగతః ॥ 43

శ్లో॥ వేదః ప్రమాణం ప్రత్యక్ష్యం శాబ్దం విద్వద్భి రుచ్యతే ।
అనుమానస్తు తన్మూలా స్మృతీ రాగాదివర్జితా ॥ 44

## 29. పంచాహుత్యధికరణమ్

శ్లో॥ ఊర్ధ్వ విష్టప పర్జన్య పృథివీ పురుషాబలాః ।
జన్మప్రసంగే పంచాగ్ని హోమస్థానా న్యపాం విదుః ॥ 45

శ్లో॥ ఠవో జై వాత్మకో వృష్టి రన్నం రేతశ్చ కీర్త్యతే ।
హోమద్రవ్యాన్యేక మేవ పంచధా పరిణామతః ॥ 46

43. ప్రమాణము ప్రత్యక్షమనియు, ననుమానమనియు రెండు విధములు. సాక్షాత్కరించినవి ప్రత్యక్ష ప్రమాణము లనబడును, లింగముచే తెలియబడునట్టి వనుమాన ప్రమాణము లనబడును.

44. శబ్ద సంబంధమైన వేదములు (అనగా తపస్సునందు శ్రుతమైన పరావాక్కులు) ప్రత్యక్ష ప్రమాణములనియు, అట్టి శబ్దమువలన గలుగు రాగాదివర్జిత స్మృతి (అనగా వినిన పరవాక్కు యొక్క జ్ఞప్తి) యనుమాన ప్రమాణమనియు విద్వాంసులు నిర్వచింతురు.

(పరావాక్కునుండి స్పష్టముగా వినబడిన శబ్దదర్శనములు శ్రుతులు. పరాశక్తి సంబంధముగా వ్యష్టియొక్క స్మృతియందు స్ఫురించినట్టి దర్శనములు స్మృతులు. రెండవ తెగకు చెందినవి రాగాదులు లేనివారియందు సంభవించును. అట్లైనను స్మృతులగుటవలన రాగాదులులేని వాని ననుమాన ప్రమాణములనియు, పరోక్ష ప్రమాణములనియు పిలుతురు.)

## 29. పంచాహుత్యధికరణము

45. ఊర్ధ్వలోకమున నున్న సూర్యుడు, మేఘాధిపతి యగు పర్జన్యుడు (ఇతడింద్ర విభూతిగా గై కొనవలెను గాని కేవలమింద్రునిగా భావించరాదు), పృథ్వి, పురుషుడు, స్త్రీ యను నీయైదుగురు జన్మలను గురించి చెప్పు ప్రసంగములం దుదకములయొక్క హోమస్థానములైన పంచాగ్నులుగా తెలియబడుచున్నారు.

46. ఒక్కటియగు నుదకరూప హోమద్రవ్యమే రసము, సోముడు (జైవాత్మక=చంద్రుడు లేదా సోముడు), వర్షము, అన్నము, రేతస్సు అను నైదుగా పరిణమించుచున్నదని కీర్తింపబడుచున్నది.

47. ఈ హోమము కొఱకు విరాడ్విభూతులగు పంచభూతముల యందు వరుసగా హోతృభావము కల్పింపబడెను (అనగా నీభూతములను హోతలనిరి - అవి శబ్దయుతములు గనుక) ఎవరి యధిష్ఠానము వలన వాని యందీభావము కల్పితమయ్యెనో వారే యొక్కొక్క హోమ ఫలమునిచ్చు దేవతలుగా కీర్తింపబడిరి.

48. ఆపస్సుయొక్క అయిదవ రూపమైన రేతస్సు పురుషుడను పేరుతో కీర్తింపబడుచున్నను, దాని యందాత్మ యనుప్రవేశమగుచున్నదే కాని పుట్టుట లేదని సిద్ధాంతమువలన తెలియును.

49. పృథగాత్మ సిద్ధాంతముచే చెప్పబడు సహంకృతియు నుపాధి భూతమైన ప్రాణమునకే చెందును, (ఈ ప్రాణమే అయిదవ ఆహుతి యొక్క ఫలమై యాత్మప్రవేశముచే పురుషు డనబడుచుండెను) [illegible] ప్రాణికే కాని యాత్మకు చెందవు.

50. ఆత్మచే ప్రవేశింపబడిన ప్రాణమునకు పురుషుడను పేరు వచ్చెను (ప్రాణమును బొంది ప్రకాశింపజేయువాడను నర్థముచే). కాని సర్వ ప్రాణములను ప్రకాశింపజేయునది యొకే మహాశక్తి కదా! (అనగా శక్తియే 'అహమ్మహ'మ్మను పురుషలక్షణముతో ప్రకాశించుచున్నది కాని పరమ పురుషుడైన ఆత్మవేఱైన నింకొక పురుషుడగుట లేదని భావము)

51. ప్రతి శరీరమందు పృథగ్భూత మగుచున్నది ప్రాణమేకాని యాత్మకాదు. ఆత్మ సంబంధమగు మహాస్సొకకూటియే ప్రతిప్రాణ మందనుప్రవేశ మగుచున్నది.

శ్లో॥ యథా సర్వాణి చక్షూంషి విశేదేకస్య భా రవేః ॥
శ్రేష్ఠావ్యాప్రిణాం స్తథా సర్వా న్విశే దేకస్య భాత్మనః ॥ 52

శ్లో॥ ఆహుతి క్రమతః సిద్ధ మావృత్త శ్చన్ద్రి మండలాత్ ।
ప్రాణంచా ప్యావిశే త్ప్రాణో దీపో ౽దీప మివాపరమ్ ॥ ౫౩

శ్లో॥ ఆహుతిః క్రమతః సిద్ధే కేవలే కులవాసనాః ।
అన్యేనభూయ ఆవిష్టే భవన్త్యన్యస్య వాసనాః ॥ 54

52. ఏ విధముగా సకలనేత్రములందు ప్రవేశించునది యొకే సూర్య కాంతియో, ఆవిధముగా సర్వశ్రేష్ఠ ప్రాణముల నావేశించునది యొకే ఆత్మకాంతి.

53. ఆహుతి క్రమముచే జన్మకొరకు సిద్ధమగు ప్రాణము చంద్ర మండలమునుండి యావృత్తమగు (మఱలు) నట్టిదియే. అదియే యిక్కడ ఉపాధి రూప ప్రాణము నొకదీప మింకొకదీపమునువలె ప్రకాశింపజేయుట కావేశించుచున్నది.

54. కేవల కులవాసన లాహుతి క్రమము చొప్పుననే సిద్ధమగును. ఒక కులమందన్య కులమునకు జెంతు వాసనలు పుట్టవు. కుల వాసనలు గానట్టి యితర వాసనలు (అనగా లోకహిత కార్యవాసనలు కాని మోక్షేచ్ఛకు జెందునవి కాని) మఱియొక విధముగా సిద్ధమగును. (రెండు తెగల వాసనలు కూడ చంద్రమండలము నుండియే భూమిని బొందుచున్నను, మొదటివి జారిపడునట్లు పతనమగుననియు, రెండవ తెగవి యవతరణ విధమున సిద్ధించుననియు మున్ముందు చెప్పబడును.)

# షష్ఠః పరిచ్ఛేదః

## 30. ధర్మవృత్తాధికరణమ్

శ్లో॥ సంస్కారజనకం కర్మ ధర్మ ఇత్యభిధీయతే ।
తస్యావబోధే తస్మాకం ప్రమాణో వైదికో విధిః ॥ 1

శ్లో॥ వేదావిరుద్ధ స్మార్త్తశ్చ విధిర్వేదానుమాపకః ।
రాగద్వేషాదిభిః స్మర్తుః దోషైర్యది నరంజితః । 2

శ్లో॥ సంస్కార స్త్వన్తరత్వాచ్చ సూక్ష్మత్వాచ్చ నస్పృహ్యతే ।
యథోక్తాచార సంపన్నై స్తేజసై వానుమీయతే ॥ 3

శ్లో॥ పరైరనిందితం కర్మ యత్పర స్యోపకారకమ్ ।
సాధారణం లోకసిద్ధం ధర్మస్తత్ సమభిధీయతే ॥ 4

శ్లో॥ ధర్మస్య కశ్చిదేవార్థో వృత్తస్యాన్య త్ప్రయోజనమ్ ।
ధర్మవా న్లభతే శక్తిం వృత్తవాం చ్ఛాన్తి మృచ్ఛతి ॥ 5

శ్లో॥ ధర్మనామాపి వృత్తస్య వ్యవహారేషు దృశ్యతే ।
ధర్మశాస్త్రే కథాస్తస్మా దుభయో ర్ధర్మవృత్తయోః ॥ 6

# ౩౦వ పరిచ్ఛేదము.

## 30. ధర్మవృత్తాధికరణము

1. సంస్కారమునకు కారణమగు కర్మ ధర్మమనబడును. దానిని బట్టి వేదమందు విధింపబడినదియే అట్టి కర్మకు ప్రమాణమని మనకు బోధపడుచున్నది.

2. స్మర్త యొక్క రాగద్వేషాదిదోషములచే నది రంజింపబడనిదైనచో వేదవిరుద్ధముగాని స్మార్తవిధి వేదము ననుసరించినది యగును.

3. సంస్కార మాంతర్యమున నుండునది, సూక్ష్మమైనది కనుక మనకు తెలియబడదు. యథోక్తమైన ఆచార సంపన్నులయందది యిచ్చు తేజస్సు వలన దాని నూహించుచుంటిమో అట్లే యది తెలియబడును.

4. పరులచే నిందింపబడని కర్మ యెట్టిదో, యెట్టిది పరులకుపకారమై లోకమందు సాధారణముగా ప్రసిద్ధమై యుండునో, అట్టి కర్మను వృత్తమని పిలుచుచున్నారు.

5. ధర్మమునకొక ప్రయోజనముండును, వృత్తమున కింకొక ప్రయోజనముండును. (ఎట్లనగా) ధర్మము నాచరించువాడు శక్తిని బొందుచున్నాడు, వృత్తము నాచరించువాడు శాంతిని బొందుచున్నాడు.

6. వ్యవహారమందు వృత్తమునకు ధర్మమను పేరుకూడ గోచరించుచున్నది. ధర్మశాస్త్రమందు రెండింటిని జేర్చి ధర్మవృత్తములుగా చెప్పబడెను.

# 31. భక్తియోగాధికరణము

శ్లో॥ సమర్ప్యైవ భార మీశస్య మస్తకే భజనం సదా ।
అనన్యాధీన మనసా భక్తియోగ ఉదాహృతః ॥ 7

శ్లో॥ బ్రహ్మాండ స్యాధికారేషు లక్ష్యో భాస్కర బింబగః ।
అథవా మధ్యమోదేవ స్తృతీయో నోపలభ్యతే ॥ 8

శ్లో॥ రూపధ్యానేన హోమేన స్తుత్యా మంత్రజపేనచ ।
ఆరాధనం ప్రీతియుక్తం భజనం పరికీర్త్యతే ॥ 9

శ్లో॥ హిరణ్మయం వక్తి వేదో యథా మధ్యమపూరుషమ్ ।
స్పష్టం వదతి వేదాన్త స్తథా పురుష ముత్తమమ్ ॥ 10

శ్లో॥ హిరణ్మయం వపురిదం సిద్ధ మీశితు రిచ్ఛయా ।
రూపాణ్యన్యాని సర్వాణి మనోభావన యైవనః ॥ 11

శ్లో॥ ప్రీత్యై స్యా దుత్తమస్యైవ మండలాంతర వర్తినః ।
కీర్తే స్తదవతారాణాం కీర్తనం భక్తిపూర్వకమ్ ॥ 12

# 31. భక్తియోగాధికరణము

7. ఈశ్వరుని శిరస్సున (కార్య) భారము నర్పించి యితర సంకల్పము:ల కధీనముగాని మనస్సుచే సదా అతనిని భజించుట భక్తియోగ మనబడును.

8. సూర్యబింబమును బొందిన యేహిరణ్మయుని యందు బ్రహ్మాండముయొక్క అధికారమున్నదో అతనియందు లక్ష్యముంచుము, లేదా మధ్యముడనబడు హిరణ్యగర్భుని యందుంచుము. మూడవ వాడెవడును లాభించడు.

9. రూపధ్యానము చేతనో, హోమముచేతనో, స్తోత్రము చేతనో లేదా మంత్రజపము చేతనో ప్రీతియుక్తముగా జేయు నారాధనను భజన మందురు.

10. వేదమెంత స్పష్టముగా హిరణ్మయ పురుషుని మధ్యమ పురుషుడమచున్నదో వేదాంతమంత స్పష్టముగా నతని నుత్తమ పురుషుడనుచున్నది. (సూర్యబింబరూపు డొకడు, బింబాంతర్గతుడొకడు, కేవలుడింకొకడు)

11. ఈ హిరణ్మయ వపుస్సుగల పురుషుడీశ్వరేచ్ఛవల్ల (లక్ష్యముకొఱకు) సిద్ధమయ్యెను. ఇతర రూపములన్నియు మనయొక్క మనోభావనాత్మకములే,

12. ఉత్తముడనబడు దైవముయొక్క ప్రీతికొఱకుమాత్రము సూర్యమండలాంతర్వర్తియొక్క భజనము చేయవలెను. మండలమందతని యవతారసంబంధమగు స్తోత్రమతనికి భక్తిపూర్వకమగు కీర్తన

## 32. అవతారాధికరణమ్

శ్లో॥ నిష్కామం కర్మ యజ్ఞః స్యాత్తేన కర్తా నబధ్యతే ।
యజ్ఞేశ్వరాయ సంపన్నం తస్యకర్మైవ తద్భవేత్ ॥ 13

శ్లో॥ సా విభూతి ర్జగద్భర్తుః కర్మాత్మా పరికీర్త్యతే ।
యజ్ఞో వై విష్ణురిత్యేతద్బ్రాహ్మణం తత్ర మానకమ్ ॥ 14

శ్లో॥ యజ్ఞశక్త్యా తయా దేవో ధర్మక్షయ ముపాగతే ।
తస్య సంస్థాపనార్థాయ ప్రాదుర్భవతి భూతలే ॥ 15

శ్లో॥ ఆహుతిః క్రమతః సిద్ధే ప్రాణే సా శక్తిరద్భుతా ।
లోకాన్తరాదాగతేవా స్ఫురతీశితు రిచ్ఛయా ॥ 16

శ్లో॥ కర్తవ్య స్యానుసారేణ తథా భూతే తిరశ్చివా ।
ఆత్మయోగబలాత్సిద్ధే ప్రాణి న్యత విలక్షణే ॥ 17

మగును. (దృశ్యమానమగు హిరణ్మయపురుషాకృతి జపధ్యానములకు లక్ష్యమనియు, చక్షుగోచరము కాని హిరణ్యాగర్భుడు స్తోత్రమందుంచు కొనదగు లక్ష్యమనియు తాత్పర్యము.)

## 32. అవతారాధికరణము

13. నిష్కామకర్మ యజ్ఞమగును. దానివలన కర్తబద్ధుడు కాడు. అది యజ్ఞేశ్వరుని విభూతియగుచు నతని యొక్క కర్మభూతమువలె నుండును. (అనగా నతనికి క్రియాద్రవ్యమై యాకాశమందుండును.)

14. జగద్భర్తకీ యజ్ఞద్రవ్యమను విభూతియే కర్మరూపమగు నని (అనగా భూమిపై నవతరించుట కుపాధికారణమగునని) కీర్తింబడుచున్నది. బ్రాహ్మణములందు వచింపబడిన "యజ్ఞోవై విష్ణుః..." అను వాక్యమిందులకు బ్రమాణము.

15. ధర్మక్షయము బొందిన భూతలమందు తిరుగ ధర్మమును స్థాపించుటకీ యజ్ఞశక్తివల్లనే దైవము ప్రాదుర్భవించును.

16. ఆహుతిక్రమము చొప్పున సిద్ధమైన ప్రాణమందా యద్భుతయజ్ఞశక్తి భగవంతునిచ్ఛచే నితరలోకమునుండి యవతరించినదాని వలె స్ఫురించుచున్నది.

17. ఆ విధముగా కర్తవ్యము ననుసరించి యీయజ్ఞశక్తి స్ఫూర్తియొక్క సంభవము ఆత్మయోగబలమువలన సిద్ధిబొందిన మానవులందుగాని, పూర్వజన్మ పరిపాకముచే విలక్షణయుక్తమగు ప్రాణియైన తిర్యగ్జాతి మందుగాని గోచరించుచుండును.

శ్లో॥ అనుప్రవేశో యత్ప్రాణే పచ విశ్వాధికారిణః ।
ప్రాదుర్భావః సమాఖ్యాతః సర్వసాధారణస్త్వయమ్ ॥ 18

శ్లో॥ యోగీంద్రాణాం మహర్షీణాం పశ్యతా మన్తరం మహః ।
యద్యపి స్యాద్దేవతాత్వం తదన్యద్ధేతు భేదతః ॥ 19

శ్లో॥ మహర్షీణాందశా తా ద్విగారోహేణ ముదీర్యతే ।
అవతారోఽన్య ఏవస్యా దుత్తమేచ్ఛైక మూలకః ॥ 20

శ్లో॥ యథా స్వభావేన బహూ నావిశత్యన్తరో భవన్ ।
తథేచ్ఛయాపిచ బహూ నావిశేత్ప్రభు రేకదా ॥ 21

శ్లో॥ ఉత్తమస్యైవ సర్వేషాం దేవానామపి శుశ్రుమ ।
తత్త త్కార్యానుసారేణ ప్రాదుర్భావం మహీతలే ॥ 22

శ్లో॥ నతేషా మవతారేషు భవేద్యజ్ఞః ప్రయోజకః ।
ఆవేశ ఆత్మనస్త్వేవ కదాచి త్తేషు సంభవేత్ ॥ 23

18. విశ్వమున కధికారియైన వానియొక్క యీయజ్ఞశక్త్యనుప్రవేశమునే యతని ప్రాదుర్భావముగా చెప్పుట సర్వసాధారణమైన మాట.

19. ఆలోచించగా అంతర్యమహస్సును జూచిన యోగీంద్రులకు, మహర్షులకు సిద్ధించు దేవతాత్వము హేతుభేదమువల్ల నన్యమైనదగుచున్నది (అనగా యజ్ఞశక్త్యావేశముచే గల్గు దేవతాత్వము వంటిది కాదు. వారి సాధనబలముచే సిద్ధించు సాయుజ్యమది. కారణము వేఱుగానున్నందున వారి దేవతాత్వము ననుప్రవేశదేవతాత్వముగా భావించరాదని తాత్పర్యము.)

20. మహర్షులయొక్క అట్టి దశను ఆరోహణ మందురు. ఉత్తముడనబడు దైవపురుషునియొక్క యిచ్ఛామూలముగా మాత్రమే ప్రాప్తించు నితర దశను అవతారమందురు.

21. ఒకే ప్రభువంతర్వర్తియై కొందఱిని తన స్వభావముచే నెట్లావేశించునో, అట్లే మఱికొందఱిని తన యిచ్ఛచేత నావేశించును. (మొదటివారు తమ యిచ్ఛాబలముచే వాంతర్యమును బొందగా వారియందున్న ఆత్మయే స్వభావసిద్ధముగా నావేశించును. రెండవవారి నీశ్వరుడు తన యిచ్ఛచే నావేశించును.)

22. ఉత్తముడైన ప్రభువునకు వలెనే సకల దేవతలకుగూడ నీయావేశశక్తి యున్నది. ఆయా కార్యముల ననుసరించి వారికిని మహీతలమందు ప్రాదుర్భావము వినుచుంటిమి.

23. వారి యవతారములకు మాత్రము యజ్ఞమను విభూతి వినియోగము కాదు. (యజ్ఞశక్తి వారికి ప్రయోజనమవదు.) నిజఆత్మశక్తిచేతనే వారి యావేశమొక్కొక్కపారియు సంభవించుచుండును.

# 33. మంత్రయోగాధికరణమ్

శ్లో॥ వర్ణావల్యనుసంధానపూర్వకో మనసా జపః ।
ఏకాగ్రత్వేన మంత్రస్య మంత్రయోగ ఉదాహృతః ॥ 24

శ్లో॥ మంత్రయోగేన దేవస్య ప్రసాదః సులభః స్మృతః ।
సర్వేష్వపిచ మంత్రేషు ప్రణవస్తు విశిష్యతే ॥ 25

శ్లో॥ ఆత్మన స్త్రివిధస్యాపి ప్రణవో నామ కీర్త్యతే ।
ఈశ్వరస్యైవ కేప్యాహుః సతఏవ పరేవిదుః ॥ 26

శ్లో॥ సతారా వ్యాహృతియుతా గాయత్రీచ ప్రశస్యతే ।
విలోకితా గాధిజేన విశ్వామిత్రేణ యా పురా ॥ 27

శ్లో॥ యజుర్మంత్రేషు సర్వేషు శస్తా పంచాక్షరీ మతా ।
ప్రజపేత్తాం సప్రణవాం దేవతా యత్ర మధ్యమః ॥ 28

శ్లో॥ సర్వేషు సామమంత్రేషు గాయత్ర్యేకపదోత్తమా ।
ఐంద్రీ దృష్టా వసిష్ఠేన మహాత్మా తపసా పురా ॥ 29

# 33. మంత్రయోగాధికరణము

24. మంత్రము యొక్క వర్ణావళి ననుసంధాన పూర్వకముగా (అనగా మంత్రాక్షరములు జారిపోకుండ జ్ఞప్తిచే ననుసంధానము చేయుచు) నేకాగ్రత్వమైన మనస్సుచే జపించుటను మంత్రయోగమందురు.

25. మంత్రయోగముచే దైవానుగ్రహము (ఇదియే ప్రసాదము) సులభమని చెప్పబడును. సర్వమంత్రముల యందును ప్రణవము శ్రేష్ఠము.

26. ప్రణవమను సామమును కొందఱాత్మకు, కొందఱీశ్వరునకు, కొందఱు సత్త్వవస్తువునకు నిట్లు త్రివిధముగా నన్వయించిరి.

27. ఆ ప్రణవమే వ్యాహృతియుతమై తారయనియు, గాయత్రియనియు కూడ ప్రశంసించబడెను. పూర్వము గాధిజుడైన విశ్వామిత్రునిచే నేగాయత్రి చూడబడెనో (ఆగాయత్రియని పూర్వ వాక్యముతో నన్వయము).

28. యజుర్వేదశాఖపాఠ్యయములో మంత్రములన్నింటియందును ప్రణవమును చేర్చి జపించు పంచాక్షర మంత్రము ప్రశస్తము. ఇక్కడ మధ్యముడే దేవత.

29. సామమంత్రము లన్నింటిలో పూర్వము వసిష్ఠునిచే మహత్తర తపస్సువలన జూడబడిన ఐంద్రీగాయత్రి యను నొక మంత్రము ముత్తమత్వమునకు చెందును.

శ్లో॥ విదుః ప్రశస్తాం తస్యైవ తాంత్రిచాన్యా మనుష్టుభమ్ ।
కశ్యపేనచ సందృష్టాం త్రిష్టుభం జాతవేదసః ॥ 30

శ్లో॥ బ్రాహ్మణోక్తేషు మంత్రేషు నామత్రయమనుః పరః ।
అతిదీర్ఘేణ తపసా భరద్వాజోయ మాప్తవాన్ ॥ 31

శ్లో॥ తాంత్రికేషుతు మంత్రేషు శ్రేష్ఠా పంచదశీ మతా ।
గాయత్రీ మాసురీం ప్రాహుః యాం మౌనగురు వీక్షితామ్॥ 32

శ్లో॥ యః కశ్చిద్వైదికో మంత్రః తాంత్రికోవా సతాంమతః ।
పఠ్యోపిచ స సంసిద్ధ్యై భవేదేవ న సంశయః ॥ 33

## 34. కర్మయోగాధికరణమ్

శ్లో॥ మేలా వాయుమయీ శాఖా ప్రోక్తా ప్రాణస్య యా పురా ।
విభూతిరియ మేతస్యా యద్వ్యానో నామ మారుతః । 34

30. ఆ యింద్రిగాయత్రి సంబంధమైన రుద్రస్థానమునకు రెండు వేలొక అనుష్టుప్ మంత్రమును గూడ ప్రశస్తమైనదిగా పండితులు చెప్పుదురు. అదియే కశ్యపునిచే దర్శింపబడిన "జాతవేదసే..." అను త్రిష్టుభగాయత్రి మంత్రము.

31. బ్రాహ్మణ మంత్రములందు మనుత్రయమను పేరుగలది శ్రేష్ఠము. ఏమనుత్రయమునకు దీర్ఘతపస్సుచే భరద్వాజుడు దర్శించెనో అది. ('హ్రీం-క్రీం-హూం' అను మూడు మనువులు- మంత్రబీజములు-మనుత్రయమనబడును. లక్ష్మి-కాళీ-చండీదేవతలయొక్క మంత్రములివి. ఈ మూడు బీజములతో సంపుటితమైన మంత్రమిక్కడ సూచింపబడియుండును. ప్రచండ చండీ మంత్రమట్టిదే.)

32. తాంత్రికుల మతములో మంత్రములన్నింటియందు పంచదశి యను మంత్రము శ్రేష్ఠము. ఆసురీగాయత్రి (ఆసురీ=ప్రాణసంబంధమైన) యని చెప్పబడు నాపంచదశాక్షరీ మంత్రమును మౌనగురువైన దక్షిణామూర్తి దర్శించెనో అది.

33. వైదికమంత్రములుగాని తాంత్రిక మంత్రములుగాని సత్పురుషుల మతము ననుసరించి యేవేవి పైనిచెప్పబడెనో అవి యన్నియు సిద్ధినిచ్చుననుటలో సంశయములేదు,

## 34. కర్మయోగాధికరణము

34. స్థూలమైనట్టి, వాయుమయమైనట్టి యేశాఖ పూర్వము ప్రాణమునకు చెప్పబడెనో, ప్రాణవిభూతి యనదగు నాశాఖకు వ్యానవాయువని పేరు.

శ్లో॥ వాయోర్మూలం భవేచ్ఛ్వాసో యం ప్రాణం భిషజో విదుః ।
శరీరవ్యాపినీ శాఖా తస్య వ్యాన ఉదీర్యతే ॥ 35

శ్లో॥ స్మరన్కర్తార మాత్మానం కుర్యా త్కర్మాఖిలం కృతీ ।
అకృత్వా యత్నతః సంగం ఫలేవా విషయేపివా ॥ 36

శ్లో॥ విస్మర్తవ్యో నాప్రమత్తైః ఆత్మా కర్మణి కర్మణి ।
క్రియాయాంవా మతిం కుర్యా ద్వ్యాన స్యోపాసనన్తు తత్ ॥ 37

శ్లో॥ గచ్ఛన్కుర్వంశ్చ విసృజన్ రమమాణో వదన్నపి ।
కర్తారం యోఽనుసంధధ్యాత్స వ్యానే ప్రతితిష్ఠతి ॥ 38

శ్లో॥ క్రియాంవా యోఽనుసంధధ్యా త్సవ్యానం నాతిలంఘతే ।
శరీరే వ్యాప్నువత్తేజః స్యాదేవం బలవత్తరమ్ ॥ 39

శ్లో॥ క్షీరం నీరే యథాతేజో దేహే సక్తస్య కుర్వతః ।
కుర్వత స్త్వప్రమత్తస్య తండులేషు తిలా ఇవ ॥ 40

35. మూలవాయువునకేది శ్వాసయగుచు, ప్రాణమును బోషించు నౌషధమువలె శరీరమంతటను వ్యాపించుచున్నదో అట్టి దానినే వ్యానమందురు.

36. ఫలమునందుగాని విషయకర్మ యందుగాని సంగమము బొందక ఆత్మనే కర్తగా స్మరించుచు నఖిల కర్మను జేయువాడే కృతకృత్యుడైనవాడు.

37. ప్రతికర్మయందును క్రియయైయున్న దాని నప్రమత్తుడై స్మరించుచు ఆత్మను విస్మరించనివాడే ధన్యుడు. అదియే వ్యానోపాసనము (అనగా క్రియయందు గ్రహించుచున్న బుద్ధినుంచుట)

38. నడచునప్పుడు, పనిచేయునప్పుడు, విసర్జనచేయునప్పుడు, క్రీడించునప్పుడు, మాట్లాడునప్పుడు (ఇట్లు ప్రతికర్మ వాచరించునప్పుడు) కర్తనెవ డనుసంధానము జేయునో వాడు వ్యానమందే ప్రతిష్ఠితుడగును.

39. అట్టివాడు క్రియయందనుసంధానమొనర్చినను వ్యానము నతిక్రమించనివాడే యగును. అప్పుడు శరీరమందాత్మతేజమువలె వ్యాపించిన వ్యానమతి బలమైనదగును.

40. దేహమందాసక్తి (అభిమానము) నుంచి చేయువానికా తేజస్సు నీటియందు మిశ్రితమైపోయిన క్షీరమువంటిదగును. అప్రమత్తుడై చేయువానికా తేజస్సు తండులములందు తిలలవలె వేర్పాటుగా నుండును. (సాధనవలన తేజస్సు వృద్ధియైనను దేహాభిమానమున్నవాని కది తెలియబడదు. అదిలేనివానికి తెలియబడును.)

శ్లో॥ శరీర వ్యాపిచేత్తైజ స్తుండులేషు తిలాఇవ ।
తచ్ఛరీరాత్పరాభూతం మృత్యుత స్త్రాయతే నరమ్ ॥ 41

శ్లో॥ ఛందోగానా ముపనిష ద్యుదితా మతి గోపితామ్ ।
ఇమాం వ్యానోద్గీథ విద్యాం కర్మయోగం విదోవిదుః ॥ 42

శ్లో॥ అగ్నిహోత్రాదికం కర్మ క్రియమాణం యథావిధి ।
ఫలాపేక్షా విరహితం కర్మయోగం పరే విదుః ॥ 43

## 35. జ్ఞానయోగాధికరణమ్

శ్లో॥ ప్రజ్ఞాయా అప్రమాదేన ధృతిరాత్మని కీర్తితః ।
జ్ఞానయోగ స్తద్ద్వైభేదా న్విద్యాః ప్రాహుర్మనీషిణః ॥ 44

శ్లో॥ ఉపాసన జ్ఞానయోగౌ యః పృథక్కురుతే జనః ।
తేన వేదాన్త శాస్త్రస్య తాత్పర్యం నైవ శోధితమ్ ॥ 45

శ్లో॥ అభ్యాస ప్రాప్తాత్మ నిష్ఠాయా ఉపాసన ముదీర్యతే ।
తదేవ జ్ఞానయోగాఖ్యం విద్యాఖ్యమపి తత్స్మృతమ్ ॥ 46

41. తిలతండుల న్యాయమై, యభిమానయుతముగాని తేజస్సు శరీరవ్యాప్తమైనను (అనగా శరీరగతమైనను) శరీరమున కది పరావస్తు భూతముగానే (అనగా శరీరముకంటె శ్రేష్ఠముగానే) యుండి మృత్యువునుండి మానవుని రక్షించినదగును. (అనగా శరీరబంధములేనిదై శరీరముయొక్క మృత్యువు తనదిగా భావించని దగును.)

42. ఛాందోగ్యోపనిషత్తునందు గానము చేయబడినది, అతి గోప్యమైనదిగా స్తుతింపబడినది యగు నుద్గీథవిద్య యీ వ్యానోపాసనమే. పండితులు దీనినే కర్మయోగముగా తెలియుచున్నారు,

43. కొందఱు పండితులు ఫలాపేక్ష లేక యథావిధిగాచేయు నట్టి యగ్నిహోత్రాదిక కర్మను కర్మయోగమనుచున్నారు.

## 35. జ్ఞానయోగాధికరణము

44. ప్రజ్ఞయొక్క యాత్మధృతిని జారని విధమున నుంచుటను జ్ఞానయోగమందురు. (బుద్ధిచే ధరింపదు నాత్మస్మృతిని బుద్ధివిడచినచో నజ్ఞానప్రమాదము సంభవించును గావున అప్రమాదధృతి జ్ఞానముగా చెప్పబడెను.) అట్టిధృతిని బొందించు వివిధవిధానములను విద్యలని పండితులు పిలుచుచున్నారు.

45. ఎవడుపాసనమును జ్ఞానయోగమును వేఱుబరచి (వేఱుగా) చెప్పునో వాడు వేదాంతశాస్త్ర తాత్పర్యమును శోధించని వాడగును.

46. ఆత్మనిష్ఠయొక్క అభ్యాసము నుపాసన యందురు. దానినే జ్ఞానయోగమను పేరుతోడను, విద్యయను పేరుతోడనుకూడ స్మరింతురు.

శ్లో॥ అధికా భక్తితో విద్యా మంత్రతశ్చాధికా మతా ।
కర్మతశ్చాధికావిద్యా తస్మాద్విద్యాం శ్రయేత నా ॥ 47

శ్లో॥ విద్యాం దివ్యంధనం ప్రాహు రవిద్యా మాసురంధనమ్ ।
శోభన్తే విదుషస్తస్మా ద్భక్తి ర్మంత్రాశ్చ కర్మచ ॥ 48

శ్లో॥ ఏకత్వేపిచ నిష్ఠాయాః పథాం భేదైః ప్రకీర్త్యతే ।
జ్ఞానయోగస్తు వివిధః శ్రుత్యన్తేషు మహర్షిభిః ॥ 49

శ్లో॥ జ్ఞానయోగస్తు యత్రాప్యాజ్ఞో న స్ఫుటత్యన్తరాత్మనః ।
తదేవోపాసన స్యాపి లక్షణం పరికీర్తితమ్ ॥ 50

శ్లో॥ యో నవేద పృథక్ప్రాజ్ఞో. జ్ఞానాదేవ ముపాసనమ్ ।
స యథావ న్మహర్షీణాం పన్థాన మనుగచ్ఛతి ॥ 51

శ్లో॥ వినావ న్పృథగప్రాజ్ఞో జ్ఞానయోగా దుపాసనమ్ ।
శాస్త్రజ్ఞానేన సంతృప్తిం గచ్ఛన్న న్తేవసీదతి ॥ 52

47. భక్తికంటెను, మంత్రముకంటెను, కర్మకంటెను గూడ విద్యయధికమైనది. అందువలన మనుజుడు విద్యనే యాశ్రయించవలెను.

48. విద్యను దైవ సంపదయందురు, అవిద్యను రాక్షస సంపదయందురు. (అవిద్యయనగా మనస్సునకో దేహమునకో ఆత్మస్మృతి స్థలించి అహంకృతిని బొందుట).. ఆకారణమువల్ల విద్యగలవానికి భక్తి-మంత్ర-కర్మలు మూడునుశోభిల్లును.

49. నిష్ఠయొకటియైనను మార్గభేదములవలన జ్ఞానయోగము నిగమాంతములందు (అనగా నుపనిషత్తులందు) మహర్షులచే వివిధములుగా కీర్తింపబడెను.

50. ప్రాజ్ఞుడైన వాడంతరాత్మచే స్థలించక యేవిధముగా నుండునో అట్టి యస్థలనము జ్ఞానయోగమునకు లక్షణము. అదియే యుపాసనకు గూడ లక్షణమని కీర్తింపబడుచున్నది.

51. ఏప్రాజ్ఞుడు జ్ఞానయోగముకంటె వేఱుగా నుపాసనను భావించడో వాడే మహర్షులయొక్క మార్గమును సరిగా ననుగమించువాడు.

52. అప్రాజ్ఞుడైనచో జ్ఞానయోగము కంటె నుపాసనవేఱని భావించి శాస్త్రజ్ఞానముచేతనే సంతృప్తుడై (దానినుపాసించక) అంత్యమందు నాశనము నెందుచున్నాడు.

# సప్తమః పరిచ్ఛేదః

## 36. ఉద్గీథవిద్యాధికరణమ్

శ్లో॥ అథాక్షరోద్గీథ విద్యాం సర్వోపాసకశీలితామ్ ।
సర్వవేదాంత సంగీతాం ప్రవక్ష్యామి స్వరూపతః ॥ 1

శ్లో॥ అక్షరం పరమం ప్రాహు రోంకారం స్వరకోవిదాః ।
అనేన వాచః సంతృణ్ణాః పలాశా నీవ శంకునా ॥ 2

శ్లో॥ దృశ్యతే సూక్ష్మ ఓంకారః స్వశక్తేః పరమః స్వరః ।
ఏతస్యైవ స్వరా అన్యే వికారాః పరికీర్తితాః ॥ 3

శ్లో॥ సర్వేషా మపి శబ్దానాం ప్రణవం ప్రకృతిం విదుః ।
శబ్దబ్రహ్మేతి గీతోయ మేతస్మాదేవ కారణాత్ ॥ 4

శ్లో॥ వాచ్యః శబ్ద ప్రకృతైర్యేవ భూతప్రకృతిరీశితా ।
శాబ్దై ర్వికారై రుచ్యన్తే వికారాః సార్వభౌతికాః ॥ 5

శ్లో॥ ముఖ్యంవామ తదీశస్య ప్రణవం పరిచక్షతే ।
సామాన్యవాచ్యాని సర్వాణి గౌణాని విదుషాం మతే ॥ 6

# సప్తమ పరిచ్ఛేదము.

## 36. ఉద్గీథవిద్యాధికరణము

1. సర్వవేదాంతులచే గానము చేయబడినట్టి, సర్వోపాసకుల చేతను కొనియాడబడినట్టి, అక్షరమైయున్నట్టి ఉద్గీథ విద్యయొక్క స్వరూపము నింక జెప్పుచున్నాను.

2. 'ఓం' కారమును శ్రేష్ఠమైన అక్షరముగా స్వరము నెఱిగిన పండితులు చెప్పుదురు. చెట్టుయొక్క మూలము (శంకు) వల్ల ఆకులెట్లో అట్లే 'ఓం' కార స్వరముచే వాక్కులు మిగుల తృప్తిజెందుచున్నవి.

3. ఆకోవిదులచేత ఓంకారము సూక్ష్మమైనదిగను, ఆత్మశక్తి యొక్క శ్రేష్ఠస్వరముగను చూడబడెను. దానియొక్క వికారములే (వికృతులే) యితర స్వరములనియు కీర్తింపబడెను.

4. సర్వశబ్దములకు (అనగా వికృతులగు శబ్దవృత్తులకు) ప్రణవము ప్రకృతియని తెలిసికొనిరి. ఆ కారణముచేతనే దానిని శబ్దబ్రహ్మ యని గానముజేసిరి.

5. శబ్దప్రకృతిచేతనే భూతప్రకృతియొక్క యీశత్వసిద్ధి చెప్పదగియుండును. శబ్దవికారములచేతనే భౌతికములైన సర్వవికారములను జెప్పుచున్నారు.

6. అట్టి యీప్రణవమీశ్వరునకు ముఖ్యమైన నామమనబడు చున్నది. పండితుల యభిప్రాయము చొప్పున నితరనామము లన్నియు నాయీశ్వరునియొక్క గుణములకు జెందునవియే.

శ్లో॥ ఓంకార మీశవాచమాహ భగవాంశ్చ పతంజలిః ।
వాచ్యవాచకయోర్భేదో మృగ్యతే చేన్న లభ్యతే ॥ 7

శ్లో॥ స్వరన్నేవ విజానాతి స్వరన్నేవ శ్వసిత్యపి ।
తతో జ్ఞానం క్రియాచేతి ద్వయం న స్వరమన్తరా ॥ 8

శ్లో॥ ఓంకారమేవం విజ్ఞాయ స్వశక్తేః సహజం స్వరమ్ ।
సూక్ష్మమన్తరుపాసీత ప్రజ్ఞయైవ గిరాతున ॥ 9

శ్లో॥ ఉచ్చార్యమాణస్తు గిరా ప్రణవో వికృతిర్భవేత్ ।
గౌణేభ్య ఈశనామభ్య స్తదాయం నాతిరిచ్యతే ॥ 10

శ్లో॥ ఛాత్రాణాంవా గృహస్థానాం తపతాం వా తదతరమ్ ।
స్వరం సహజ మస్మాకం నిషేద్ధుం కోను శక్నుయాత్ ॥ 11

శ్లో॥ ఉచ్చార్యమాణే ప్రణవే గౌణనామ్ని మహేశితుః ।
స్వత్వం యద్యపి నామైవ సామయాచారికన్తు తత్ ॥ 12

శ్లో॥ సంసారిణో యోగినశ్చ శక్తిః స్వరతి నిత్యశః ।
తం స్వరం యదిజానాతి యోగీ కాత్ర క్రియా నవా ॥ 13

7. ఓంకారమీశ్వరుని పేరని భగవాన్ పతంజలి పేర్కొనెను పరిశీలించినచో వాచ్యవాచక భేద మానామమందు గోచరించదు. (కను కనే యితరనామములు వంటిది యిది కాదు.)

8. స్వరముచేతనే మనము తెలియుచుంటిమి. స్వరముచేతనే శ్వసితకర్మ చేయుచుంటిమి. అందువలన జ్ఞానము, క్రియ యను ద్వయ మాంతర్య స్వరమేయగును. అవి రెండు వేర్వేరుకావు.

9. స్వశక్తియొక్క సహజస్వర మోంకారమని యిట్లు గ్రహించి సూక్ష్మమైన నీయొక్క యాంతర్యమును వాక్కులతోగాక బుద్ధిచే నుపాసింపుము.

10. వాక్కులచే నుచ్చరింపబడు ప్రణవము వికృతిరూప మగును. అప్పుడది యీశ్వరునకు చెప్పబడు గౌణనామముల కంటె మించజాలదు.

11. సహజమైన, స్థిరమైన యాస్వరమును బ్రహ్మచారి శిష్యులకుగాని, గృహస్థులకుగాని, తపశ్శాలులకుగాని (ప్రతేకముగా) నిషేధించుటకు మనకెవరికి శక్యము? (అనగా నెవ్వరికి నిషేధమైనది కాదు)

12. ఆలోచించగా, నుచ్చరింపబడు గౌణమైన ప్రణవనామ మందును మహేశ్వరుని స్వంతపేరున్నదనుట సమయాచారుల విశ్వాసము.

13. సంసారికి, యోగికిగూడ నిత్యము శక్తి (యంతరమున) ధ్వనించుచునే యుండును. కానిదానిని దెలిసికొనినయోగి యెవడో వానికింకచేయవలసిన క్రియయుండదు. (అనగా వానికింక సాధనయవ

శ్లో॥ యాక్రియా సహజా నిత్యా స్వశక్తేః స్ఫురరూపిణీ ।
అనన్యాధీన మనసా తస్యాజ్ఞాన ముపాసనమ్ ॥ 14

శ్లో॥ బాహ్యాస్తు రుద్ర ఇత్యుక్తః స్ఫురోఽయం రోదితీత్యతః ।
ఏతస్యోపాసనా న్మర్త్యః సర్వశబ్దాధిపో భవేత్ ॥ 15

శ్లో॥ శబ్దా నాశ్రిత్య సర్వాణి విజ్ఞానా నీహ శేరతే ।
యద్వశే వ్యాపృతః శబ్దో విజ్ఞానాన్యపి తద్వశే ॥ 16

శ్లో॥ ఏతస్యోపాసకా ఏవ మునయో దదృశుః పురా ।
వేదానేషహి వేదానాం ప్రభవః పరికీర్తితః ॥ 17

శ్లో॥ ఏదముక్త మిదం వేదై ర్లభ్యంచ తపసా మిదమ్ ।
నైష్ఠికా ఏతదిచ్ఛన్తి యదవ్యక్తః పరః స్వరః ॥ 18

సర ముండదను నర్థమేగాక సర్వక్రియలు శక్తియొనర్చు నట్లనుభవ మగును గనుక వానికింక యహంకార ముండదనియు నర్థము. తానొకడు పృథక్కుగా నుండడుగనుక తానుగా జేయవలసిన క్రియయు నుండదు).

14. ఏప్రణవక్రియ సహజమై(అనగా అప్రయత్నమై), నిత్యమై, స్వశక్తియొక్క స్వరరూపిణియై యుండునో, దానిజ్ఞానము ననన్యాధీన మనస్సుతో (అనగా నితరసంకల్పములకధీనముగాని మనస్సుతో) నుపాసించవలెను.

15. బాహ్యమునకీ స్వరము రోదనజేయుచున్నట్లు దోచు చున్నందున దానిని రుద్రుడని పిలచిరి. దాని యుపాసనచే మనుజుడు (రుద్రునివలె) సర్వశబ్దాధిపతి యగుచున్నాడు.

16. ఆశబ్దము నాశ్రయించియే సకలవిజ్ఞానములు శయనించి యున్నవి. సర్వత్ర వ్యాపించియున్న ఆశబ్దము వశమైన వారికా విజ్ఞాన ములు కూడ వశమగును.

17. అట్టి శబ్దము నుపాసించిన మునులే పూర్వము దర్శనము లను బొందినవారు. వేదములపుట్టుక కదియే మూలమని వేదములందు కీర్తింపబడెను.

18. వేదములచే చెప్పబడిన పదమిదియే (అనగా చెప్పబడిన ఉన్నతస్థితి యీ ప్రణవజ్ఞానమే); తపస్సునకిదియే లక్ష్యము. ఏయవ్యక్త స్వరవిష్ణుపరమమైనదో, దానినే నైష్ఠికులు వాంఛించుచుందురు.

శ్లో॥ ఏషా ముద్రా స్వరస్యాస్య యదనుజ్ఞా విజానతః ।
తిష్ఠతి స్వర ఏతస్మి న్ననుజాన న్నివ స్థితః ॥ 19

శ్లో॥ య ఏవం విదనుజ్ఞాత్మ ధ్యాయతి ప్రణవం స్వరమ్ ।
సర్వేషామపి కామానాం స సమర్థయితా భవేత్ ॥ 20

శ్లో॥ వాణీ శ్వాసశ్చ మిథునం స్వరేస్మి న్ప్రతితిష్ఠతి ।
య ఏవం విదిమం ధ్యాయే త్కామాప్తి స్తస్య నిశ్చితా ॥ 21

శ్లో॥ సర్వేషామపి లోకానాం అస్మిన్నపత మే స్వరే ।
నిష్ఠితః సతతం విద్వా నమృతత్వాయ కల్పతే ॥ 22

19. అనుజ్ఞాముద్ర యెట్టిదో అట్టి ముద్రనీ స్వరమునకు దెలియుచున్నారు (అను + జ్ఞా = జ్ఞానము ననుసరించిన). ఆ స్వరముద్రయందున్న వాడా స్వరరూపుని యనుజునివలె నుండును (అనగా గణపతి కనుజుడైన కుమారస్వామి యొక్క యంశావతారమగు భగవాన్ శ్రీరమణమహర్షి వలె ననుజానన్ = జ్ఞానము ననుసరించి యుండును.).

20. ఎవడీ యనుజ్ఞా ముద్రయొక్క స్వరూపము నెఱిగి ప్రణవ స్వరమును ధ్యానించునో వాడు సర్వకామములను (సిద్ధులను) జయించినవాడై యుండును. (ఒకరేదైన మనల నడిగినప్పుడు మనము నోరు తెఱువకుండ మౌనముచే ననుజ్ఞా సూచకమగు స్వరమునుమాత్ర మొకొక్కప్పుడు చేయుచుందుము. ఆ స్వరమునకు 'ఓం' అనికాని 'హూం' అనికాని యక్షరరూపమును జెప్పజాలము. అట్టి మౌనముద్రాస్వరము ప్రణవమునకు నిజమగు నరూప సంజ్ఞయనియు, మౌనము దానికి సహజముద్రయనియు భావము. దక్షిణామూర్తివలె శ్రీరమణమహర్షి యీ మౌనస్వరూపమును బ్రత్యక్షముగా నుపదేశించెను.)

21. ఆస్వరమందు వాణియు, శ్వాసయు అను మిథునమున్నది. (అనగా విడదీయజాలని యర్ధనారీశ్వరమున్నది). అది తెలిసి యెవడట్లు దానిని ధ్యానించునో వానికి కామ్యసిద్ధి నిశ్చయము.

22. లోకమందన్ని రసములకంటె శ్రేష్ఠతమమైన రసమగుచున్న (అనగా జ్ఞానరసమగుచున్న) యీస్వరమందు సతతము నిష్ఠబొందిన విద్వాంసు డమృతత్వమును బొందును (అనగా మృతిలేని దేవతాత్వమును బొందును. ఇంకొక భావమేమనగా నమృతరస సిద్ధి నిచ్చు రుద్రగ్రంథిభేదముచే కపాలభేదము బొందును. కవికిసిద్ధి ప్రాప్తించిన విషయమతని చరిత్రనుండి విదితమగును).

శ్లో॥ ఏషాతురోద్గీథవిద్యా సర్వవేదాన్త సంస్తుతా ।
ఉపాసకానాం బోధాయ యథావ దనుకీర్తితా ॥ 23

# 37. సంవర్గవిద్యాధికరణమ్

శ్లో॥ అథ సంవర్గవిద్యాయాః పద్ధతిం పరిచక్ష్మహే ।
రైక్వేణ జానశ్రుతయే దర్శితాయాః సయుగ్వనా ॥ 24

శ్లో॥ ప్రాణస్య స్థూలశాఖాయాః ద్వాతా వాయోరుపాసనమ్ ।
ప్రోక్తా సంవర్గవిద్యేతి సర్వపుణ్యాతతే స్తులా ॥ 25

శ్లో॥ జానశ్చైవ శ్వసే న్నిత్య మేతద్వాయో రుపాసనమ్ ।
తదాప్యా చ్ఛక్తి సంపూర్ణా విజ్ఞానానుసృతా క్రియా ॥ 26

శ్లో॥ జ్ఞానక్రియా సమావేశ త్తేజసో మథనం భవేత్ ।
ఉష్ణశ్చ జాయతే తత్ర సూక్ష్మస్యధిక విక్రమః ॥ 27

23. సర్వవేదాంతులచే సంస్తుతింపబడిన యీ 'అతురోద్గీథ' విద్య యిచ్చట నుపాసకులకు బోధయగుట కొఱకై ఉన్నదున్నట్లు (యథావతు) గా చెప్పబడెను.

# 37. సంవర్గ విద్యాధికరణము

24. ఇంక సంవర్గ విద్యయొక్క పద్ధతిని చెప్పుచున్నాము. రైక్వునిచే జానశ్రుతి కొఱకు చూపబడిన యీవిద్య యుభయసంబంధమై యున్నది. (శకటమునకు దిగువను రైక్వుడను వాడుండెననియు, నతని మహిమ మెవరికిని దెలియదనియు, నతనితో జనశ్రుతికి వాదము గలుగగా వాదమందతడు జనశ్రుతికి సంవర్గ విద్యనుపదేశించెననియు నీవిద్య కుపనిషత్తులం దుపోద్ఘాత మీయబడెను. ఈపేళ్ళకు లక్షణార్థము లున్నవని గ్రహించవలెను.)

25. శ్రేష్ఠప్రాణముయొక్క స్థూలశాఖ ద్వారా వాయువు నుపాసించుట సర్వపుణ్య క్రియా సంవర్గమునకు తుల్యమైన సంవర్గవిద్య యనబడుచున్నది.

26. శ్వాసనెల్లప్పుడు గమనించుటయే వాయు సంబంధమైన యీఉపాసన విధానము. దానివలన శ్వసితక్రియ శక్తిచే సంపూరితమై, విజ్ఞానముచే ననుసరింపబడు క్రియగామారును.

27. జ్ఞానము, క్రియయు కలియుటవలన (నాడులయందుండు) తేజస్సు మథనమగును. ఆమథనమువలన సూక్ష్మమైనట్టి, యధిక విక్రమమైనట్టి వేడిమిపుట్టును. (ఇది నాడులందు స్థూలముగా వ్యాపించిన తేజస్సుయొక్క సూక్ష్మరూపము).

శ్లో॥ విభక్తం సర్వనాడీషు తేజో దేహస్య చాలకమ్ ।
సూక్ష్మాం సుషుమ్నాం ప్రత్యేక మూష్మణా హ్రియతే తదా॥28

శ్లో॥ ఏకీ భూతంతు తత్తేజః సుషుమ్నాయాం మహత్తరమ్ ।
స్థూలదేహా త్పృథగ్భూత మమృతత్వాయ కల్పతే ॥ 29

శ్లో॥ ప్రాణస్యైవతు తత్తేజో ద్రవ్యం కిమపి నేతరత్ ।
విధాయ తత్పృథగ్దేహా న్నినామృత్యు మహాప్నుయాత్ ॥ 30

శ్లో॥ దేహే సంసారిణస్తేజః సైన్ధవం సలిలే యథా ।
నవనీతం యథా తక్రే శరీరే యోగినో మహః ॥ 31

శ్లో॥ నవనీతం యథాతక్రే యచ్ఛరీరే నిజం మహః ।
అప్రకంప్య స్సశారీరైః సుఖదుఃఖై ర్నలిప్యతే ॥ 32

శ్లో॥ అగ్నిజ్వాలేవ దేహస్య సంకల్పః సుమహోద్యుతిః ।
దేహసంకల్పవ ద్మోఘో న భవిష్యతి కర్హిచిత్ ॥ 33

28. దేహమును చలింపజేయుచు సర్వనాడులయందు విభక్తమైయున్న స్థూలతేజస్సు ఊష్మరూపముచే సూక్ష్మమైన సుషుమ్నా నాడిని ప్రత్యేకముగా నాకర్షించి పొందుచున్నది.

29. సుషుమ్నయం దేకీభూతమైన ఆతేజస్సు స్థూలదేహమునుండి వేఱై, మహత్తరమగుచు, నమృతత్వమును కల్పించుచున్నది. (శీర్ష కపాలములు రెండును భేదింపబడి, సహస్రారమందు చంద్రకళా వికాసముద్వారా).

30. ఆతేజస్సు శ్రేష్ఠప్రాణముయొక్క ద్రవ్యమేకాని యితరముకాదు. (తేజస్సు రసరూపము కనుక ద్రవ్యలక్షణముకలది). దానిని దేహమునుండి వేఱుబరచిన మనుజుడందువలన మృత్యువుబొందడు. (మృత్యువు దేహమునకుగాని ప్రాణమునకుకాదు. దేహమునందభిమానముతో గూడిన ప్రాణమామృత్యువు తనదిగా భావించును. అందువలన దేహమునుండి వేఱైన ప్రాణముచే ప్రాణి యమృతుడగును).

31. సంసారియొక్క (అనగా దేహాభిమానము గలవాని యొక్క) తేజస్సు నీటిలోని యుప్పువలె దేహమందు లీనమైయుండును. యోగియొక్క తేజస్సు మజ్జిగయందు వెన్నవలె శరీరమందు వేఱయి యుండును.

32. తక్రమందు వెన్నవలె దేహమందు వేఱయి యెవని విజమహస్సుండునో, అతడు శారీరక ప్రకంపనములు లేనివాడై సుఖదుఃఖముల కంటకయుండును.

33. ఇతని సంకల్పము లగ్నిజ్వాలవలె (ప్రజ్వలించుచు), శ్రేష్ఠమైనట్టి, గొప్పదైనట్టి కాంతిగలవియై, దైవసంకల్పమువలె నెల్లప్పుడు నమోఘములగును.

శ్లో॥ ముఖ్యప్రాణోద్గీథవిద్యా ప్రాణ విద్యాచ విశ్రుతా ।
అత్ర సంవర్గవిద్యాయా మన్త్రర్వ్యాఖ్యాతే స్వరూపతః ॥ 34

శ్లో॥ సర్వేషామపి పాపానాం ఇతరప్రాణ జన్మనామ్ ।
అన్తశ్చర న్మాతరిశ్వా వధ్యస్థాన ముదీర్యతే ॥ 35

శ్లో॥ స్థితి రుద్గీథ విద్యాయా మన్త్ర ర్యాస్యా దుపాసితుః ।
నైవాత్రాపి స్థితిః శ్వాస స్వరయో రల్పభేదతః ॥ 36

శ్లో॥ అన్తః స్వరం విజానాతి యమేవాతుర చిన్తకః ।
తం వాయుం మన్యతే విద్వా న్సంవర్గోపాసకః కృతీ ॥ 37

శ్లో॥ ఆరంభే లత్యభేదేన విద్యాభేదః ప్రకీర్తితః ।
ఉపాసనేతు గంభీరే శ్వాసః స్వరమయో భవేత్ ॥ 38

శ్లో॥ ఇతి సంజీవనీ విద్యా సర్వపాపప్రణాశినీ ।
ప్రతిమా సర్వపుణ్యానాం యథావదనుకీర్తితా ॥ 39

34. ముఖ్యప్రాణమునకు రెండు నుద్గీథవిద్యయు, ప్రాణవిద్యగా విశ్రుతమైన యీ వాయ్వోపాసనవిద్యయు సంవర్గవిద్యయందు స్వరూపతః అంతర్భూతములై యుండును

35. ఎల్లరియందితరప్రాణములనుండి జనించు పాపముల కాంతర్యమున చరించు మాతరిశ్వుడు వధ్యస్థానమని చెప్పబడును (అనగా ప్రణవస్వరాత్మకమైన ముఖ్యప్రాణమును మాతరిశ్వుడందురు గనుక దానియందన్ని పాపములు నశించును.)

36. ఉద్గీథవిద్యయం దుపాసకునిస్థితి యాంతర్యము బొందు చుండును. అంతస్థితి స్వరశ్వాసవిద్యలందు స్వల్పభేదము బొందుచున్నది. (ఉద్గీథవిద్య సంవర్గవిద్యల భేదమక్కడనే కలదు)

37. ఎవడంతస్స్వరమును దెలియుచున్నాడో వాడతర (అనగా ప్రణవ) చింతకుడు. ఎవడు వాయువును తెలియుచున్నాడో వాడు సంవర్గ విద్యయందు కృతకృత్యుడు. (అంతస్స్వరము నొకడు, దానికుపాధియగు ప్రాణభూతము నొకడు తెలియును. ఆంతర్యమున నిత్యము చరించుచున్నది స్వరయుక్త ప్రాణమై యిరువురిచేతను నిటువిధము లతగా పొందబడునని తాత్పర్యము).

38. ఆరంభమందు (స్వరశ్వాసలను శోధించు) లక్ష్యభేదముచే విద్యాభేదము చెప్పబడినను, నుపాసన చేసినప్పుడీ సంవర్గ విద్యయందు శ్వాసగంభీర స్వరమయమే యగును.

39. ఈవిధముగా సర్వపాపనాశిని, సర్వపుణ్యములకు సంజీవిని యగు నీసంవర్గ విద్యయొక్క ప్రతిమ (అనగా స్వరూపము) యథావతుగా కీర్తింపబడెను.

## 38. జోతిర్విద్యాధికరణమ్

శ్లో॥ తీవ్ర నిర్విషయధ్యానా దుద్దీప్తం జ్యోతిరాన్తరమ్ ।
ఊష్మద్వారానుసందధ్యా జ్జ్యోతిర్విద్యేయ ముచ్యతే ॥ 40

శ్లో॥ యద్యప్యన్యాసు విద్యాసు దీప్తం స్యాజ్జ్యోతిరాంతరమ్ ।
తథాపి లక్ష్యమత్రస్యా దూష్మద్వారే త్యసౌ ఖిదా ॥ 41

శ్లో॥ అంధో హస్తేన సంస్పృశ్యా త్సాక్షాత్కుర్యా ద్యథానలమ్ ।
ఏవమూష్మాను సంధానా త్పశ్యేన్నా జ్యోతిరాంతరమ్ ॥ 42

శ్లో॥ ఏవం స్వరానుసంధానా చ్ఛృణుయా జ్జ్యోతిరాంతరమ్ ।
ఉద్గీథ విద్యాసందర్భే స్వరధ్యానం ప్రకీర్తితమ్ ॥ 43

శ్లో॥ ఇతి విద్యాత్రయం ప్రోక్తం మధ్యమో యాసు దేవతా ।
ఆకాశే వైభవా త్రిక్కడ స్సుద్రవా తేన్ద్రి నామభిః ॥ 44

# 38. జ్యోతిర్విద్యాధికరణము

40. తీవ్రమైన నిర్విషయ ధ్యానమువలన నంతరమున నవ్యక్తమైయుండు జ్యోతి యుద్దీపనమగును. అంతరూష్మము (సుషుమ్నలో ప్రత్యేకమైయుండు ప్రథమ వ్యక్తతేజోరూపము) ద్వారా ఆజ్యోతి ననుసంధాన మొనర్చుటను జ్యోతిర్విద్య యందురు. (శ్రేష్ఠప్రాణము స్వరయుక్తమని పైని చెప్పబడెను. ఆకాశమందు పాకమువలన నిష్పన్నమైన ఆస్వరము పాకజనితమైన ఉష్ణముతో గూడియున్నట్లు మఱువరాదు. ఈయూష్మమే యిచ్చట లక్ష్యాలక్షణము).

41. ఆలోచించగా నితరవిద్యలందును నాంతర్యజ్యోతి దీప్తమగుచున్నది. అట్లైనను, జ్యోతినుద్దీపన మొనర్చు లక్ష్యసంధానము మాత్రమూష్మ ద్వారమునగాక సంధానమార్గ మా విద్యలందు వేఱగును.

42. అందుడేవిధముగా తన హస్తస్పర్శచేతనే యగ్ని సాక్షాత్కారము జేసికొనునో, ఆవిధముగా నూష్మాను సంధానమువల్ల మనుజు డంతర్జ్యోతిని తెలిసికొనగలుగును. (ఊష్మ స్పర్శచే నంతరమందు జ్యోతిని బుద్ధిగుర్తించుట యిది).

43. ఇట్లే మనుజుడు స్వరానుసంధానముచే నంతర్జ్యోతిని వినగల్గును. అట్టి స్వరానుసంధాన ముద్గీథవిద్యయందు చెప్పబడెను.

44. ఈవిధముగా మధ్యముడు దేవతయగుచున్న విద్యాత్రయము (ఉద్గీథ—సంవర్గ—జ్యోతిర్విద్యలు) చెప్పబడినది. ఆమధ్యముడే యాకాశవైభవము ద్వారా రుద్ర—వాత—ఇంద్రనామములతో క్రీడించుచున్నాడు. (రుద్రుడు మొదటివిద్యలోని స్వరరూపుడు, వాయువు రెం

## 39. భూ మ వి ద్యా ధి క ర ణ మ్

శ్లో॥ వికారజాతం విశ్వస్మి న్నామరూపాత్మకంతు యత్ ।
తదంశస్య పరిత్యాగా త్పశ్యేత్సదఖిలం కృతీ ॥ 45

శ్లో॥ స్థితా స సంప్రసన్నాయాం, స్థితః సర్వవికల్పజిత్ ।
భేదబుద్ధిం మహాఘోరాం జయేత్సంసార కారిణీమ్ ॥ 46

శ్లో॥ సంప్రోక్తా భూమవిద్యేయం పూర్ణానుభవదాయినీ ।
వర్ణయామాస యాం స్కందో నారదాయ మహర్షయే ॥ 47

శ్లో॥ ఆత్మానం సర్వభూతేషు సర్వభూతానిచాత్మని ।
భూమ్నిస్థ శీలయన్విద్యా మభేదేన నిరీక్షతే ॥ 48

శ్లో॥ తస్య సర్వమిదం మిథ్యా నామరూపాత్మకం జగత్ ।
సత్యరూప మధిష్ఠానం స్వాత్మరూపం ప్రభాసతే ॥ 49

శ్లో॥ ఏతామేవ మహావిద్యాం భగవాంచ్ఛంకరో గురుః ।
ఉపాదిశ త్సుశిష్యేభ్యో భేద బుద్ధిం విమర్దయన్ ॥ 50

డవ విద్యలో ప్రాణరూపము, ఇంద్రుడు మూడవ విద్యలో సుషుమ్నా కాశగత వైద్యుత జ్యోతి స్వరూపుడు).

## 39. భూమవిద్యాధికరణము

45. విశ్వమందు వికారజాతమునకు నామము, రూపము అను నే రెండును లక్షణములగుచున్నవో, ఆ రెండింటిని పరిత్యజించిన కృతకృత్యుడఖిలమును సత్తుగానే చూచును.

46. మిగుల ప్రసన్నమైన స్థితియందున్నవాడు సర్వవికల్పము లను జయించి మహాఘోరమై సంసారకారణమగు భేదబుద్ధిని జయించిన వాడగును.

47. ఈ విధముగా భేదబుద్ధిని జయించుటద్వారా పూర్ణానుభవమునిచ్చు నేవిద్యను స్కందుడు నారదమహర్షి కొఱకు వర్ణించెనో దానిని భూమవిద్య యందురు.

48. సర్వభూతములం దాత్మను, నాత్మయందే సర్వభూతము లను నభేదదృష్టిచే నిరీక్షించుట భూమవిద్యాశీలునకు లక్షణము.

49. వానికి నామరూపాత్మక జగత్తంతయు మిథ్యయై, దాని నధిష్ఠించిన సత్యరూపము తనయొక్క ఆత్మస్వరూపముగా భాసించును.

50. అట్టి యీ మహావిద్యను భేదబుద్ధిని మర్దించుటకై గురువైన భగవాన్ శంకరుడుకూడ తన శిష్యులకుపదేశించెను.

# 40. శాండిల్యవిద్యాధికరణమ్

శ్లో॥ జాయతే విశ్వమీశానా దీశానే ప్రతితిష్ఠతి ।
ఈశానే లీయతేచాన్తే తస్యకర్మ మహత్తరమ్ ॥ 51

శ్లో॥ తస్యేదం భువనం కార్యం తదుపాదానకం స్మృతమ్ ।
భిన్నం వికారై ర్వివిధై రపి తస్మా న్న భిద్యతే ॥ 52

శ్లో॥ సోఽణీయాంశ్చ మహీయాంశ్చ స్వరూపాద్వైభవాత్తథా ।
శాన్త ఏవముపాసీత సర్వత్ర సమదర్శనః ॥ 53

శ్లో॥ మతిస్తు భూమవిద్యాయా మభేదానుభవాత్మికా ।
విద్యాయామత్రతు మతి ర్విభూత్యనుభవాత్మికా ॥ 54

శ్లో॥ వికారాంశ పరిత్యాగా చ్ఛేషో భూమా ప్రకీర్తితః ।
వికారాణాం విభూతిత్వ బుద్ధ్యాత్రోపాసనం మతమ్ ॥ 55

శ్లో॥ శిల్పం విచిత్రమాలోక్య యథా నాస్తౌతి శిల్పినమ్ ।
జగద్వీక్ష్యైవ మీశానం స్తౌతి విద్యామిమాం శ్రితః ॥ 56

# 40. శాండిల్యావిద్యాధికరణము

51. ఈశ్వరునినుండి విశ్వముపుట్టి, యీశ్వరునియందు స్థితమై, యీశ్వరునియందే లయించుచున్నది. అతనియొక్క యీవ్యాపారము మహాత్తరమైనది.

52. అతనియొక్క కార్యరూపమే భువనము. దీనికతడే యుపాదాన కారకుడని స్మరింపబడును. అట్టి యీభువనము భిన్నములై నట్టి, వివిధములైనట్టి వికృతిమయమై యున్నను అతనికంటె వేఱుగాలేదు.

53. అతడు స్వరూపముచే నణురూపుడు, వైభవమువలన మిగులమహిమాన్వితుడు. ఈప్రకారమతని నుపాసించువాడు సర్వత్ర సమదర్శనుడు, శాంతిబొందినవాడు అగును.

54. పూర్వము చెప్పబడిన భూమవిద్యయందు అభేదానుభవాత్మిక బుద్ధియు, నిచ్చట చెప్పబడుచున్న విద్యయందు విభూత్యాత్మక బుద్ధియు లక్షణములగును.

55. వికారాంశను పరిత్యజించగా శేషించియుండు భేదరహితానుభవము నుపాసించుట భూమవిద్య యని చెప్పబడెను. వికారకల్పవయొక్క విభూతిత్వానుభవమును బుద్ధిచే నుపాసించుట యీశాండిల్య విద్య కిష్టము.

56. శిల్పవైచిత్ర్యమును జూచిన వాడెట్లు శిల్పిని స్తుతించునో, ఆవిధముగావే యీశాండిల్య విద్య నాశ్రయించినవాడు జగద్వైచిత్ర్యము లను జూచి యీశ్వరుని స్తుతించును.

శ్లో॥ ఇయం ప్రదర్శితా విద్యా శాండిల్యేన మహర్షిణా ।
భవేదిమాంశ్రితో విద్యా మస్తే పూర్ణానుభూతిమాన్ ॥ 57

# 41. భృగువిద్యాధికరణమ్

శ్లో॥ పరిత్యజ్య సదా దుఃఖ మానన్దానుభవాత్మికా ।
స్థితి ర్నిర్విషయాపేక్షా భృగు విద్యా ప్రకీర్తితా ॥ 58

శ్లో॥ ఈశస్యానన్ద రూపత్వా దీశే స ప్రతితిష్ఠతి ।
యో నిరన్తర మానందే యుక్తాత్మా సుస్థితో జనః ॥ 59

శ్లో॥ వరుణస్యోపదేశేన భృగుర్నామ మహానృషిః ।
తపసా భూయసా బ్రహ్మ సుఖరూపం వ్యలోకయత్ ॥ 60

శ్లో॥ ఆనందే తద్దృఢా నిష్ఠా భృగువిద్యా ప్రకీర్త్యతే ।
నిష్ఠితో భృగువిద్యాయాం బ్రహ్మానందం సమశ్నుతే ॥ 61

శ్లో॥ ద్వే ముద్రే భృగువిద్యాయాం రహస్యే పరికీర్తితే ।
ఇన్ద్రియాణాం దృష్టిరేకా దృష్టిర్విహ్వరసే పరా ॥ 62

57. ఈవిద్య శాండిల్య మహర్షిచే ప్రదర్శింపబడెను. దీనినాశ్రయించువా డంత్యమందు పూర్ణానుభూతిగల వాడగును.

## 41. భృగువిద్యాధికరణము

58. ఎల్లప్పుడు నిర్విషయస్థితి నపేక్షించుచు దుఃఖమును పరిత్యజించి యానందానుభవాత్మకు డగుట భృగువిద్యయని కీర్తింపబడు చున్నది.

59. ఈశ్వరుడానంద రూపుడగుటచే నిరంతర మెవడానందాత్మకమైన సుస్థితియందుండునో ఆజనుడీశ్వరుని యందే ప్రతిష్ఠితుడగుచున్నాడు.

60. (తండ్రియైన) వరుణుని యుపదేశముచే భృగువను పేరుగల మహర్షి యధికతపస్సుచే బ్రహ్మానందరూపమును జూచిన వాడయ్యెను.

61. అట్టి యానందమందు దృఢనిష్ఠయే భృగువిద్యగా కీర్తింపబడుచున్నది. కనుక భృగువిద్యయందునిష్ఠబొందినవాడు బ్రహ్మానందము బొందును.

62. భృగువిద్యయందు రెండుముద్రలు రహస్యములై యున్నట్లు చెప్పబడును. ఒకటి యింద్రయోని (కొండనాలుక లేదా ఉపజిహ్వ) యందు దృష్టినుంచుట, యింకొకటి జిహ్వాగ్రమందు దృష్టినుంచుట.

## 42. ఉపకోసలవిద్యాధికరణమ్

శ్లో॥ సత్యకామాత్తు జాబాలాద్యాం విద్యా ముపకోసలః ।
లబ్ధవానుత్తమాం గోప్యాం తాం వక్ష్యామి స్వరూపతః ॥ 63

శ్లో॥ జీవాత్మనో జాగరితే స్థానం నయనమండలమ్ ।
ద్రష్టారం తత్ర గృహ్ణీయా త్తేజోరూప ముపాసకః ॥ 64

శ్లో॥ సంసారీ విషయాన్పశ్యే దసాలక్ష్యైవ సాక్షిణమ్ ।
దర్శనే దర్శనే జ్ఞానీ సాక్షిణి ప్రతితిష్ఠతి ॥ 65

శ్లో॥ యః సాక్షిణి సదాతిష్ఠే ద్దృశ్యే సంగ వివర్జితః ।
సోఽన్తతో దేవయానేన పథోర్ధ్వం యాతి విష్టపమ్ ॥ 66

శ్లో॥ సూర్యమండల సంస్థేన చక్షుర్మండల వర్తినః ।
అభేద మాహు ర్విద్వాంసో విద్యాంగం సచ నిశ్చయః ॥ 67

శ్లో॥ యస్తేజః పశ్యతః ధ్యాయే త్పూరుషం స హిరణ్మయమ్ ।
అక్షిమండల మధ్యస్థ మావిశేన్నై వ సంశయః ॥ 68

# 42. ఉపకోసలవిద్యాధికరణమ్

63. సత్యకాముడైన జాబాలునివలన నుపకోసలు డేవిద్యను బొందెనో, గోప్యమై యుత్తమమైయున్న ఆ విద్యాస్వరూపమును జెప్పుదును.

64. జీవాత్మయొక్క జాగరితస్థానము నయనమండలము. ఉపాసకుడక్కడ తేజోరూపమైన ద్రష్టను గ్రహింపగల్గుచున్నాడు.

65. అసాక్షినిగుఱించి సంసారి లక్ష్యముచేయక విషయములను మాత్రము చూచును. జ్ఞానియైనచో ద్రష్టయొక్క దర్శనమందు సాక్షియందే ప్రతిష్ఠితుడగును.

66. దృశ్యములందు సంగమమును వీడి సాక్షియందెవడు ప్రతిష్ఠితుడై యుండునో, వాడంతమందు దేవయానమార్గముచే నూర్ధ్వలోకము బొందును.

67. సూర్యమండల పురుషునకు, నక్షిమండల పురుషునకు భేదము లేదని విద్వాంసులు చెప్పుదురు. అట్టిజ్ఞానముకూడ నిశ్చయముగా నీవిద్యకంగ మగును

68. ఎవడు తేజస్సును జూచు సాక్షిని ధ్యానించునో, వాని యక్షిమండల మధ్యస్థమందు హిరణ్మయ పురుషుడే యావేశించును. సంశయములేదు.

# 43. మధువిద్యాధికరణమ్

శ్లో॥ అస్య దాదిత్యరశ్మిభ్యః సారభూతం న విష్టపే ।
ఆదిత్యం దేవ మధ్వాహుః మధునాడీశ్చ దీధితీః ॥ 69

శ్లో॥ దర్శందర్శం ప్రత్యృష్యన్తి తమేవ మహసాం నిధిమ్ ।
దేవా లోకత్రయస్థానా నాశ్నన్తి నపిబన్తి చ ॥ 70

శ్లో॥ పదార్థా అనుభూయన్తే రశ్మిద్వారాస్మదాదిభిః ।
కేవలా అనుభూయేరన్ రశ్మయో జ్ఞానయోర్మిభిః ॥ 71

శ్లో॥ రశ్మిద్వారైవ దేవస్య సూర్యస్యానుభవో భవేత్ ।
సూర్యస్యానుభవాజ్జీవో దేహతః స్యా త్పృథక్కృతః ॥ 72

శ్లో॥ సర్వేషామపి శబ్దానాం ప్రణవః ప్రకృతిర్యథా ।
సర్వేషాం వ్యక్తరూపాణాం సూర్యభా ప్రకృతిస్తథా ॥ 73

# 43. మధువిద్యాధికరణము

69. ఆదిత్యుని రశ్ములకంటె పారభూతమైన దింకొకటి యీ లోకమందులేదు. ఆదిత్యుని దేవమధువుగను, అతని రశ్ములను మధు నాడులుగాను చెప్పుదురు.

70. ముల్లోకములందున్న దేవతలుకూడ తినుట, త్రాగుటలేని వారై మహాస్సులకు నిధియైన ఆదిత్యుని దర్శించి దర్శించియే తృప్తు లగుచున్నారు. (దర్శనమందు మధునాడులద్వారా గ్రోలు మధువు వారికాహారమగుచు వారి కితరాహారములకంటె నధికతృప్తి నిచ్చునని భావము)

71. మనబోంట్లచే రశ్మిద్వారా పదార్థము లనుభవింపబడు చున్నవి. కాని యనుభవింపదగినవి పదార్థములుకావు, కేవల జ్ఞానతరం గములచేగల్గు రశ్మతే.

72. రశ్మిద్వారముననే మనకు సూర్యదేవుని యనుభవమగు చున్నది. సూర్యానుభవము చేతనే జీవుడు దేహముకంటె పృథక్ చైత న్యానుభవము గలవాడగుచున్నాడు.

73. సర్వశబ్దములకు ప్రణవనాదమెట్లు ప్రకృతియగునో, అట్లే వ్యక్తగోచరములగు సర్వరూపములకు సూర్యకాంతి ప్రకృతియగు చున్నది. (వస్తురూపములన్నియు శబ్దమయములై, శబ్దమువల్లనే కల్పిత మగుచున్నవి. కాని యారూపములు వ్యక్తప్రకాశమగుట తేజస్సువల్లనే కనుక విశ్వవిషయమందును నిట్లేభావించవలెను. విశ్వాకృతిని కల్పించు శక్తిశాఖ శబ్దము లేదా ప్రాణక్రియాసంబంధము; దానిని వ్యక్తపరచు శక్తిశాఖ జ్ఞానతేజస్సంబంధము. నామరూపములకు నిట్లే యన్వయించు కొనవలెను)

శ్లో॥ వికృతాని పరిత్యజ్య రూపాణి సతతం కృతీ ।
ఏకమేవ రవిర్జ్యోతిః సర్వవ్యాప్తం విలోకయేత్ ॥ 74

శ్లో॥ రాత్రావపి రవిర్జ్యోతి రస్తి వ్యోమ్ని విభాసకమ్ ।
తద్వినా నైవ తారాది దర్శనం సంభవిష్యతి ॥ 75

శ్లో॥ గోలస్య పశ్చాత్పూర్వస్య సంస్థితేః స్యాన్నిశీథినీ ।
తదా వ్యతిక్రమ్య భాన్తి భూచ్ఛాయాం తస్య రశ్మయః ॥ 76

శ్లో॥ బహిస్తు దృశ్యతే రశ్మిః స ఏవాన్తః ప్రపశ్యతి ।
అతో జ్ఞానాని సర్వాణి ప్రతితిష్ఠన్తి రశ్మిషు ॥ 77

శ్లో॥ సథా పశ్యతి యస్తేజో బహిరన్తశ్చ భాస్వతః ।
దినమేవాస్య సర్వోపి కాలః స్యాత్తం ప్రపశ్యతః ॥ 78

శ్లో॥ మధువిద్యాం విజానాతి యఏతాం మతిగోపితామ్ ।
[illegible] జ్యోతిషో భవేత్ ॥ 79

74. కృతకృత్యుడైనవాడు వికృతి రూపములను విడచి సర్వ వ్యాప్తమైన రవిజ్యోతి నొక్కదానినే యెల్లప్పుడు చూచుచున్నాడు.

75 రాత్రియందును రవిజ్యోతి యాకాశమందు ప్రకాశించుచునే యున్నది. అదిలేనియెడల నక్షత్రాదుల దర్శనము మనకు రాత్రియందు సంభవము కాజాలదు.

76. సూర్యుడీ గోళముయొక్క వెనుకభాగము బొందినప్పుడీవల రాత్రియగుచున్నది. అప్పుడుసైతమతని రశ్ములు భూచ్ఛాయ నతిక్రమించి ప్రకాశించుచునే యున్నవి. (అనగా ఛాయను జొచ్చుకొని మందముగానైన ప్రకాశించుచున్నవని భావము)

77. బాహ్యమందు రశ్మి చూడబడుచున్నది, యాంతర్యమందదియే చూచుచున్నది. అందువలన సర్వవిధములగు జ్ఞానములు ప్రతిష్ఠింపబడి రశ్ములయం దున్నట్లగును. (ఇక్కడ ద్రష్ట-దృక్-దృశ్యజ్ఞానములు మూడు నుద్దేశింపబడెను)

78. బాహ్యాంతరములందు భాసించు నీతేజము నెవడు సదా చూచుచుండునో, వానికి కాలమంతయు నేకమై దినముగా నుండును. (రాత్రియు పగలును నేకమైనట్లే బాహ్యాంతరము లేకమై భేదదృష్టి తొలగునని భావము. అందువలన దృక్ దృశ్యములు దృష్టియం దేకమగును.)

79. అత్యంతగోప్యమైన యీ మధువిద్య నెవడు తెలిసికొనునో, వానికిహామందే పరలోక జ్యోతియొక్క యనుభవ మగుచున్నది.

## 44. దహరవిద్యాధికరణమ్

శ్లో॥ హృదయం పరమం వ్యోమ తదుక్తం దహరాహ్వయమ్ ।
ఆత్మనస్తు స్వరూపం త ద్ధృషయః పరిచక్షతే ॥ 80

శ్లో॥ వ్యోమైవ జ్యోతిరుద్దీప్తేః సూక్ష్మత్వాజ్జ్యోతిరేవ ఖమ్।
తచ్ఛ్రేష్ఠం ప్రాణమావిశ్య భజతే పురుషాహ్వయమ్ ॥ 81

శ్లో॥ మజ్జన్నివ మనోవృత్త్యా దహరే నిష్ఠితో భవేత్ ।
చిన్వన్నివోత యుక్తాత్మా స్యాత్మ నిష్ఠైవ సామతా ॥ 82

శ్లో॥ నిష్ఠితః సతతం విద్వా న్దహరే యుక్తమానసః ।
బ్రహ్మాండే సంస్థితా న్కామాం త్సర్వానపిచ సాధయేత్ ॥ 83

శ్లో॥ ప్రథమా దేవతా సైవ యా ప్రోక్తా దహరాహ్వయా ।
నిష్ఠితో దహరే విద్వా న్దేవతైవ స్వయంభవేత్ ॥ 84

## 45. వైశ్వానరవిద్యాధికరణమ్

శ్లో॥ ఆత్మనోఽభిమానస్య యదుపాస్తి ర్నిరంతరా।
వైశ్వానరస్య విద్యేయం కీర్తితా మునిసత్తమైః॥ 85

# 44. దహరవిద్యాధికరణము

౮౦. పరమవ్యోమమైన హృదయమును దహరమను పేరుతో బిలుతురు. దాని నాత్మయొక్క స్వరూపమనియు ఋషులు చెప్పుచున్నారు.

౮1. ఉద్దీప్తమువలన జ్యోతియే ఆకాశమయ్యెను (అనగా పరమాకాశము). ఆ యాకాశము మఱల (మధనముచే) సూక్ష్మస్థితి బొందినప్పుడు జ్యోతియగుచున్నది. అట్టిజ్యోతి శ్రేష్ఠప్రాణము నావేశించి పురుషుడుగా భజింపబడుచున్నది.

82. మునుగుచున్న వానివలె, లేదా వెదకుచున్న వానివలె మనోవృత్తిని దహరమునకు దింపి యచ్చట నిష్ఠబొందిన వాడాత్మను బొందినవాడగును. స్వాత్మనిష్ఠకదియే యుపాయము.

౮౩. సతతము దహరమం దుంచబడిన మనస్సుచే నిష్ఠితుడైన విద్వాంసుడు బ్రహ్మాండమందుండు సర్వకామములను గూడ సాధించినవాడగును.

౮౪. ఏది దహరమను పేరుగలదియో ప్రథమదేవతా స్వరూపమదియే. (కనుక) దహరమందు నిష్ఠబొందిన విద్వాంసుడు స్వయముగా నట్టి దేవతారూపు డగుచున్నాడు.

# 45. వైశ్వానరవిద్యాధికరణము

౮౫. ఆత్మయొక్క 'అహమ్మహ'మ్మను చైతన్యముగా భావించు నభిమాన మేదియో, దాని సంబంధమగు నిరంతరోపాసనమే యావైశ్వానర విద్యయని ముని సత్తములు కీర్తించిరి.

శ్లో॥ అభిమాన స్త్వహం వృత్తి రాత్మనః పరికీర్త్యతే।
తత్ర నిత్యం స్థితిర్విద్యా తయా వైశ్వానరే స్థితిః॥ 86

శ్లో॥ ప్రాదేశమాత్రం తం ప్రాహుః దేవం వైశ్వానరం విదః।
భావ క్తమేవ బుద్ధైర్జ్ఞేయం తత్ప్రమాణ ప్రకల్పనమ్॥ 87

శ్లో॥ కేచిజ్జాగరిత స్థానం మత్వావైశ్వానరం విదః।
చుబుకాది లలాటాన్తం ప్రమాణం తత్ప్రచక్షతే॥ 88

శ్లో॥ ప్రాజ్ఞమేవా పరేతంతు మత్వావైశ్వానరం విదః।
ప్రమాణం తత్ప్రభాషన్తే నాభ్యాది హృదయావధి॥ 89

శ్లో॥ తైజసం పురుషం కేపి మత్వా వైశ్వానరం విదః।
కంఠాన్తం హృదయారంభం తత్ప్రమాణం ప్రచక్షతే॥ 90

శ్లో॥ ఉపలోపరి విద్యాయా మస్యాంచాపి స్థితిః సమా।
భేదో విలోకనా చ్ఛుద్ధా త్తథాహంవృత్తి సంయుతామ్॥ 91

86. అహంవృత్తి యను నభిమాన మాత్మ సంబంధమని చెప్ప బడును. (కనుక) నాత్మయందు దానిని నిత్యము స్థితముచేయు వాడా విద్యచే వైశ్వానర స్థితి బొందుచున్నాడు. (మానవులందు హృదయ రూపుడైన ఆత్మకు వైశ్వానర నామము ప్రసిద్ధమని పూర్వాధ్యాయ ములందు చెప్పబడెను. కనుక హృదయస్థితియే వైశ్వానర స్థితియని గ్రహించవలెను.)

87. ఆవైశ్వానరదైవము ప్రాదేశ మాత్రుడని చిత్తగుహా యందున్న హృదయాకాశ ప్రమాణముచే పండితులు పల్కుదురు. పం డితులయొక్క యీప్రమాణ కల్పనచే జ్ఞేయవస్తువైన ఆత్మస్వరూపము విభజింపబడిన దగుచున్నది.

88. కొందఱు విద్వాంసులు జాగరితస్థాన పురుషుని వైశ్వా నరునిగా తలచి, గడ్డముమొదలు లలాట పర్యంతముగల ముఖప్రమాణ మతనికి జెప్పిరి.

89. మఱికొందఱు విద్వాంసులు ప్రాజ్ఞపురుషుడు వైశ్వా నరుడని తలచి, నాభిమొదలు హృదయమువఱకుగల ప్రామాణ్యమతనికి చెప్పిరి.

90. ఇంకమఱికొందఱు విద్వాంసులు తైజసపురుషుడు వైశ్వా నరుడని యెంచి, యతని ప్రమాణము హృదయము మొదలు కంఠాం తము వఱకు వని చెప్పిరి.

91. ఉపకోసల విద్యయందును, నిచ్చట చెప్పబడిన వైశ్వానర విద్యయందునుగూడ పొందబడు స్థితి తుల్యమే. శుద్ధత్వముచేత విద్యను మొదటిది చెప్పును. (అనగా దృశ్యములందు సంగత్వముచే వీడి పొం

శ్లో॥ యస్తు వైశ్వానరం పశ్యే దాత్మానం తపసోబలాత్।
దురాధర్ష మహావీర్యా స స్వయం దేవతా భవేత్॥ 92

## 46. ద్విజన్మాకధిరణమ్

శ్లో॥ ఏవమూద్దేశతః ప్రోక్తో విద్యానాం సంగ్రహోమయా।
సర్వాస్వపిన విద్యాసు సంస్కార స్త్వన్తరో భవేత్॥ 93

శ్లో॥ భక్త్యావా మంత్రయోగేన కర్మయోగేనవా పునః।
భవేదాన్తర సంస్కారో విద్యాభిరివ దేహినామ్॥ 94

శ్లో॥ ధర్మ ఏవ పరః సూక్ష్మో యేన సంస్క్రియతేఽన్తరమ్।
సచోక్త లక్షణా ద్యోగచతుష్కా న్నాతిరిచ్యతే॥ 95

శ్లో॥ సంస్కారేణాంతరేణైవ ద్వితీయం జాయతే పునః।
తమేవాహు ర్ద్విజన్మానం భాక్త మన్యత్ర తత్పదమ్॥ 96

యందు దృష్టిచే ప్రతిష్ఠితుడగుట ఉపకోసలవిద్య). 'అహం' వృత్తిని దానికి కర్తయగు నాత్మయందు సంయుతము జేయుటవలన గల్గు నిష్ఠను రెండవదైన వైశ్వానర విద్య చెప్పుచున్నది. భేదమింతమాత్రమే.

92. ఎవడు తపోబలముచే వైశ్వానరుని తన నిజరూపముగా జూచునో, దురాధర్షుడును మహావీరుడును అగు నాతడు స్వయముగా (వైశ్వానర) దేవతా స్వరూపుడగును.

## 46. ద్విజన్మాధికరణము

93. ఈవిధముగా నాచే విద్యలయొక్క యుద్దేశము సంగ్రహముగా చెప్పబడెను. ఈవిద్య లన్నింటియందును నాంతర్యము (అనగా జీవలక్షణము) సంస్కారము బొందును.

94. దేహధారుల కీవిద్యలచే నగు నాంతర్య సంస్కారము వంటిదే భక్తివల్లను అగును, మంత్రయోగమువల్లను అగును, కర్మ యోగము వల్లనైనను అగును.

95. దేనిచే నాంతర్యము సంస్కరింప బడుచున్నదో, అట్టి ధర్మముత్కృష్టమైనదే గాక సూక్ష్మమైనది. అది కర్మ-భక్తి-యోగ-జ్ఞాన చతుష్కమునకు చెప్పబడిన లక్షణముకంటె వేఱుకాదు.

96. సంస్కారమువలన మఱల బొందబడుచున్న నాంతర్యముచే మనుజుడు రెండవజన్మ బొందినవాడగు చున్నాడు. ఆ పదమును వేఱొక అర్థముచే (ఉపనయన సంస్కారము బొందిన బ్రాహ్మణుడను వర్థముచే) కూడ వాడుచున్నారు.

# అష్టమః పరిచ్ఛేదః

## 47. దేవయానాధికరణమ్

శ్లో॥ గతః శతాధికాం నాడీం శరీరాదుప సంహృతః ।
విజ్ఞానాత్మా దేవయాన ముత్క్రాన్తో మార్గమృచ్ఛతి ॥ 1

# ఎనిమిదవ పరిచ్ఛేదము.

## 47. దేవయానాధికరణము

1. ఆత్మవిజ్ఞానమును బొందినవాడు శతాధికానాడిని బొంది శరీరమునుండి విడివడినవాడై, శరీరమును వీడునప్పుడందుండి యుత్క్రాంతిగలవాడై దేవయానమను మార్గమును బొందుచున్నాడు.

(సుషుమ్నయను నాడి మనశరీర వెనుకభాగమున వెన్నెముకయందు మూలాధారమునుండి శిరస్సువఱకు వ్యాపించుచు ననేకశాఖలై నాడీశతము లగుచున్నది. అది తిరుగ నొక్కటియై శిరస్సునుండి సూక్ష్మహృదయమునకు శరీరపురోభాగము ద్వారా వ్రేలాడుచున్నది. కనుక సుషుమ్నకు పశ్చాత్పురోభాగములు రెండు చెప్పబడును. పశ్చాద్భాగముచే నితరనాడుల సంపర్కవశమున సుషుమ్నయందు బ్రవహించు ప్రజ్ఞానము నాడీబంధమును బొందుచున్నది. ఆ కారణమువలన జీవుడు దేహమందు బద్ధుడై, మరణకాలమందు తనప్రాణముల నింద్రియద్వారములనుండి కోల్పోవుచున్నాడు. ఎవని విజ్ఞానము సుషుమ్నయొక్క పురోభాగమందు స్థితమైయుండునో, వాడు నాడీ బంధమునుండి విముక్తుడై దేహమందు స్వేచ్ఛాగతు డగుటయే కాక మృత్యువునుండి దాటినవాడగును. వాడుత్క్రాంతి గలవాడగును (ఉత్క్రాంతి యనగా నుత్తమస్థితి లేదా గతి) కనుక నీపురోనాడి నమృతనాడి యనియు, శతాధికమైన నాడియనియు అందురు. ఊర్ధ్వమునుండి బ్రహ్మరంధ్రము ద్వారా మనయందాత్మ చైతన్యము ప్రవేశించి, సుషుమ్నను బొందుచున్నది. అదే మార్గమున నది నిష్క్రమించుట యుత్తమగతి. అట్టిగతి బొందినవాడా చైతన్యరశ్మి కాశ్రయమగు దేవయానము బొందును)

శ్లో॥ సుషుమ్నా యాపుతో భాగం విదుర్నాడీం శతాధికామ్ ।
తయోర్ధ్వమాయ న్నమృతో భవతీతి ప్రచక్షతే ॥ ౨

శ్లో॥ దేవయానం గతో మార్గ మమృతోఽశిథిల స్మృతిః ।
ఉత్తమం విష్ణవం యాతి పునరావృత్తి వర్జితః ॥ ౩

2. ఏ సుషుమ్నయొక్క పురోభాగమును శతాధికానాడియని పండితులు చెప్పుచున్నారో, ఆపురోభాగముచే నూర్ధ్వగతుడైనవాడు మృత్యువులేని వాడగునని (అమృతుడగునని) చెప్పుచున్నారు.

(ఇక్కడ అమృతుడనగా నాడీబంధమునుండి విముక్తుడైనవాడని పూర్వము చెప్పబడెను. అట్టివానికి ప్రాణము వశమై, దానియందు స్వతంత్రుడగును. వానియందు జన్మకారణములగు కామ్యవాసనలు దివ్యత్వము జెందునుగాని నాశనము నింకను బొందవు. వానినాశనము కొఱకు యోగి యింకొక బంధమును దాటుటకు సాధన సల్పవలెను. ఈబంధమునే యభిమాన మందురు. ఇది హృదయమందాత్మ సంబంధమై, యాత్మ 'నహామ్మహ' మ్మని ప్రచరించు చైతన్యము గలదియైయుండ, దీనిని బొందిన శ్రేష్ఠప్రాణమభిమాన వశమున తానే కర్తయైన ఆత్మవలె నహంకరించుచు దానిని బంధించుచున్నది. అదియే హృదయమం దేర్పడు చిద్గ్రంథి యనబడును, నాడీబంధము వీడినపిదప చిద్గ్రంథి విభేద నమును గూడ సాధించిన యోగి తానాత్మస్వరూపుడని తెలిసికొని, వాసనలయందు కర్తృత్వాభిమానము తొలగినవాడగును. భర్తను గోల్పోయిన భార్యలు విధవలైనట్లావాసన లాశ్రయమును గోల్పోయి నిష్కామ్యములై నశించును. అట్టివారికిని దేవయానమును కుత్క్రాంతి చెప్పబడినను, వారికి పునర్జన్మయే తొలగును. నాడీబంధము మాత్రము వీడినవారికి పునరావృత్తి యుండును. కాని యా పునరావృత్తి బద్ధ జీవులవలె నావాలుత్క్రమమునగాక అవతరణవిధమున నుండుట విశేషము. ఇది మున్ముందు చెప్పబడును.)

3. దేవయాన మార్గగతు డమృతుడై, శిథిలముగాని (అనగా జారని) యాత్మస్మృతిచే పునరావృత్తి వర్జితుడై, యుత్తమలోకము బొందుచున్నాడు. ('అహమ్మహ'మ్మనునది యభిమానలక్షణము. దాని మూలమును శోధించువానికాత్మ సాక్షాత్కారమగును. మూలమును

శ్లో॥ సృతిహీనీ యోగతిః ప్రోక్తా మునిభిః ప్రాణినామియమ్ ।
అత్ర శాశ్వత ఆనన్దో నాశోఽత్ర నకదాచన ॥ 4

శ్లో॥ ఉత్తమో యేన మార్గేణ తేజసా యాతి పూరుషాన్ ।
వయం తేనైవ మార్గేణ శక్నుమో యాతు ముత్తమమ్ ॥ 5

శ్లో॥ మార్గోఽయమేవ ప్రాణానాం ఏష్వైవ సరణి స్త్విషామ్ ।
రేణుభిస్తైజసై ర్బద్ధో దివ్యం పంథా అసౌ శ్రుతః ॥ 6

## 48. పితృయాణాధికరణమ్

శ్లో॥ దేహాతో దేవతా సేవీ యద్యప్యనుపసంహృతః ।
ఉద్ధృతోనుగ్రహా చ్చన్ద్రిం పితృయాణేన గచ్ఛతి ॥ 7

శోధించుట యనగా తానాత్మయను స్మృతిని ధరించుటయే కనుక నట్టి స్మృతినుండి జారని వాడభిమాన గ్రంథిని ఛేదించినవాడే యగును. వానికి పునరావృత్తిలేని పూర్ణమైన (శిథిలముగాని) అమృతస్థితిలభించు నని భావము.)

4. ఇట్టిగతియే ప్రాణధారులకు వాంఛనీయమనియు, దానిచే పొందబడు నుత్తమలోకమందు నాశనముగాకుండ శాశ్వతానంద మున్న దనియు మునులు పేర్కొనిరి.

5. తేజస్విలకు మార్గమగుచున్న నేదేవయానముచే నుత్తము డను దైవము పురుషులను బొందుచున్నాడో, ఆ దేవయానమార్గము చేతనే మనమూ యుత్తమదైవమును బొందశక్యము గలవారమగు చుంటిమి. (అనగా దేవతాత్వము మనలను, మనము దేవతాత్వమును బొందుట దేవయాన మార్గముచేతనే సంభవించును. దివ్ = కాంతి, తేజము కనుక దివ్యతేజస్సులకు మార్గమగు నాకాశము దేవయాన మగును.)

6. (శుద్ధమైన) ప్రాణములకు, కాంతులకు (పరిశుద్ధమైనబుద్ధి తేజములకు) నిదియే మార్గమనియు; తైజసరేణువులచే నిబద్ధమైన రజో మయాకాశమే యీ దివ్యమార్గమనియు వినుచుంటిమి.

## 48. పితృయాణాధికరణము

7. దేవతను సేవించువాడు తనకామ్యవాసనలను వీడకున్నను దేవతానుగ్రహ బలమువల్ల మరణకాలమందు శరీరము నుద్ధృతగతిచే వీడి పితృయాణ మార్గముచే చంద్రుని బొందుచున్నాడు. (ఉద్ధృతగతి యనగా నున్నతగతి కెత్తబడుట. వీనికి కామ్యవాసన లున్నందున మృత్యుక్రాంతస్థితి యనుగ్రహింప బడకున్నను, తృతీయస్థానమైన నరకము తెలియకుండ వీడు రక్షింపబడును).

శ్లో॥ ప్రాణానాం కామదిగ్గానా మపాం చన్ద్రిత్విషామపి ।
పితౄణాంచ పిశాచానా మేషమార్గః ప్రకీర్తితః ॥ 8

శ్లో॥ తత్ర భోగాన్ సోఽనుభూయ పునరావర్తతే ధువమ్ ।
అమృతశ్చే దావిశతి మృతశ్చే త్పూర్వవత్క్రమః ॥ ౯

శ్లో॥ తస్యేన్దు రశ్మిభూతత్వా న్నాస్త్యత్ర ప్రథమాహుతిః ।
మరణంచా ప్యమరణం తథా తత్ర యథా భువి ॥ 10

8. ఈపిత్ర్యయాణమే కామదిగ్ధములైన ప్రాణములకు,నుదకము లకు, చంద్రకాంతులకు గూడ మార్గమగుచున్నది. పితరులకు, పిశాచ ములకు గూడ మార్గమిదియే. (కామ్యములు నశించకున్నను నవి పితరు లందు దివ్యస్థితిని బొంది యుండును. కపాలభేదనము బొందినవారికి గూడ కామ్యము లమృతస్థితి బొందునుగాని ప్రత్యేకతను వీడవు. హృదయమందు చిద్గ్రంథివీడినవారికి కామ్యములు, భేదబుద్ధియుకూడ నశించును. ఇంకపిశాచములకీ మార్గము 7వ శ్లోకములో చెప్పబడినట్లే ప్రాప్తించును.)

9. ఆ చంద్రలోకమందు భోగముల నతడనుభవించిన పిదప మరల భూలోకమునకు వచ్చుచున్నాడు. అమృతస్థితిని బొం దినవాడైనచో (మాతృగర్భ పిండమందు) ఆవేశించుచున్నాడు. మృత స్థితిని దాటనివాడైనచో పూర్వజన్మలో వచ్చినట్లే (అనగా పంచాహుతి క్రమముచే వీర్యరూపమై యైదవ యాహుతివలన స్త్రీగర్భమును ప్రవే శించుచు) వచ్చుచున్నాడు. (ఈరెండు తెగలవారును భూమియందు న్నను, చంద్రునియందున్న వారివలె యనుభవ వ్యత్యాసములచే మం దురు. గత్యాగతము లందొకరు స్వకీయ సామర్థ్యమువల్లను నింకొక రీశ్వరానుగ్రహమువల్లను నుద్ధృతులగుచున్నారు.)

10. మృత్యువుగలవాడైనను, అమృతస్థితిని బొందినవాడై నను చంద్రలోకమునుండి భూమిని పొందుటవలన ప్రథమాహుతి బొం దనక్కర లేకున్నది. ఎందువల్లననగా చంద్రలోకమందు చంద్రరశ్మి భూతత్వమే తత్వమైయుండుటవలన. (సోమత్వము కొలకే యుదక భూవ ప్రాణములకు ప్రథమాహుతి సూర్యునియందు కావలెను. కాని వీరికి అవకాశముండదని భావము).

శ్లో॥ చన్ద్రలోకం గతానాంచ తతో విద్యాబలాత్పునః ।
దేవయానేన గమనం నాసాధ్యమితి శుశ్రుమ ॥ 11

శ్లో॥ పూర్వోఽర్చిరాదిఃమార్గః స్యాద్ధూమాదిరయ ముచ్యతే ।
ధూమస్తోయ వికారోఽత్ర జ్ఞాతవ్య స్తత్త్వకోవిదైః ॥ 12

శ్లో॥ పథోః కాలవిశేషాణాం ఉభయత్రచ యాశ్రుతిః ।
విశేషణ తయా తాంతు జానీయా దౌపచారికీమ్ ॥ 13

## 49. తృతీయస్థానాధికరణము

శ్లో॥ దేవానుగ్రహ మప్రాప్తః కర్మణా చరితే నవా ।
అవిజ్ఞాన మ్మనాత్మానం తృతీయస్థాన భాగ్భవేత్ ॥ 14

11. చంద్రలోకము బొందినవారికక్కడ మఱలి సాధింపబడిన విద్యాబలమువల్ల దేవయానగమన మాలోకమునుండియు సాధ్యము కాకపోదని వినుచుంటిమి. (అనగా నాడీబంధమునుండి తొలగినవాడు అభిమానగ్రంథి నీ జన్మయందు ఛేదించకపూర్వము శరీరమును విడచిన యెడల పితృయాణమే పొంది యితరులవలె చంద్రలోకము మాత్రము చేరునని పూర్వము చెప్పబడెను. అట్టివాడు పూర్ణసిద్ధికొఱకు భూమిని తిరుగ బొందుననియు చెప్పబడెను. భూమిని తిరుగ బొందవక్కర లేకుండ నాత్మవిద్య నా చంద్రలోకమందే సాధించి, తత్ఫలముచే నందుండియే దేవయానమార్గము బొందుట అశక్యము కాదని యిచ్చట చెప్పబడుచున్నది.)

12. పూర్వము చెప్పబడిన దేవయానము నర్చిరాది మార్గమనియు, నిక్కడ చెప్పబడిన పితృయాణమును ధూమాదిమార్గమనియు కూడ పిలుచుచున్నారు. ధూమమనగా నీటివికారమని (అపస్సు తత్వముయొక్క వికృతిలక్షణము. ఇదియే జీవలక్షణమునకు హేతువని) తత్త్వకోవిదులెఱుగవలెను.

13. ఉభయ మార్గములయొక్క యే కాలప్రమాణములను (అనగా జీవులా మార్గములందు యానము చేయుకాలము) మనము తరచుగా వినుచుంటిమో, ఆ ప్రమాణ విశేషములచే కాలస్వరూపమున కౌపచారికమైనట్లు (దూషణయైనట్లు) తెలియవలెను. (అనగా ప్రమాణము లూహాగానములని భావము.)

## 49. తృతీయస్థానాధికరణము

14. ఆచరించిన కర్మచే దైవానుగ్రహమును బడయనివాడు కాని, యాత్మ నెఱుగజాలనివాడు కాని తృతీయస్థానము బొందుచున్నారు. (ఇదియే నరకము)

శ్లో॥ జననం మరణంచేతి పరిణామస్తు భౌతికః ।
యత్త్రైవ తజ్జడం విశ్వం తృతీయస్థాన ముచ్యతే ॥ 15

శ్లో॥ శ్రేష్ఠ స్సాస్య త్ర్యక్త్య త్ర్యంబుభావో మరణ సంజ్ఞకః ।
ఆహుతిక్రమత స్త్వస్య శ్రేష్ఠ భావో జనుః పునః ॥ 16

శ్లో॥ అపాం సాధారణీనాంచ మృత్తప్రాణస్య చాప్యపామ్ ।
అన్నప్రకరణే తుల్యాగతి ర్వేద్యా మనీషిభిః ॥ 17

15. జననము, మరణము కూడ భౌతికపరిణామములే కదా! ఈ పరిణామముచే విశ్వమెక్కడ జడత్వమొందు చున్నదో, అక్కడ తృతీయస్థానము చెప్పబడుచున్నది.

16. ప్రకృతి కాదగు శ్రేష్ఠప్రాణమునకు వికృతియగు నుదక భావమీ పరిణామమందు సంభవించుట మరణసంజ్ఞయగును. ఆహుతి క్రమము చొప్పున దానికి మఱల శ్రేష్ఠభావము సంభవించుట జనన సంజ్ఞ యగుచున్నది. (ఉదకములకు మొదటి యాహుతి సూర్యునియందు చెప్పబడుచున్నది. దానివలన నుదకములకు సోమరసరూపము కల్గును. ఆ సోమరూపము పర్జన్యుని యందాహుతిచే వర్ష రూపమగును. వర్ష రూపమునకు పృథ్వియందాహుతిచే నన్నరూపము, దానికి పురుషునియం దాహుతిచే రేతస్స్వరూపము, దానికి స్త్రీయందాహుతిచే పురుషరూపము -అనగా జీవుని యనుప్రవేశము-సంభవించునని పంచాహుతి సిద్ధాంతము చెప్పును. శ్రేష్ఠప్రాణమున కుదకరూపమువైపు గతి ప్రారంభించినప్పుడే అది మరణముబొందె, యేవికృతిరూపము వఱకు పోవునో ఆరూపము యొక్క ఆహుతితో పునఃజన్మ పొందుచుండునని గ్రహించుట యుక్తము. కనుకనే చంద్రునినుండి జన్మకోఱకు మఱలువారికి ప్రథమాహుతి లేదని 10 శ్లో॥లో చెప్పబడెను.)

17. ప్రకృతియందు సాధారణముగా పరిణమించు నుదకము లకు, మృత్యుసమయమందు జీవుని ప్రాణముయొక్క పరిణామరూప మగు నుదకమునకు జన్మప్రకరణమందు (అనగా నాహుతులవలన యథారూపములై జన్మించుటయందు) గతి,లేదా విధానము,తుల్యమని విద్వాంసులు తెలిపిరి.

శ్లో॥ స్వస్య ప్రకృతిభూతానాం యత్యాకో వివిధస్త్వపామ్ ।
తదేవ నారకం కష్టం యావజ్జన్మ పునర్భవేత్ ॥ 18

శ్లో॥ ఇయమేవాత్మ హత్యాయజ్జడభావః ప్రమాదతః ।
లోకా ఆసురా ఏతేస్యుర్యేషు నాత్మావభాసతే ॥ 19

శ్లో॥ ప్రాణానాం భాసకం బ్రహ్మ భూతానామిహ పాచకమ్ ।
ప్రాణప్రధానః స్వర్గః స్యా న్నరకం శుద్ధభౌతికమ్ ॥ 20

శ్లో॥ విజ్ఞానం జయతి స్వర్గే నరకేతూపహన్యతే ।
శరీరిణాం శరీరేషు తస్య దృష్టా గతి ర్ద్విధా ॥ 21

శ్లో॥ స్థావాత్తృతీయా త్వత్యోపి విజ్ఞాన పరిపంథినః ।
వస్త్వమోహా త్సదా శక్త్యా జుగుప్సేత శరీరభృత్ ॥ 22

18. ప్రకృతి భూతముయొక్క ఉదకస్థితియు, ప్రాణియొక్క యుపకస్థితియు పునర్జన్మ కొఱకు బొందు వివిధపాక కష్టములన్నియు నారక కష్టములు (పురాణములందు చిత్రించబడిన నరకబాధలు. నారకములనగా నుదకములు గనుక నీకష్టములు యథార్థమున నుదకపరిణామ కష్టములని కవి నిరూపించుచుండెను).

19. ఈపాకమందాత్మకు (అనగా ప్రాణమునకు) ప్రమాదము వల్ల గల్గు జడభావత్వమాత్మకు హత్యయగుచున్నది. ఏలోకముల యందు నాత్మ ప్రకాశించుటచేతనో [illegible] అసురలోకము లగుచున్నవి. (హత్యజేయునవి).

20. ఈకార్యమందు ప్రాణములకు ప్రకాశత్వము (బుద్ధిప్రకాశత్వమును తాదాత్మ్య ప్రమాదమునుండి దాటించుచు) నిచ్చు బ్రహ్మయే యిక్కడ భూతవిపాకములను జేయుచున్నాడు. పాకమందు ప్రాణము ప్రధానముగా బ్రకాశించులోకము స్వర్గము, భూతము ప్రధానముగానున్నది నరకము.

21. స్వర్గమందు విజ్ఞానము స్పష్టముగా ప్రకాశించుచు నరకమందు బాధింపబడుచున్నది. దీనినిబట్టి శరీరధారులయొక్క శరీరములందు విజ్ఞానము (బుద్ధి) యొక్క గతి రెండువిధము లగుచున్నట్లగపడును. (పై శ్లోకముయొక్క వివరణమందు చెప్పబడినట్లు)

22. శక్తిచే నెల్లప్పుడు పాకము బొందుచున్న విజ్ఞానమునకు పాకనాశమున శత్రువైన తృతీయస్థానముచే (నరకముచే) శరీరవంతులెల్లరు వనవ్యాము జెందుచున్నారు.

## 50. సంపదధికరణము

శ్లో॥ పరిచ్ఛిన్న స్త్వనుభవః సంసార ఇతి కథ్యతే ।
అనుభూతి రఖండాతు సంపదిత్యభిధీయతే ॥ 23

శ్లో॥ పృథక్కృతో జనో దేహా త్కేవలం ప్రాణమాశ్రితః ।
పశ్యేత్సమస్త మాత్మానం ఫలానామవధిస్తు సః ॥ 24

శ్లో॥ ప్రాణాదపి పృథగ్భూతం మన్యన్తే కేపి సంపది ।
తదా భోక్తు రభావేన భవేత్సంపత్సుషుప్తివత్ ॥ 25

శ్లో॥ దేవయానేన మార్గేణ గతానా మూర్ధ్వ విష్టపమ్ ।
కలోకంవా సిద్ధిబలా త్సుస్థిరా సంపదిష్యతే ॥ 26

శ్లో॥ భవత్యన్తే ప్యేవ సంపన్నో యది విద్యాబలా న్నరః ।
దేహం త్యక్త్వా సతుస్థానం తయోరన్యతరద్వ్రజేత్ ॥ 27

[illegible] సంపదే ప్రోక్తా సహజా స్థితి రాత్మని ।
[illegible] సంపదే ప్రోక్తం పురుషస్య విలోకనమ్ । 28

# 50. సంపదధికరణము

23. పరిచ్ఛిన్నమగు (అనగా త్రుంపబడుచున్న) అనుభవము సంసారమనియు, నఖండమైన యనుభవము సంపదయనియు చెప్పబడును.

24. కేవల ప్రాణము నాశ్రయించి దేహమునుండి వేఱయిన జనుడు సమస్తము నాత్మగనే చూచుచున్నాడు. అట్టి యాత్మానుభవమన్ని ఫలముల కవధియగును.

25. కొందఱు పండితులు ప్రాణమునుండియు వేఱగుట సంపదయని తలతురు. (కాని) యప్పుడు భోక్తయొక్క అభావముచే (అనగా గ్రహించు కర్తృజ్ఞానముండమిచే) సంపదనుభవము సుషుప్త్యానుభవమువంటిదై పోవును.

26. దేవయాన మార్గముచే నూర్ధ్వలోకము బొందినవారికి గాని, సిద్ధిబలముచే బ్రహ్మలోక ప్రాప్తియైనవారికిగాని యెల్లప్పుడు సంపద స్థిరమై యుండునని చెప్పబడును.

27. ఎవడు విద్యాబలముచే (ఆత్మవిద్యాబలముచే) నిచ్చటనే సంపన్నుడగునో, వాడు దేహమును వీడినంతనే పై రెండింటిలో నొక స్థానము బొందును.

28. ఆత్మయందు సహజస్థితి గలవానికి దేహాంతమందు సంపద చెప్పబడును. పరమపురుషుని జూచినవాని కిచ్చటనే సంపద చెప్పబడును.

శ్లో॥ అవిలోక్యాపి పురుషం శక్నోతి స్థాతు మాత్మని ।
ప్రథమస్య మహాభాగ్యం తస్యాప్యాద్యో విలోకయేత్ ॥ 29

శ్లో॥ ఇతీయం విశ్వమీమాంసా వాసిష్ఠేన ప్రవర్తితా ।
యద్యత్ప్రాధాన్యతో జ్ఞేయం తత్సర్వమిహ విద్యతే ॥ 30

ఇతి శ్రీ భగవన్మహర్షి రమణాన్తేవాసినో
వాసిష్ఠస్య నరసింహసూనో ర్గణపతేః కృతిః
విశ్వమీమాంసా

సమాప్తా

29. పరమపురుషుని జూడకున్నను నాత్మయందు స్థితిబొంద శక్యమే. ప్రథముడైన పరమపురుషు నెవడిచ్చట చూచునో వానిదే మహాభాగ్యము.

30. ఈవిధముగా తెలియదగిన ముఖ్య (విశ్వ) విషయము అన్నియు దెలియబడునట్లీ 'విశ్వమీమాంస' యందు వాసిష్ఠునిచే ప్రవర్తితము అయ్యెను.

---

ఇట్లు భగవాన్ శ్రీరమణమహర్షి కంతేవాసియు,
వాసిష్ఠ గోత్ర నరసింహశాస్త్రికి పుత్రుడును
అగు గణపతిముని యొక్క కృతియైన
'విశ్వమీమాంస'

—సమాప్తము.—

# అనుబంధములు

# అనుబంధము I

## తత్త్వమీమాంస యను గ్రంథములోని

### (1) వేదప్రామాణ్యాధికరణము.

(1) వేదములకృతకము లగుటవలన వానికి ప్రామాణ్యమున్నట్లు జైమిని చెప్పెను.

(2) అవి యీశ్వరవాక్యము లగుటవల్లనని శ్రీమతాచార్యులు చెప్పిరి.

(3) ఆప్తవాక్యము లగుటవల్లనని పతంజలి చెప్పెను.

(4) ధర్మబోధకవచనము లగుటవల్లనని కణాదుడనెను.

(5) కావ్యాలాపములవలె వేదములు కృతకములనియు, నందువలన నప్రమాణములనియు కొందఱి యభిప్రాయము.

(6) కర్త యెవరో నిర్ధారణ కానివగుట వలన వాని ప్రామాణ్యము గూడ నిర్ధారణము జేయనలవి కాదని మహాచ్ఛందాదులనిరి.

(7) అవి ప్రవచనము లనినచో వానికి సిద్ధత్వముగాని నిత్యత్వముగాని కలుగనేరదు.

(8) నిత్యత్వమునకు గౌణత్వము సిద్ధి యనినచో గౌణత్వసిద్ధియందు నిత్యత్వము కలుగుననుట నితర హేతువుల నాశ్రయించుట యగును.

(9) (అప్పుడు) శ్రుతికి నిత్యత్వమున్న దనినచో అనిత్యత్వముకూడ సిద్ధమగును.

(10) నిత్యత్వమునకు, ప్రమాణత్వమునకు పరస్పరాశ్రయ మున్నది.

(11) అందలి వాక్యము లైనచో,

(12) ఈశ్వరుని శ్లోకస్తుతులు కానందునను,

(13) వానియందు పదములయొక్క అర్థములైనను సామాన్యాభిప్రాయమునకు వ్యక్తి (యీశ్వర) నిర్దేశములు కాకపోవుటవల్లను,

(14) ఈశ్వరునికంటె నన్యము గుఱించియు చెప్పుచున్నందునను,

(15) తత్కాలమందు జరిగిన చరిత్రలతోడను గూడియున్నందునను,

(16) భాషా భేదములను గలిగియున్నందునను,

(17) ధర్మమొక్కదానినే చెప్పక హింసనుగురించియు చెప్పుటచేతను,

(18) ఈ కారణములవలన వేదముయొక్క వాక్యములాప్తములు కావను చున్నారు.

(19) వాక్యములకు జెప్పబడిన అర్థములు గూడ పరస్పరవిరుద్ధములగుటవల్ల,

(20) ప్రామాణ్యమును వాక్యములనుబట్టిగాక వేదదర్శనత్వమునుబట్టి చెప్ప దగును.

---

## (2) దర్శనాధికరణము,

(21) దర్శనమనగా సమష్టియొక్క స్వకీయకరణముచేత ఋషి స్వహృదయ మందుగాని, పరలోకమందుగాని, పరావస్తుదర్శనమందుగాని గుప్తార్థ మును దర్శించుటయగును.

(22) చూచినది చూచునట్లుగా దర్శనమైనదాని కనువాదమే వేదము.

(23) జ్ఞానము విశేషములేనిదగుటవలన శబ్దము దాని కనువాద విశేష మెట్లు కాగలదనినచో,

(24) అవ్యక్తము శబ్దము గలదగుటవల్ల నవ్యక్తస్వరూపమునకు శబ్దమే యనువాదమగును.

(25) ఆధునిక ప్రపంచకమం దేవిధముగా పర యత్నముచే గల్గు యోగనిద్రయం దనుభవము స్వకీయమగు చున్నదో, అవిధముగానే సమష్టియొక్క కరణము వ్యష్టియొక్క తపోబలము వలన వ్యష్టికి స్వంతకరణమగుచున్నది.

(26) ఆకారణమువలన ప్రసిద్ధమైన యీఉదాహరణముపైని పేర్కొనబడిన [illegible]కు ప్రత్యుత్తరమగును.

(27) అట్టిదర్శన వ్యవహారము కాణాదులందు ప్రమాణ [illegible]

## (3) వేద నిత్యాధికరణము.

(28) వేదములు ప్రణవమందభివ్యక్తి లింగములగుటవలన నవి ఋషుల కంటెను బూర్వమున్నవగును.

(29) 'ఋచో౽క్షరే పరమే వ్యోమన్' అను దీర్ఘతమస్సు దర్శనమునుబట్టి ఋక్కులక్షర రూపమైన(ప్రణవరూపమైన) పరమాకాశ మందున్నట్లు తెలియును.

(30) వేదములను గుఱించి విశేషముగా జెప్పుట వాని ప్రమాణస్వభావము నెఱిగించుటకే యగునుగాని యితర ప్రమాణములను ఖండించుటకు గాదు.

(31) రూపములేని సత్యముయొక్క దర్శనమువల్ల నిరూపితమగు నిత్య వాగ్రూపము వేదమని చెప్పుట వాని ప్రమాణము జెప్పుటకే:

(32) నిత్యవాక్కైన ప్రణవము సమష్టిజ్ఞానముకంటె నన్యముకాదు.

(33) శబ్ద జ్ఞానముల కేకాత్మ్యమున్నది.

(34) సమష్టియందవిభక్తమై యున్నదే వ్యక్తియందు విభక్తమై దర్శనమందు తెలియబడుచున్నది.

(35) లోక స్మృతియందువలెనే దర్శనమందభివ్యక్తమైనదానికి సన్నిహిత మగు శబ్దము నుపాధిగా గొనుట యిష్టము.

(36) దీనివిబట్టి మంత్రములందున్న భాషాభేదము వ్యాఖ్యానమయ్యెను.

(37) విమర్శకులకు వేదార్థములు వారివారి జ్ఞాన ననుసరించి సన్నిహిత ములు, దూరస్థములు అగుచుండును.

(38) దీనినిబట్టి వేదములందు జెప్పబడిన తత్కాల కథలసంపుటి, వాని యర్థసంపుటి కూడ దుష్టముగా గ్రహింపబడుటకు హేతువు వ్యాఖ్యాన మయ్యెను.

(39) సమష్టికరణము సర్వదేశ సర్వకాల వ్యాప్తిగలది గావున వ్యష్టియందు నాని జ్ఞానవిషయములలో సంశయములేదు.

(40) కావ్యములు బ్రహ్మచే చెప్పబడినవైనచో కరణమా బ్రహ్మసంబంధమే యగును.

(41) ఆవిధముగా ఋషులయొక్క దర్శనములు బ్రహ్మసంబంధములే యగును.

---

## (4) వేదదోషపరిహారాధికరణము.

(42) నిత్యములైన వేదమంత్రములయొక్క నియమముకొఱకు యజ్ఞములందు హింస నుపదేశించిరి.

(43) హింసాకల్పన మందుపదేశమూలకమగు నజ్ఞానజనితమైన యీ పూర్వాచారమునందు శరణమును హింసానివృత్తి కొఱకాశ్రయించుచున్నారు.

(44) గతినీయనట్టి తాత్పర్య పర్యంతము ఖండించుటకాభాసలు గన్పట్టును.

(45) క్రియాకల్పములం దధికారిభేదము వలన పరస్పరవిరోధము లేదు.

(46) తత్త్వము జెప్పుటయందర్థ విచారమువల్లను పరస్పర విరోధములేదు.

(47) ఇట్లు నిత్యమైనదాని నిరూపణచే ననిత్యమైనది వ్యాఖ్యానించ బడినది.

(48) ఋషి వాక్యముచేత శ్రేష్ఠముగాని స్తుతియు వ్యాఖ్యానమయ్యెను.

(49) అట్లే కరణముయొక్క దివ్యత్వముచే దర్శనభ్రాంతి వ్యాఖ్యాతమయ్యెను.

---

## (5) మంత్రశాస్త్రతాధికరణము.

(50) మంత్రముల సంబంధమైనదియే మంత్రశాస్త్రమగును గాని యితరములసంబంధమైనది కానేరదు గదా.

(51) అట్లైనను, ఆదేశముగూడ శాస్త్రములోనిదని చెప్పువారి కశాస్త్రీయమైనదియు శాస్త్రభాగమగును.

(52) ఆదేశములేనిదైనను, శాస్త్రమాదేశ శేషముగలదని (అనగా శాస్త్రము వలన మిగులుచున్న దాదేశమని) జైమిని చెప్పెను.

(53) ఆదేశమట్లు శాస్త్రవిశేషముగా శేషించినను, విశేషములులేనిదే దర్శనమై శాస్త్రమగుచున్నది. అందువలన దర్శనమే శాస్త్రమని వాసిష్ఠాభిప్రాయము.

(54) దర్శనములు దేవతామహిమను బోధించును. కనుక అయోగము నిచ్చునట్టివి దర్శనములు కాజాలవు.

(55) అభ్యుదయోపాయములు గలవి గనుక దర్శనము అప్రయోజనకరములును గావు.

(56) మఱియు, మూలప్రమాణములుగలవి దర్శనములే. (కనుక నవియే శాస్త్రమగును, ఆదేశములు శాస్త్రముకాజాలవని భావము).

## (6) మంత్రశక్త్యధికరణము.

(57) యజ్ఞములందు మంత్రములు వినియోగమగుటవల్ల మంత్రములు క్రియాంగము లగుచున్నవి.

(58) స్తోత్రములందు, జపములందుగూడ నిట్లగుచున్నవి.

(59) మంత్రములు స్వార్థము కొఱకు ప్రమాణములనియు, నందువలన జ్ఞానముకొఱకు వినియోగార్హములనియు కొందఱందురు.

(60) జ్ఞానము క్రియాంగముగా సమన్వయము కానందున నట్లు చెప్పుట సరికాదు.

(61) మంత్రశక్తి పావకత్వ బోధకత్వములు రెండింటిని గల్గినదగును.

(62) ముఖ్యమైనదానిని గైకొనుట యధికారియొక్క యపేక్షనుబట్టి యుండును.

(63) విశుద్ధి భంగమగుటవలన మంత్రముల పావకత్వము భంగమగునని చెప్పుట విశుద్ధి భంగము భక్తిశ్రద్ధల లేమివల్లనే యగును.

(64) మఱియు దంభదోషమువల్లను గల్గునని తెలుపవలెను.

## (7) ఉపనిషత్సంఖ్యానాధికరణము.

(65) మంత్రబ్రాహ్మణములందు పది యుపనిషత్తులు ప్రసిద్ధములు.

(66) శ్వేతాశ్వతరుని యొక్క, జాబాలుని యొక్క ఉపనిషత్తులు రెండు,

(67) కౌషీతకుని బ్రాహ్మణోపనిషత్తొకటియు కూడ ప్రసిద్ధములే.

(68) పెద్దలచే నుదాహరింపబడు కొన్నిమాత్రము లభించుటలేదు.

(69) అన్యములు కొన్ని వాడుకలో లేనందున వవియు గోచరించుట సందేహాస్పదమే.

---

## (8) వ్యాఖ్యాన దర్శనాధికరణము.

(70) కొన్ని బ్రాహ్మణములు 'ఋచేత్వా' మొదలగు శబ్దములవల్ల నిరపేక్షము అని (విప్కామ్యములని) వానికి ప్రమాణత్వము చెప్పబడుచున్నది.

(71) అవి తొలివ్యాఖ్యానములు, మఱియు హితకరములైనవి.

(72) వ్యాఖ్యానదర్శనము లయందు మంత్రార్థమే విషయముగా నున్నందున నవి ప్రామాణ్యమందు సాపేక్షలేనివగును.

---

## (9) గౌణవేదాధికరణము.

(73) పంచమవేదమగు భారతము ధర్మములకు ప్రమాణమని కొందఱందురు

(74) పంచమవేదత్వమా ప్రమాణమునకు లక్షణము.

(75) దీనినిబట్టి రామాయణము గుప్తవేదమగుటయు వ్యాఖ్యానమగును.

(76) వైష్ణవ ఆల్వార్లు రచించిన నాల్గువేల వృత్తములుగల 'వాతాయిర' మునకు గూడ దివ్యప్రబంధభాష చొప్పున వేదత్వమొప్పును.

(77) ఉపనిషత్తుల్యమైన భగవద్గీతలు భారతమునుండి భిన్నములై పుట్టుట వలన ప్రమాణముగలవి యగుచున్నవి.

---

## (10) స్మృత్యధికరణము.

(78) శబ్దముయొక్క లింగము స్మృతి.

(79) ఇక్కడ శబ్దము వాక్యత్వముచే చెప్పబడుదానికి జెందును, దర్శనత్వ ముచే చెప్పబడు శబ్దమునకు గాదు.

(80) ఈ పక్షములో మూలశబ్దము దృగ్గోచరము గానిది.

(81) దృశ్యమాన శబ్దముయొక్క మూలమును దానియంతరమందు జూడ దగును.

(82) సాధింపదగినది మూలమే.

(83) అది శాసించునట్టిది కనుక.

(84) స్మృతికర్త (స్మర్త) నశ్రద్ధచేయు దోషము లోభాదిదోషదర్శనము వల్లగాని, ప్రత్యక్షవిరోధములను దర్శించుటవల్లగాని సంభవించును.

(85) స్మర్తలయొక్క పేళ్లచే కొన్ని స్మృతులు మాత్ర ముపలభ్యములగు చున్నవి.

(86) మఱికొన్ని శబ్దమూలమునుబట్టి దర్శించిన శ్రుతికర్తలపేళ్లతో నున్నవి. అట్టి యీ యితరములు మంత్రములయొక్క దర్శనములే.

(87) అవి యన్తస్సాక్షియొక్క యుపదేశస్మృతులని మఱికొందఱు తలచు చున్నారు.

ఇట్లు శబ్దప్రమాణ విచారము సమాప్తము.

# అనుబంధము II

## సిద్ధాంతసారసూత్రము

### ప్రథమ ఖండము.

1. ఇంద్రుడు విశ్వమునకురాజు
2. సగుణుడై యాకాశమును శరీరముగా బొందెను.
3. నిర్గుణుడై విశ్వమున కావలనుగలడు.
4. మొదటిది (సగుణము) కార్య బ్రహ్మరూపము.
5. రెండవది (నిర్గుణము) కారణబ్రహ్మరూపము.
6. మొదటిదానికి ప్రపంచసంబంధముచే వ్యక్తిత్వము.
7. రెండవది ప్రపంచాతీతము. (కనుక వ్యక్తిత్వము లేనిది)
8. సిద్ధపురుషునివంటిది మొదటిది.
9. ముక్తపురుషునివంటిది రెండవది.
10. ఒక్కదానికే యిట్లు సోపాధిక నిరుపాధికత్వములచే ద్వైవిధ్యము చెప్పబడెను.
11. కొందఱు మొదటి రూపమును శక్తిగను, రెండవదానిని పరమాత్మగను చెప్పుదురు.
12. ఆపరమాత్మయొక్క శక్తియే యాకాశోపాధిచే వ్యక్తిత్వముబొందెను.
13. మఱికొందఱు సగుణరూపమును పురుషునిగా వచించి, నిర్గుణమునకు శక్తినామము చెప్పుదురు.
14. అప్పు డుపాధిని బొందిన శక్తిచే పురుషుడైన వానికంతఃకరణివలె నున్న శక్తి వ్యక్తిత్వము లేనిదగును.
15. ఆత్మకు కర్తృత్వము సత్యమైనచో సగుణపక్షము సత్యమగును.
16. స్వభావమువలన సంభవించురీతిని సృష్టిసంభవించినచో రెండవపక్షము సత్యమగును.
17. ఉభయపక్షములందధిష్ఠానాంశయే యన్వయమగును.

## ద్వితీయ ఖండము.

18. ద్యులోకము; కాలము, అంతరిక్షముల సమూహామువంటి దాకాశము.

19. దివియందు, నంతరిక్షమందు నీ 'యాకాశ' పదము లోకవ్యావహారికమై యున్నది.

20. భేదము నెఱుగక వ్యవహారమట్లున్నది.

21. సూక్ష్మతేజస్సే దివి.

22. సూక్ష్మమైన 'అప్' భూత మంతరిక్షమగును.

23. అవ్యక్తశబ్దము కాలమగును.

24. ద్యౌ కాలము లన్యోన్యపరిణామము గలవియై ప్రాదుర్భావములందు విభాగము నొందుచున్నవి.

25. ఒకదానితో నొకటి కలసియున్నవి.

26. ఒకేవస్తువునందు సూక్ష్మతర సూక్ష్మతమములై రెండయ్యెను.

27. ద్యౌ అనునది ప్రాదుర్భావములందు విద్యుత్తగుచున్నది.

28. కాలమల్లే శబ్దమగుచున్నది.

29. ఆ రెండును స్థూలదశయం దింద్రియములచే గ్రహింపబడు చున్నవి.

30. సూక్ష్మదశయందవి క్రియచే బొందదగియున్నవి.

31. అతిసూక్ష్మదశ వానికి సహజస్థితి.

32. పరస్పర సంశ్లిష్టము గలవియై యతి సూక్ష్మదశయందా రెండు నొక్క పేరుతోడనే పరమవ్యోమ మనబడెను.

33. పరమవ్యోమ మనగా నంతరిక్షమే.

34. పైని చెప్పబడిన మూడును (ద్యౌ, కాల, అంతరిక్షములు) ఆకాశపర్యాయముగా నొక్కదానికే చెప్పబడెను.

35. శక్తియు ప్రాణముకంటె వేఱుకాదు.

36. ఆ ప్రాణము పురుషత్వప్రాప్తిచే నింద్రుడయ్యెను.

37. ద్యౌకాల సంశ్లిష్టము మూలవమైన అంతరిక్షము నుపాధిగా గొనినప్పుడా సంశ్లిష్టమునకు పురుషత్వప్రాప్తి కలుగును.

38. ద్యౌ కాలములు రెండు శక్తికంటె నన్యవిభూతులు.

39. శక్తివల్లనే యంతరిక్ష వ్యాపారమందవి మొదటపుట్టినట్లు నిష్పన్నములు కాగా, అంతరిక్షాదులు పిదప పుట్టిన వయ్యెను.

40. ఆశక్తియొక్క రూపాంతరములని వీనిని చెప్పుట యుక్తము.

41. వ్యక్త సృష్టియందు నిష్పన్నమైన తేజస్స్వరూపుడగు సూర్యుడింకొక విభూతి.

42. ఈ విధముగా ద్యౌ–కాలము–ప్రాణము (అంతరిక్షము)–సూర్యుడు కూడ ఇంద్రునియొక్క నాల్గు విభూతులగును.

# అనుబంధము III

## గణపతిమునియొక్క "దర్శనమాల"

### ద్వితీయ దర్శనము.

1. తేజస్సు, రసము కూడ జగత్తునకు పూర్వమున్నవియే.
2. ఇంద్రసోము లవియే.
3. వారవిభాజ్యులు.
4. దేనిచే రసమనుభవింపబడుచున్నదో, ఆతేజస్సింద్రుడు.
5. ఏది యనుభవింపబడుచున్నదో, ఆరసము సోముడు.
6. అనుభవనీయమగు తేజస్సు రసమగును.
7. ఆకారణమువల్ల సోమున కింద్రప్రకృతి (స్వభావము) కలదు.
8. ఈ యనుభవమందు 'అహ' మ్మను కర్తయొకటి మూలమగుచు [illegible] [illegible].
9. అదియే ఆత్మ.

10. వ్యక్తిత్వము కలది.
11. ఇంద్రున కంతరమున నుండి.
12. రసానుభవమునకు పూర్వమింద్ర సోము లిరువురై లేరు.
13. వారేకవస్తువై సంయుక్త నామముతో నుండిరి.
14. అది సృష్టికి పూర్వపు అవస్థ.
15. రసానుభవమే సృష్టికి ప్రారంభము.
16. అప్పుడే త్రిపుటియొక్క నిష్పన్నము.
17. ఈత్రిపుటీయం దాత్మయేదో, అదియే వైశ్వానరు డనబడును.
18. ఇదియే ప్రథమసృష్టి.

---

# అనుబంధము IV

## గురుమంత్రభాష్యము

### (a) మంత్రశరీరము.

సర్వదేవతలకు నాల్గు శరీరములుండును. ఒకటి యధ్యాత్మికము, ఇం కొకటి యధిభౌతికము, మూడవది యధిదైవికము, నాల్గవది మంత్రాత్మకము.

నిగమమందు "వాచమష్టాపదీమహం నవస్రక్తి మృతస్పృశమ్। ఇంద్రాత్పరితన్వం మమే॥" అని చెప్పబడెను.

(ఋ. 8 మం, 65 సూ, 12.)

(ఋ. 6 అ, 5 అ, 27 వ.)

(వాలఖిల్యాపకము).

ఇంద్రునకు మంత్రరూప శరీరమును తాను సృజించినట్లు ఋషి చెప్పెను.

తాంత్రికులు కూడ దీనివిగురించి యిట్లుచెప్పిరి:—

"శ్లో॥ దైశికే మానవభ్రాంతిం ప్రతిమాసు శిలామతిమ్।
మంత్రేష్వక్షర బుద్ధించ కుర్వాణో నిరయం వ్రజేత్॥"

(అర్థము:- గురువునందు సామాన్య మానవుడను భ్రాంతిని, దేవతావిగ్రహములందు శిలామాత్ర బుద్ధిని, మంత్రములయం దక్షరమాత్రమను భావనునునల్పు పురుషుడు నరకముబొందును.)

ఈవిధముగా మంత్రమయియే దేవతయని మీమాంసకులును చెప్పుచున్నారు.

---

## (b) తారకాసురుడెవడను ప్రసక్తి.

తారకవధకొరకు స్కందుని యుత్పత్తి యెట్లు సమాధానమగును? తారకాసురుడు చారిత్రక పురుషుడా యనినచో కాడు. అతడు తాత్త్వికమందే చెప్పఁగినవాడు. 'తరతి ఇతి తారకః' అనుటవలన నతడు సకలమనుష్యులను మృతిచే తరింపజేయు మృత్యువై యసురనామముతో తారకాసురు డయ్యెను. గుహు డుభయపక్షములందు (బాహ్యాంతరములందు) మృత్యువును జయించినవాడే. సంసారహేతువైన 'ప్రమాద'మను నజ్ఞానరూపమును జ్ఞానము నిచ్చుటచేతను, శత్రుప్రమాదము నస్త్రబలము నిచ్చుటచేతను గుహుడు మృత్యువును జయించినవాడగును.

'ప్రమాద' రూపుడైన తారకుని పుత్రులే త్రిపురాసురులని పురాణము లందు చెప్పబడెను. త్రిపురాసురులు మనయందు మూడుపాశములై యున్న గ్రంథిత్రయ రూపములకంటె భిన్నులుకారు. ఆపాశములకు కారకుడై, తండ్రియనబడిన తారకుడు ప్రమాదమున కర్థము. ఆత్మవ్యుతియే ప్రమాదము. దేహాహంభావమే పతనకారణమగును. అనగా దేహాత్మభావము యావత్తు పడి సూచించును.

## (౦) స్కందుని గురుత్వమునకుపపత్తి.

పై విధముగా జెప్పినప్పుడు సంగ్రామదేవుడగు స్కందుడు కారణ గురువెట్లగు నను ప్రశ్నవచ్చును. సంగ్రామ దేవత్వము కారణ గురుత్వమునకు ప్రతిబంధకము కాదు, మీదుమిక్కిలి యుపకారమగును. ఎవడు బాహ్యామందస్త్రాగ్నియై శత్రునాశనముకొఱకగు చున్నాడో, అతడే యాంతర్యమందు పాశదహనముచే తమస్సుల నంత మొందించు విజ్ఞానజ్యోతి యగును. శబ్ద సంబంధమైన జ్యోతియే యంతర్విజ్ఞానము. ఆజ్యోతిస్సువల్లనే బ్రాహ్మణుడు దివ్య చక్షువుగల వాడగుచున్నాడు, దానివల్లనే క్షత్రియుడు దివ్యాస్త్రము గల వాడగుచున్నాడు. బ్రాహ్మణునకు బ్రహ్మత్వము, క్షత్రియునకు రాజత్వము నిచ్చు జ్యోతి యదియే.

ఛాందోగ్యములో నారదసనత్కుమారాఖ్యాయిక ప్రకరణమందిట్లు చెప్పబడెను. 'ఆహారశుద్ధివలన సత్వశుద్ధి, సత్వశుద్ధివలన స్మృతి ధృవత్వము, ధృవస్మృతివలన సర్వగ్రంథులయొక్క మోక్షము' చెప్పబడెను. మఱియు, గ్రంథులనెడి తమస్సులను నిస్సారమగువఱకు మర్దించి, వానియంతమును జూపువాడు భగవాను డైన సనత్కుమారుడనియు చెప్పెను. అతడే స్కందుడని చెప్పబడెను.

ఈవిధముగా స్కంద సనత్కుమారులకు భేదములేదు. అట్టి స్కందుడే గుహాశయుడు, గురుగుహుడు. అతడే మోక్షమునకు కారణగురుడు.